THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATE
OFFICIAL REPORT

---

*12th day of the Fourth Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 26th February, 1970.

The House met at half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

Mr. Speaker :—The hon. Minister for Agriculture requests that his questions may be taken up first. If the House has no objection, I will take up Q. 210 first. He says he has some urgent work and has to go.

STARTING OF AGRICULTURAL TRAINING FARMS IN RAYALASEEMA AREA
210—

* 1073 Q.—Sri R. Mahananda (Darsi) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal to start Agricultural Training Farms for ryots in dry cultivation in Rayalaseema area of the State ;

(b) if so, how many Farms are proposed to be opened and where they will be located ; and

(c) what is the mode of training to be given in these Training Farms ?

The Minister for Agriculture (Sri K. Venkataratnam) :—(a) The answer is in the negative.

(b) and (c) Do not arise.

ఎ. అలాంటి ప్రతిపాదన లేదు. బి. & సి. ఉత్పన్నం కావు.

శ్రీ ఆర్. మహానంద :—(ఎ) లేదన్నారు. ప్రస్తుతం ఇలాంటి సెంటర్సు స్టేటులో ఎన్ని ఉన్నాయి. వాటి పేరులేమి'

శ్రీ కాకాని వెంకటరత్నం :—నాలుగు చోట్ల ఉన్నాయి. నంద్యాల, కాళహస్తి జోగన్నపాలెం, రాజేంద్రనగరు.

శ్రీ ఆర్. మహానంద :—రయితులకు డిమాన్‌స్ట్రేటర్స్ ద్వారా ట్రయినింగు ఇస్తారా? ఆ ట్రయినింగు పిరియడులో రయితుల ఖర్చులు ప్రభుత్వం భరిస్తారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఆ సెంటరులలో అందరూ చుట్టు ప్రక్కల తిరుగుతారు. లోకలుగా ఉన్న ప్రజలతో ఆఫీసర్సు సమావేశాలు జరిపి వ్యవసాయానికి సంబంధించి విత్తనాలు వేసినదగ్గర నుంచి పంటలు పండేవరకు వచ్చే తెగుళ్ల వగైరాలు చెబుతారు.

శ్రీ జి. శివయ్య (పుత్తూరు) :—కరువు ప్రాంతాలలో డ్రై ఇరిగేషను క్రాప్ వేస్తే ఆదాయం బాగా ఉంటుంది. అగ్రికల్చరల్ ఇరిగేషను వారి అభిప్రాయం దానికి అనుగుణంగా ఉండి డ్రై ఇరిగేషను డ్రై క్రాప్ ఇటువంటి డ్రాట్ డిఫెక్టెడ్ ఏరియాస్‌లో కల్టివేటు చేయడం మంచిది. కాబట్టి యీ ట్రయినింగు సెంటర్సు అలాంటి చోట అమలు చేస్తారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఇప్పటికి సభ్యులు చెప్పినట్లు ఆ ఏరియాస్‌లో మొదట ప్రారంభించారు. ఆ ఉద్దేశంతో అవన్నీ రయితులకు చెప్పడానికి ఉపయోగపడుతున్నారు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—మన దేశంలో కెనెడియన్ గవర్నమెంటు డ్రై ఫార్మింగ్ ఏర్పాటు చేయడానికి ఒప్పుకున్నారు. ప్రత్యేకంగా డ్రై ఫార్మింగ్‌కు ఒక సెంటరు పెట్టడానికి కెనెడియన్ గవర్నమెంటు ముందుకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ప్రభుత్వానికి ఆ విషయం దృష్టికి రాలేదా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఫ్రెంచి వారితో అగ్రిమెంటు జరిగింది. అనంతపురంలో ఒక క్షేత్రం తెరుస్తున్నారు. పని ప్రారంభించలేదు.

ఒక గౌ. సభ్యుడు :—రాయలసీమ ప్రాంతంలో శ్రీ కాకుళం జిల్లాలో వెనుకబడ్డ ప్రాంతాలున్నాయి. శ్రీ కాకుళం జిల్లాలో ఇటువంటి కేంద్రం నెలకొల్పుతారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఒక్కొక్క జిల్లాలో ఒక్కొకటి అదనంగా ఫండ్సును బట్టి పెట్టాలని ఉంది. ఫండ్సు వచ్చినప్పుడు వెనుకబడ్డ ప్రాంతాల గురించి ఆలోచిస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):—మొదటి ప్రశ్నకు లేదన్నారు. అనంతపురంలోఒకటి పెడుతున్నాం అన్నారు. రాయలసీమలో కొన్ని క్యాంప్స్ ఉన్నాయన్నారు. ఆ ప్రశ్నకు జవాబేమిటసలు?

శ్రీ కాకాని వెంకటరత్నం :—అనంతపురంలో పెట్టబోయేది ఫ్రెంచివారు వచ్చి మేము మెరక ప్రదేశాలలో అనంతపురం జిల్లాలో పెడతామని వచ్చారు. ఇంకా పని ప్రారంభించ లేదు. రాయలసీమలో పూర్వం ఉన్నాయి అని కాళహస్తిలో ఉన్న శిక్షణ కేంద్రం యీ విధంగా మార్చారు. ఒకటి నంద్యాలలో ఒకటి జోగన్న పాలెంలో ఒకటి రాజెంద్రనగరంలో ఉన్నవి.

శ్రీ కె. అంజనరెడ్డి (హిందూపూర్) :—డ్రై క్రాప్‌కు సంబంధించి ఫ్రెంచివాళ్లు విలువయిన సలహాలు ఇచ్చి ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు అసంబ్లి

ఫీబులు మీద పెడతారా? కెనెడియన్సు కూడా వచ్చారు. ఇక్కడ డ్రై ఫార్మింగుకు కొన్ని ప్రాంతాలను సర్వే చేయించి పని చేస్తాం అన్నారు. వారు ఏ ప్రాంతాలలో చేస్తున్నారు?

శ్రీ కాకాని వెంకటరత్నం :—అనంతపురంలో పెట్టింది ఇంకా ఎర్లి స్టేజిలో ఉంది.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :—ఫ్రెంచి నిపుణులు టెక్నిక్‌ను ఇవ్వడానికి వచ్చారు. వారికి అక్కడ అనుభవముందా? వారికి ఉండే క్రెడెన్షియల్స్ ఏమి? ఇక్కడ నేర్చుకుని సలహాలు చెబుతున్నారా లేక వారికున్న క్రెడెన్షియల్స్ ఏమి? వారిచ్చిన రిపోర్టు అంద చేస్తారా?

శ్రీ కాకాని వెంకటరత్నం :—వారికి అనుభవం ఉందని అనుకుంటున్నాం. వారు మేము చేస్తాం అన్నారు. ప్రాక్టికలుగా చూస్తే గదా తెలిసేది.

శ్రీ టి. వి. రాఘవులు :—మనవారు కూడ బాగా తెలిసినవారున్నారు వీరికి తెలిసినట్లు వారికి ఎంత షాలో నాలెడ్జి ఉందో-అందుచేత వారి క్రెడిన్షియల్స్ ఏమిటి? ఏ బేసిస్ పయిన వారిని ఎక్స్‌పరమెంటు చేసి గవర్నమెంటు సలహా అడిగింది. వారి రిపోర్టు ఇప్పిస్తారా? నేను చిన్నప్పటినుంచి పల్లెటూరి వాడిని.

శ్రీ కాకాని వెంకటరత్నం :—ఆ ఇన్‌ఫర్మేషను ఇక్కడ లేదు. అడిగి తెలుసుకోవాలి.

HANDING OVER OF SECONDARY SCHOOLS TO ZILLA PARISHADS

206—

* 632 (2121) Q.—Sri P.O. Satyanarayana Raju (Yemmiganur).—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether there are proposals before the Government to hand over all the Secondary Schools to the Zilla Parishads; and

(b) if so, when is it likely to be implemented ?

The Minister for Education (Sri P. V. Narasimha Rao):—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ఆర్. మహానంద :—కొన్ని గవర్నమెంటు స్కూల్సు కొన్ని సోషల్ వెల్‌ఫేర్ స్కూల్సు ఉన్నాయి. వివిధ మేనేజిమెంట్సు క్రింద ఉండకుండా అన్ని జిల్లా పరిషత్తుల క్రిందకు ట్రాన్సుఫరుచేసే ఆలోచన లేదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇప్పటివరకు నిర్ణయం జరగలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—గన్నవరంలో అనుకుంటాను. ఒక మాట చెప్పారు స్కూల్సు అన్ని గవర్నమెంటుతీసుకుని ప్రయివేటు స్కూల్సు అన్ని జిల్లా పరిషత్తుద్వారా నడపాలని చెప్పారు. అది పాలసీ క్రింద ఎడ్యుకేషను డిపార్టుమెంటుకు రాలేదా? గన్నవరంలోనే ఆగిపోయిందా?

శ్రీ పి. వి. నరసింహారావు :—సాధారణంగా గవర్నమెంటుక్రింద ఉన్న స్కూల్సు గవర్నమెంటుక్రింద ఎందుకుండాలి, స్థానికంగా ఒక సంస్థ ఉందికదా దానికిస్తే కాదా అనేది ఉంది. కాని ఆ ప్రపోజలు స్వరూపంలోకి రాలేదు.

శ్రీ టి. వి. రాఘవులు :—ప్రశ్న స్కోప్ అర్థం కాలేదు. జిల్లా పరిషత్తు స్కూల్సు అన్నికూడ సెకండరి స్కూల్సు జిల్లా పరిషత్తు స్వాధీనం చేసుకుంటామన్నారు. అది పాలసీకి సంబంధించిందేమో తెలియదు కాని సెకండరి ఎడ్యుకేషను జిల్లా పరిషత్తు ఆక్టుకింద వారికి దఖలు అయినమాట వాస్తవమేనా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అట్లా జరిగినా ఇప్పటికి కొన్ని స్కూల్సు గవర్నమెంటు క్రింద ఉన్నవి. హైస్కూల్సు గవర్నమెంటు నడిపేవి తెలంగాణలో ఉన్నవి. ఆంధ్రలో అక్కడక్కడున్నవి. అవి కూడ మనకి ఎందుకు ? అవికూడ వారికిస్తే కాదా అనేది ఉంది. కాని ఒక ప్రపోజలు స్వరూపంలోనికి రాలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు. నిర్ణయాలు చేయకపూర్వమే ప్రకటనలు చేస్తూ ఉంటారా మంత్రిలు ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ముఖ్యమంత్రిగారు కాటగారికల్‌గా ఏమి ప్రకటన చేయలేదు. ఒక ఆలోచన ఉన్నదని చెప్పినారు. ఆలోచన ఉన్నదని నేను కూడ మనవి చేస్తున్నాను. కాని యింతవరకు దానికి ఒక ప్రపోజల్ అని యిదమిద్ధంగా స్వరూపం యివ్వలేదు. దాని సాధకబాధకాలు అన్నీ ఆలోచించవలసి ఉంటాయి.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—ఆ ఆలోచన కాయగా ఉన్నదా ? పండుగా ఉన్నదా ? పువ్వుగా యున్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆ ఆలోచన మస్తిష్కగతంగా యున్నది.

శ్రీ డి. వెంకటేశం :—జూనియర్ కాలేజిల స్థాపనకోసం కొన్ని హైస్కూల్స్ జూనియర్ కాలేజెస్‌గా అప్లయి చేశారు. ఇప్పుడు అక్కడ డ్యూయల్ మేనేజిమెంట్ యున్నది. సెకండరి స్కూల్‌వరకు, జిల్లా పరిషత్, కాలేజెస్‌వరకు గవర్నమెంటు తీసుకుంటున్నది. ఇలా డ్యుయల్ సిస్టమ్‌లేకుండా ఆ హైస్కూల్స్ అన్నిటినికూడ ప్రభుత్వం తీసుకొనే యోచన యున్నదా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—డ్యుయల్ కంట్రోల్ లేకుండా చేయడానికే ఉద్దేశ్యం కాని మొదట వెంటనే తీసుకోవడం జరగలేదు. కనుక యిప్పుడు కొంత కాలం పడుతుంది.

## GOVERNMENT ARTS COLLEGE AT TEKKALI

207—

* 650 (2051) Q.—Sri T. Papa Rao (Nagarikatakam) :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Government have received any proposal from the people of Tekkali for the establishment of a full-fledged Government Arts College;

(b) if so, what is the stage;

(c) when the college will be opened ?

Sri P. V. Narasimha Rao :—(a) Yes Sir.

(b) and (c) The representation was examined and the concerned informed that Tekkali has now got a Government Junior College (by conversion of Zilla Parishad Higher Secondary School, Tekkali) during 1969-70, which may be gradually developed into a degree college depending upon the facilities offered and the need.

ఒక గౌరవసభ్యుడు :—ప్రజలుకూడ కొంత కంట్రిబ్యూషన్ యివ్వడానికి సిద్ధంగా యున్నారు కాబట్టి ఈ ఫైనాన్సియల్ యియర్‌లో ప్రభుత్వం సహాయంచేసి, ఒకేఒక కాలేజి శ్రీకాకుళం జిల్లాలో యున్నది కాబట్టి సాధ్యమైనంత త్వరలో డెవలప్ చేయడానికి ప్రభుత్వం ఆలోచనలో యున్నదా?

శ్రీ పి వి. నరసింహారావు :—ఇప్పుడు జూనియర్ కాలేజి వచ్చినది. ఇది ముదిరితే సీనియర్ కాలేజి అవుతుంది అనుకోండి. ఈ రెండు సంవత్సరాలలో ఇది బాగా ఎక్విప్ చేసుకుంటే ఆటోమాటిక్‌గా దీనినికూడ అప్ గ్రేడ్ చేయడానికి అవకాశం ఉంటుంది.

## Promotions of B. Ed. Assistants as Deputy Inspectors of Schools

208—

*641 (2037) Q.— Sri K. Muniswamy (Satyavedu) :— Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there is any proposal with the Government to promote the B. Ed., teachers working as Assistants in Panchayat Samithi Schools and Zilla Parishad High Schools as Deputy Inspector of Schools :

(b) if so, from when; and

(c) if not, the reasons therefor ?

Sri P. V. Narasimha Rao :— (a) No Sir.

(b) Does not arise.

(c) The School Assistants working in Panchayat Samithi Schools and Zilla Parishads having B Ed. qualifications cannot be posted as Deputy Inspector of Schools as those employees are not Government servants. In Telangana when Panchayat Raj Institutions were set up; Government schools were transferred to them. Along with the schools, Government teachers were also transferred. Such of those Government teachers who are in the combined cadre of School Assistants and Deputy Inspectors are eligible to work as Deputy Inspectors of Schools according to their seniority and suitability.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు) :—డిప్యూటి యినస్పెక్టర్స్‌గా కొంత కాలం వెళ్ళి పనిచేసిన స్కూల్ అసిస్టెంట్స్ తిరిగి స్కూల్ అసిస్టెంట్స్‌గా పోస్టు

చేసేటప్పటికి వారు అక్కడ అనుభవించిన అనుభవానికి యిక్కడ దీనికి తేడా వల్ల టీచింగ్‌లో కొంత వెనుకబడుతున్నారు. అనే అభిప్రాయం యున్నది. ఇటువంటిది జరగకుండా రెండింటిని వేరేవేరే చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—లేదు. ముఖ్యంగా రెండువిధాల అనుభవం వారికి ఉండడం అవసరం. కొంతకాలం అట్లా, కొంతకాలం యిట్లా. డాక్టర్లు ప్రొఫెసర్‌లు అన్నట్లు. రెండు కలిసి ఉంటే మంచిది.

శ్రీ డి. వెంకటేశం : ఈ ప్రమోషన్స్ బి. ఇడి. టీచర్స్‌కు ఉత్పన్నంకాదు. There are so many secondary grade school teachers who passed B.Ed. Is there any proposal before the Government to look into the services of secondary grade assistants who are fully qualified and consider their promotion, Sir?

శ్రీ పి. వి. నరసింహారావు :—దానికి కొన్ని రూల్సు ఉన్నాయి. తమ క్వాలిఫికేషన్స్ పెంచుకున్నట్లయితే వారినికూడ కన్‌సిడర్ చేయడం జరుగుతుంది. There are certain rules, Sir, according to which they are given a chance.

Sri D. Venkatesham : Is there any proportion or percentage allotted to them?

Sri P. V. Narasimha Rao : I cannot say exactly what percentage is allotted to them. But I know that a secondry grade teacher who is qualified also may have a chance.

INCREMENTS TO THE B.ED. ASSISTANTS

WORKING UNDER Z. P. SCHOOLS

209—

* 506 ( 966) Q.— Sri G. Sivaiah : Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the B. Ed. Assistants working in Higher Secondary Schools under the management of Zilla Parishads were not given increments from last five years though they have obtained Master's Degrees and qualified; and

(b) whether the Government will consider to take all qualified teachers who have their Master's Degrees, working in Zilla Parishad Higher Secondary Schools into the Teaching staff of proposed Junior Colleges, if not, the reasons therefor?

Sri P. V. Narasimha Rao :— (a) Increments have not been paid to the B. Ed. Assistants working in Secondary and Multi-purpose Schools under the Zilla Parishads after their appointment as Upgraded Assistants in the scale of Rs. 180 350, as their probations were not declared for want of specific rules for these posts. The matter was since examined and it was felt that these teachers also come under the non-gazetted employees working under the Zilla Parishads and that no separate rules are necessary for these posts, and their probation can be declared under the same rules which are applicable to other employees. Instructions have been issued accordingly to all Zilla Parishads. No complaints of non-payment have been received subsequently.

(b) Yes Sir, as per requirements.

శ్రీ డి. వెంకటేశం :—క్రొత్తగా రిక్రూట్‌మెంట్ చేసేవారికంటె ఎక్స్‌పీరియన్స్ హాండ్స్ వారికి మంచి ప్రొఫెషన్ యుంటుంది. ప్రొఫెషన్‌లో యున్న వారు పైగా ప్రభుత్వం యిదివరకు వాళ్లను ఆప్షన్ అడిగింది. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా దీనిని తీసుకున్న తరువాత రిక్రూట్ అయిన వారికంటె ఎక్కువ మీకు సహాయ పడతారు కాబట్టి ఏ ప్రపోర్షనేట్‌తో వీరిని తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వి నరసింహారావు :—ఫస్టు అండ్ సెకండ్ క్లాస్ అయిన తరువాత 5 సంవత్సరాల కన్న ఎక్కువ అనుభవం ఉన్న థర్డ్ క్లాసెస్‌ను తీసుకుంటున్నాము. టీచింగ్ ఎక్స్‌పీరియన్స్ కావాలి అని మీరే అన్నారు గదా? 5 సంవత్సరాల కన్న ఎక్కువగా ఆయనకు టీచింగ్ ఎక్స్‌పీరియన్స్ ఉంటే కన్సిడర్ చేస్తూ వుంటాము. చాలవరకు అలాంటి వారిని తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :—ఎమ్. ఏ.స ను అప్పాయింటు చేయడంలో మనకు ఉండే ఫస్టుక్లాస్‌వారు గాని సెకండ్ క్లాస్‌వారు గాని ఎంతమంది? ఇప్పటికి వర్క్ చేస్తున్న వారందరు కాలేజస్‌లో 100 కి 50 మందిపైన ఎగ్జంప్టెండ్ కాన్డిడేట్స్‌గదా? సెకండ్‌క్లాస్ అన్నీ ఉన్నాయా, ఫస్టుక్లాస్ అన్నీ ఉన్నాయా? అట్లాంటప్పుడు వారిని ఎందుకు అబ్జార్బ్ చేయలేము. వారి అనుభవాన్ని ఎందుకు ఉపయోగించుకోలేము?

శ్రీ పి. వి. నరసింహారావు :—వారికి ఉద్యోగం దొరికిననాడు ఫస్టుక్లాసులు దొరక లేదు. కాబట్టి ఎగ్జంప్టెండ్ కాన్‌డిడేట్సుగా వారిని తీసుకోవడం జరిగింది. పెద్దలకు తెలియనిది కాదు ఇప్పుడు ఫస్టుక్లాసెస్ చాల పెద్ద సంఖ్యలో వస్తూ యున్నారు. ఫస్టుకాసెస్, 70, 80 పర్సెంటుతో పాస్ అయిన వారు వస్తూ ఉన్నప్పుడు థర్డు క్లాస్‌కు ఎంతో అనుభవం ఉన్నదని ప్రిఫరెన్స్ యివ్వడం మాత్రం జరగదు. వీరిని కన్సిడర్ చేయడం జరుగుతూ యున్నదని మనవిచేస్తున్నాను. In subjects where there is dearth of hands, Sir. III Class M. As. have been taken and they have got their share of opportunities.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—జూనియర్ కాలేజస్‌లోకి జిల్లా పరిషత్ నుంచి కొందరిని తీసుకుంటున్నాము అంటున్నారు. అలా తీసుకొని వాళ్లకు పే ఫిక్సేషన్ అవన్నీ చేసేటప్పటికి లెక్చరర్స్ అయిపోతున్నారు అంతకుముందు టీచర్సుగా ఉంటున్నారు. వాళ్లకు పే ఫిక్సేషన్ చేయకపోయినట్లయితే వారికి నష్టం వస్తుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—చేస్తున్నాము

Ad hoc rules are being framed, Sir. They will be issued shortly.

(Pause)

Sri P. V. Narasimha Rao :—There is one short notice question also which I have to answer. I request you to post it for tomorrow.

Mr. Speaker :—It is in the name of Sri K. Munuswamy. He is not here in the House. It will be taken up tomorrow.

శ్రీ జి. శివయ్య :— రెవిన్యూ డిపార్టుమెంటులో ఎస్. ఎస్. ఎల్. సి. చదువు కొన్నవారిని కలెక్టర్‌గా ప్రమోట్ చేస్తారు. వారికి ఆ వర్క్ తెలుసు. అదే సిస్టమ్ ప్రకారం యీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటులోకూడ అనుభవాన్ని దృష్టితో పెట్టుకొని ఆ విధంగా చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— మేము చదువుకొనేటపుడు ఎం ఎ. కానటువంటి వారు — ఒకాయన మాకు లెక్చరర్‌గా పనిచేశారు. బాగా చదువు చెప్పేవారు. అది వేరే సంగతి. మనం ఒక క్వాలిఫికేషన్ పెట్టిన తర్వాత — we have to insist on the qualification when they are available.

### AIRTRIPS AT DONAKONDA AERODROME

201 —

* 279 (1857) Q.—Sri R. Mahananda:—Will hon. the Deputy Chief Minister be pleased to state

(a) whether there is any proposal to arrange Airtrips at Donakonda Aerodrome in between Hyderabad and Madras ; and

(b) if not, the reasons therefor ?

The Deputy Chief Minister (Sri J.V. Narasinga Rao) :—(a) No, Sir.

(b) There does not appear to be a runway at Donakonda. The longest dimension of the landing ground is 1,000 yards which is inadequate even for Dakota operations There is also no evidence of sufficient air traffic potential to and from this airport for air services to be commercially justifiable.

శ్రీ ఆర్. మహానంద :— దాదాపు 15 సంవత్సరాల క్రిందట 200 ఎకరాలు రైతుల దగ్గరనుండి బలవంతంగా తీసుకొని కావలసిన బిల్డింగ్స్ కట్టారు. స్టాఫ్ ఉంది. అదంతా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. అసలు అవకాశం ఉంటే కదా, పొటెన్షియల్ పెరగటానికి. ఇపుడు అక్కడ వేస్ట్‌గా ఉన్నది కాబట్టి ఎయిర్‌లైన్స్ వారికి, సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాసి ఆ ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— అది ఉపయోగపడనపుడు ఇంకా ఏ రూపంగానైనా ఆ స్థలాన్ని వాడటానికి పర్మిషన్ అడగవచ్చును. కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇది గవర్నమెంట్ తీసుకొన్నప్పుడు — ఉపయోగిస్తే ఎయిర్‌పోర్ట్‌కు ఉపయోగించాలి. లేకపోతే తిరిగి ఆ రైతులకు ఇవ్వాలి. ఇంకో పనికి ఉపయోగించటం కరెక్ట్ కాదు. యుద్ధం టైమ్‌లో ఇట్లాంటివి తీసుకొంటే ఎవరి దగ్గరనుండి తీసుకొన్నారో వారికి మళ్ళీ ఇవ్వాలని ఒక చట్టంకూడ చేశారు. ఆ స్థలం ఎయిర్‌పోర్ట్‌కు ఉపయోగిస్తే మంచిది. లేకపోతే రైతులకు ఇవ్వాలి.

శ్రీ జె. వి. నరసింగరావు :— గౌ. సభ్యుని అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాము.

Sri T. V. Raghavulu :—May I know whether this land shortfalls the requirements of the Government of India ?

Sri J. V. Narasinga Rao :—I am not in a position to say anything at this stage.

### BRIDGE OF KUNDERU

202—

* 302 (1892) Sri A. Madhava Rao (Nellore) :—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether is it a fact that a bridge in Kunderu leading to Motupally, Bapatla taluq, Guntur District is incomplete since 10 years ; and

(b) if answer is in affirmative, the reasons therefor ?

Sri J. V. Narasinga Rao :—(a) Yes, Sir.

(b) The construction of bridge was not completed by the Roads and Buildings Department, as the Irrigation Department have insisted on increased water way to be provided resulting in prolonged correspondence between the two departments and consequent delay. The work will be taken up in March and April this year and will be completed in 8 months.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, పందెళ్ళపల్లి నుండి మోటుపల్లివరకు ఫిషరీస్ రోడ్ క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన గ్రాంటు అది. అందులో ఎంత భాగం ఖర్చు అయినది ? ఎంత భాగం ఇంకా మిగిలి ఉంది ? అది జరగటానికి ఏమైనా సావుకాశం ఉన్నదా ? ఫిషరీస్ గ్రాంట్ క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వచ్చినది ఎంత ? అక్కడ రోడ్ కిందగాని, బ్రిడ్జ్ కిందగాని ఖర్చు పెట్టింది ఎంత ? ఇపుడు అక్కడ రోడ్డు అంటూ ఏమీ లేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :—2 లక్షలు శాంక్షన్ ఇచ్చారు. అందులో బ్రిడ్జి కొరకు 61 వేలు ఇచ్చారు. ఇంతవరకు ఖర్చు అయినది రూ. 1,43,617.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌వారి అభ్యంతరం ప్రకారం యీ బ్రిడ్జి మళ్ళీ పడగొట్టి కట్టవలసిన అవసరం కలిగింది కదా. ఎడిషనల్ గ్రాంట్ స్టేటు గవర్నమెంట్ ఇస్తుందా ? సెంటర్ నుండి వస్తుందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :—వాటర్ వెంట్స్ పడగొట్టకుండా, వెంట్స్ ఎక్కువ చేస్తే సరిపోతుందని యీ మధ్య వారు నిశ్చయం చేశారు. బ్రిడ్జికి ఖర్చు లక్ష 80 వేలు అవుతుంది. అందుకు ఏ ప్రభుత్వం గ్రాంట్ ఇచ్చినప్పటికీ—యీ కార్యక్రమం మాత్రం పూర్తి చేయబడుతుంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఇవ్వమని అడగవచ్చును. వారు ఇచ్చినా, ఇవ్వకపోయినా మేము మాత్రం పూర్తి చేసాము.

శ్రీ టి. వి. రాఘవులు :—వాటర్ వెంట్స్ గురించి ముందే డిజైన్ స్టేజిలోనే పి. డబ్ల్యు డి వారిని కన్సల్ట్ చేసి ఉంటే ఇంత టైమ్ పట్టకపోయి ఉండేదికదా. వాటర్ వెంట్స్ గురించి వారితో కన్సల్ట్ చేయకుండా ఎట్లా డిజైన్ చేశారు ? కొంత ప్రొసీడ్ అయిన తర్వాత మళ్ళీ వారితో కరస్పాండెన్స్ ఎందుకు జరగాలి ?

కరస్పాండెన్స్‌కు 10 ఏండ్లు ఎందుకు పట్టాలి ? వారిద్దరు ఒక చోటనే కూర్చుని ఆలోచించి చర్చించవచ్చును కదా.

శ్రీ జె. వి. నరసింగరావు :— మొదట, డిజైన్ గురించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్‌తో సంప్రతింపులు చేసి చేశారు. తర్వాత సూపరింటెండింగ్ ఇంజనీర్ పోయి మళ్ళీ మార్చారు.

Sri T. V. Raghavulu :—They can sit accross the Table and discuss.

Sri D. Venkatesam : —The Minister was pleased to inform that there was prolonged correspondence between the R & B and Minor Irrigation departments. There was much delay. So, who was responsible and what action has been taken on the concerned individual.

Sri J. V. Narasinga Rao : —There was some delay. They have called for tenders on 8–10–1969. The work will be taken up immediately after the water recedes. Now, there is 40 feet water in that channel.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వెంట్స్‌ను పెద్దవి చేస్తామంటే కట్టిన స్ట్రక్చర్‌ను నడుమ పగులకొడతారా ? పగులకొడితే దాని కెపాసిటీ మీద నిలుస్తుందా?

శ్రీ జె. వి. నరసింగరావు :— నేను అంత సాంకేతిక దృష్టితో చెప్పలేనుగాని చీఫ్ ఇంజనీర్ వెళ్ళి ఉన్నవి తీసివేయటం అనవసరము. ఇంకో 5 ఎడిషనల్ వెంట్స్— He said that 5 additional vents at 12 feet length on either side of the existing structure were needed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వెంట్స్ తక్కువ ఉన్నవి అన్నారు. నడుమ పిల్లర్స్ వేశారు. ఆ పిల్లర్సు అడ్డం ఉండకూడదు అన్నారు. వెంట్స్ పెద్దవిగా ఉండాలంటే మధ్య పగలకొట్టవద్దా ; పగలకొడితే బ్రిడ్జిక్రింద బీటుపడదా ?

శ్రీ జె. వి నరసింగరావు :— పగలకొట్టటం అవసరం లేదని ఇరుప్రక్కల వెంట్స్ ఎక్కువచేస్తే బాగుంటుందని చెప్పారు. సాంకేతిక దృష్టితో ఇద్దరు చీఫ్ ఇంజనీర్స్ కూడ దానిని ఒప్పుకొన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వెంట్స్ సంఖ్య ఎక్కువ పెంచమన్నారా? వైడెన్ చేయమన్నారా ?

మిస్టర్ స్పీకర్ :— వెంట్స్ ఎక్కువ పెంచమన్నారు........

శ్రీ జె. వి. నరసింగరావు :— ఇరుప్రక్కల కూడ వెడల్పుగా పెంచమన్నారు. Five additional vents at 12 feet length on either side.

శ్రీ ప్రగడ కోటయ్య :— అక్కడ వెంట్స్ చాలా హెచ్చుగా పెట్టారు. అది ఎప్పుడూ కూడ ఫ్లో కావలసినటువంటి ప్రధానమైన డ్రయిన్. ఫ్లోకు పడిపోతుంది కాబట్టి వెంట్స్ తగ్గించి పెద్ద బ్రిడ్జి ఒకటి కట్టవలసింది అని ఇరిగేషనువారు చెప్పారు. అందువల్ల వెంట్స్ పగలకొట్టకుండా ఉండటం అన్న ప్రశ్నలేదు.

శ్రీ జె. వి. నరసింగరావు :—చీఫ్ ఇంజనీర్ తుది నిర్ణయం ఇది కనుక, దాని ప్రకారం ఇది అమలు జరుపుతున్నాము.

## BURNING DOWN OF THE PANCHAYAT BUILDING OF CHANDRASEKHARAPURAM

203—

*889 (1729-L) Q.—Sri Dhanenkula Narasimham (Udayagiri) :- Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it has come to the notice of the Government that the Sarpanch of Chandrasekharapuram village, Kanigiri taluk, Nellore district, has burnt down the Panchayat building in order to destroy the records on the occasion of the arrival of the audit party ;

(b) whether it is a fact that the said Sarpanch has misappropriated the Panchayat funds on a large scale ; and if so, the amount so misappropriated ;

(c) the action taken against the said sarpanch ; and

(d) whether the Government have anything to do with the delay in issuing the surcharge Certificate for the years for which audit has been carried out ?

The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy) : – (a) The Collector, Nellore has reported in October 1969 that certain records of Chandrasekharapuram villagew ere burnt on the night of 9-12-1968. The Audit party programmed to take up the audit of the Gram Panchayat on 12-12-1968.

(b) The enquiry reports of the Divisional Panchayat Officer, Kandukuru in 1966 and the inspection of the District Panchayat Officer, Nellore in 1967 revealed that Sri Janapati Narayanaswamy, the then Sarpanch misused his powers and committed many irregularities in incurring expenditure.

(c) As the Sarpanch failed to rectify the defects, pointed out, he was prohibited from drawing the funds of the Gram Panchayat with effect from 14-11-1967. Consequent on passing of a no-confidence motion, he was removed from the office of Sarpanch in Notification dated 8-4-1969 of Collector, Nellore.

(d) No, Sir.

(ఎ) నెల్లూరు కలెక్టర్‌గారు అక్టోబరు 69 వ సంవత్సరంలో 9-12-68 న చంద్రశేఖరపురం పంచాయితీ ఆఫీసు బిల్డింగు తగులబడినపుడు కొన్ని రికార్డులు తగలబడిపోయినవి అని రిపోర్టు చేసినారు. ఆడిట్‌పార్టీ 12-12-68 న వెడతామని ప్రోగ్రామ్ వేసినారు. 9-12-68 న యీ ఫైర్ యాక్సిడెంట్ జరిగింది.

(బి) అంతకుముందు డివిజనల్ పంచాయితీ ఆఫీసర్‌గారు యీ పంచాయితీ విషయంలో 66వ సం.లో ఎంక్వయిరీ చేసి, ఇన్స్‌పెక్టు చేసిన తర్వాత, జిల్లా పంచాయితీ ఆఫీసర్ కూడ ఇన్స్‌పెక్టు చేసిన తర్వాత-అప్పుడు ఉన్నటువంటి సర్‌పంచ్ జనపాటి నారాయణస్వామి అనే ఆయన - పవర్స్‌ను మిస్‌యూజ్ చేసినారు అని

ఇర్రెగ్యులారిటీస్ కమిట్ చేసినారు అని—అయన దగ్గరనుండి చెక్ డ్రాయింగు పవర్ తీసివేయటం జరిగింది.

(సి) ఈ డిఫెక్టు రెక్టిఫై చేయకపోవడం వల్ల చెక్ డ్రాయింగు పవర్ 14–10–67న తేదీనుంచి తీసివేయడం అయినది. తరువాత ఆయన మీద నో కాన్ఫిడెన్స్ మోషన్ పాస్ చేసినందువల్ల 8–4–69 వ తేదిన కలెక్టరుగారు ఆయనను రిమూవ్ చేశారు.

(డి) లేదు.

శ్రీ దనేంకుల నరసింహం :—పంచాయితి ఆఫీసు తగలబడేటప్పుడు కొంత రికార్డు మాత్రం తగలబడిపోయి, మరికొంత రికార్డుఅట్లాగే ఉన్నదా ? ఎంత డబ్బు దుర్వినియోగం చేశారు అనే దానికి సమాధానం యివ్వలేదు. డబ్బు ఏమీ దుర్విని యోగం కాలేదా ? ప్రభుత్వం దానిపైన విచారణ జరిపించి తగిన న్యాయం కల్పిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—కొన్ని రికార్డ్సుమాత్రమః తగులబడినాయి. కొన్ని రికార్డ్సు ఉన్నాయి. ముఖ్యమైన రికార్డు మినిట్ బుక్, పాస్ చెక్ బుక్ యిటువంటివి తగలబడినాయి అని చెప్పినారు. దానిమీద కలెక్టరుకు అనుమానం వచ్చినది. ఇది సరిగా తగలబడినది కాదు. అతను ఏదో తప్పించుకోడానికి వేస్తున్నటువంటి ఎత్తు అని, ఆయన పోలీసు వారికి ఎంక్వయిరి చేసి యాక్షన్ తీసుకోమని వ్రాసినారు. పోలీసువారు ఎంక్వయిరి చేసి సరైన నిర్ధారణ లేదు దీని మీద కేసు పెట్టడానికి అని రిపోర్టు చేసినారు. ఇది డిసెంబరు 68వ సంవత్సరంలో జరిగినటువంటిది. తరువాత పోలీసువారు ఎంక్వయిరి చేయడం వారికి సరైన ఆధారం దొరకలేదని వారు రిపోర్టు చేసినారు. ఇప్పుడు గౌరవసభ్యులు అడిగిన రెండవ ప్రశ్నకు చాల యిర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. వాటర్ పెండాల్స్ మెయిన్టెయిన్ చేయడానికి సరైన శాంక్షన్ లేకుండా 86 రూపాయలు ఖర్చుపెట్టినారు. ఆయుర్వేదిక్ డిస్పెన్సరీస్ సరైన శాంక్షన్ లేకుండా 6 నుంచి 10 రూపాయలు అద్దె ఎక్కువ చేసినారు. యిలాంటివి అన్ని ఉన్నాయి.

శ్రీ పి.వి.కె. రావు :—అతను ఏదో డబ్బును దుర్వినియోగం చేసి దానిని గురించి రికార్డు తగలబెట్టదలిచారు కాని బిల్డింగు అంతా తగలబెట్టడం ఎందుకు వచ్చినదో చెప్పగలరా ?

శ్రీ టి. రామస్వామి :—అదే దొరకలేదు. సాక్ష్యాధారం దొరకలేదని పోలీసు వారు చెప్పినారు.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :—పంచాయితీలలో మిస్ అప్రొప్రియేషన్ చేయడం, లక్షలకొద్ది డబ్బు పంచాయితి ప్రెసిడెంటులు తినేసినప్పటికి కూడ కలెక్టర్స్ వారిని తొలగించమని చెప్పినప్పటికీ కూడ సంవత్సరాల కొద్ది ప్రభుత్వం యాక్షన్ తీసుకోకుండా వారినే కంటిన్యు చేయడం తినడానికి అవకాశం ఇవ్వడం జరుగుతున్నది. కైకలూరు తాలూకా గ్రామాలలో కూడ యిట్లాగే మిస్ అప్రొప్రియేషన్ చేశారు. కలెక్టర్స్ తీసివేయమని వ్రాసినా యిప్పటివరకు ఆయనను తొలగించడం జరగలేదు. ఆయన ప్రతి సంవత్సరం వసూలు చేసుకొని తింటూనే ఉన్నారు. ఏమి యాక్షన్ తీసుకుంటున్నారు ప్రభుత్వం ?

శ్రీ టి. రామస్వామి :—అది వేరే ప్రశ్న. గౌరవసభ్యులు వేసినారు. అది సమాధానం చెపుతాను.

SURCHARGE AMOUNT DUE FROM EX-SARPANCH OF MANDAVALLI VILLAGE

204—

*912 (1731-D) Q.—Sri T. Purushotham Rao (Wardhanpet) :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it has been brought to the notice of the Government that delay is being made in collecting the surchage due to the Panchayat from Sri Gudivada Ramachandra Rao, Ex-Sarpanch of Mandavalli village ; Krishna district ; and

(b) whether it is also a fact that the said sarpanch is transfering his property ?

Sri T. Ramaswamy :—(a) No, Sir.

(b) The District Munsiff Court, Kaikalur, has obtained a bond from Sri Gudivada Ramachandra Rao that he is not going to alienate the property. This bond was obtained even before the suits were decreed against him.

శ్రీ టి. పురుషోత్తమరావు :—No. అన్నారు. అయన మిస్ అప్రోప్రియేషన్ చేయలేదా? లేకపోతే సర్ చార్జి నోటీస్ యివ్వలేదా? ఏ సంవత్సరంలో మిస్ అప్రోప్రియేషన్ చేశాడు. మీరు సర్ చార్జి నోటీసు ఏ సంవత్సరంలో యిస్యూ చేశారు. ఆయన కట్టాడా? దానివిషయంలో చెప్పండి. No. అంటే నాకు అర్థం కాలేదు.

శ్రీ టి. రామస్వామి ;—ఆయన మిస్ అప్రోప్రియేషన్ కాదు. సర్ చార్జి పన్నులు వసూలు చేయక యింక యితర విషయాలలో సర్ చార్జి చేసినారు. పర్స్యుయేషన్ మీద వసూలుకాకపోతే స్యూట్ కూడ ఫైల్ చేశారు. కైకలూరులో. అది జూన్ 69 లో డిక్రి అయింది. డిక్రీ అయినప్పుడే గవర్నమెంటు ప్లీడర్ అప్లికేషన్ పెట్టినందువల్ల డిస్ట్రిక్ట్ మున్సిఫ్‌గారు, నా ఆస్తిని నేను పరారీ చేయను అని బాండ్ కూడ తీసుకున్నారు. అందుచేత దానికి ఎగ్జిక్యూటివ్ పిటిషన్ వెంటనే పెట్టమని వారికి వ్రాసినాము. వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ టి. పురుషోత్తమరావు :—సర్ చార్జి అమౌంట్ ఎంత? మీరు ఏ డేట్‌న సర్ చార్జికోసం నోటీసు యిస్యు చేశారు. దాని తరువాత యింతవరకు కలెక్టు కాలేదు. ఏమి కారణం. No అన్నదానికి అర్థం ఏమిటి?

శ్రీ టి. రామస్వామి :—సర్ చార్జి అమౌంట్ రూ. 7,160.97 న. పై. అది ప్రయత్నంచేసి వసూలుకాకపోతే దావా వేయడం జరిగింది. డిక్రి పొందడంకూడ జరిగింది. ఎగ్జిక్యూటివ్ పిటిషన్ పడేసి వసూలు చేస్తాము. After serving the notice, because the amount could not be recovered, they went to Court. They have obtained Decree in the Court and now they are going to file an execution petition also.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఏ డేట్‌న డిక్రి వచ్చినది. ఇంతవరకు ఎగ్జిక్యుషన్ చేయకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ టి. రామస్వామి :—69 జూన్‌లో డిక్రీ అయింది. ఎగ్జిక్యూషన్ పిటిషన్ కూడ పడేస్తున్నారు.

PROTECTED WATER SUPPLY

205—

* 906 (1720-V) Q.—Sri P. Venkatasubbaiah (Sullurpet):—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether detailed estimate have been prepared for the protected water supply schemes of Chennur, Nayudupeta, Kota, Vakadu and Zarugumalli of Nellore district, if not, why;

(b) the amount spent on the above schemes so far; and

(c) the steps taken by the Government to complete the above spill-over works?

Sri T. Ramaswamy:—(a) Detailed plans and estimates were prepared for the Piped Water Supply schemes for Kota, Chennur, Naidupeta and Vakadu. Detailed plans and estimates were not prepared for Zarugumilli Piped Water Supply scheme as the scheme was not investigated.

(b)

| Name of the Scheme | | Amount spent (Rs.) |
|---|---|---|
| 1. Kota | .. | 17,081 |
| 2. Chennur | .. | 17,356 |
| 3. Naidupeta | .. | 30,954 |
| 4. Vakadu | .. | Nil |
| 5. Zarugumilli | .. | 9,959 |

(c) The schemes will be taken up for execution as and when adequate funds become available and if the concerned Panchayats Come forward with liberal contributions.

శ్రీ ఆర్. మహానంద :—కొన్ని స్కీమ్స్ టేకప్‌చేసి కొంత గ్రాంటు ఖర్చు పెట్టినాము అన్నారు. ఇప్పుడు ఈ డబ్బు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము, మంచినీళ్ళు బాగా దొరికేచోట ఖర్చుపెట్టాలనా, లేక మంచినీళ్లు అసలు దొరకక ఫ్లోరిన్‌తో బాధపడేవాటి విషయం ఆలోచించరా? ఒకవేళ మీరు అట్లా ఆలోచించకపోతే వీటికి ఈ డబ్బు ఈక్వేషన్ గ్రాంట్‌నుంచి యిస్తున్నారా? ఇస్తే గవర్నమెంటువారు ఎందుకు డైరెక్టు చేయరు? మంచినీళ్ళు దొరకనటువంటిచోట, ఎక్కడైతే బాధ పడుతున్నారో అక్కడ తీసుకోకుండా మంచినీళ్లు ఉన్నచోట తీసుకుంటున్నారు అనే విషయం ప్రభుత్వం గమనించి అలాంటి యిన్‌స్ట్రక్షన్స్ ఏమైనా యిస్తారా?

శ్రీ టి. రామస్వామి :—పైప్‌డ్ వాటర్ సప్లయి స్కీము కావాలంటే మంచినీళ్లు ఉండాలి. మంచినీళ్లు ఉండకపోతే పైప్‌డ్ వాటర్ సప్లయిస్కీము ఏమిటి? భావి వేసి నీళ్లు యివ్వాలి. ఫ్లోరిన్ కంటెంట్ విషయంలో యిప్పుడు ఆలోచిస్తున్నాము. ఫ్లోరిన్ తగ్గించడానికి చాల ఖర్చు అవుతుంది. అది పంచాయితీ భరించగలదా లేదా? ఎట్లా చేయాలి అనేది ఆలోచనలో యున్నది.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—ఇప్పుడు యిక్కడ వున్న ప్రశ్న ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి. మంత్రిగారు పైప్డ్ వాటర్ అని చెపుతున్నారు. దీనికి దానికి తేడా యున్నదా? పైప్డ్ వాటర్ ప్రొటెక్టెడ్ వాటర్ కాదా?

శ్రీ టి. రామస్వామి :—అది యిది ఒక్కటే.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఇందులో ప్రతి స్కీముకూడ ఏదో కొంత ధనాన్ని వెచ్చించడం జరిగింది. ఇది స్పిల్ ఓవర్ స్కీముక్రింద మీరు టేకప్ చేస్తున్నారా అంటే లేదు. లిబరల్ కంట్రిబ్యూషన్ వస్తేగాని దానిని టేకప్ చేయడానికి వీలులేదు అంటున్నారు. మొట్టమొదటలో ఒక స్కీము మంజూరు అయింది. ఆ పథకం మంజూరు అయినప్పుడే వారు యిచ్చే కంట్రిబ్యూషన్ ఏమిటో, మీరు యిచ్చే లోన్స్ ఏమిటో, గ్రాంట్స్ ఏమిటో స్పెసిఫిక్‌గా నిర్ణయం అయివున్నదిగదా? ఇప్పుడు కొంత పని జరిగిన తరువాత లిబరల్ కంట్రిబ్యూషన్స్ వస్తేగాని టేకప్ చేయలేము. స్పిల్ ఓవర్ క్రింద రాదు అని చెపుతున్నారు. అది ఏమిటో నాకు అర్థం కాదు.

శ్రీ టి. రామస్వామి:—స్పిల్ ఓవర్ వర్క్స్ అన్నీ తీసుకుందామనే ఉద్దేశ్యం. అందరము మాది తీసుకోండి, మాది తీసుకోండి అంటే మేము ఏమి చేయము? కంట్రిబ్యూషన్ యిస్తే ముందు తీసుకుంటాము అని చెపుతున్నాము. ప్రిఫరెన్సు ఇస్తాము.

Sri P. Kotaiah :—On what basis, the schem's were sanctioned and whether they have fulfilled the conditions or asking for the additional contributions ?

శ్రీ టి. రామస్వామి :— ఇవన్నీ యిదివరకు తీసుకోబడినవి. కొంత ఖర్చు పెట్టినవి. ఖర్చుపెట్టకుండా ఉన్నవి ఉన్నాయి. ఇదివరకు కంట్రిబ్యూషన్ అనేది లేదు. ఇప్పుడు చాల డబ్బు కావాలి. చాల పంచాయితీలు ముందుకు వస్తున్నాయి. అందుచేత కొంత కంట్రిబ్యూషన్ వసూలుచేసి చేస్తే బాగా ఉంటుందని ఈ ఏడు నిర్ణయం తీసుకున్నాము. ఇప్పటివరకు చేసినవాటికి కంట్రిబ్యూషన్ లేదు.

శ్రీ ప్రగడ కోటయ్య :—కంట్రిబ్యూషన్స్ యిస్తేనే చేస్తాం అంటున్నారు మంత్రిగారు. అంటే, కంట్రిబ్యూషన్స్ యివ్వలేకపోతే, ఆ స్కీమ్సు అంతవరకూ యింక ముండమోసినట్లేనా ?

శ్రీ టి. రామస్వామి :—ముండమోయనక్కరలేదండి.

శ్రీ సి.వి.కె. రావు :—అది పార్లమెంటరీ వర్డేనా ?

శ్రీ ఆర్. మహానంద :—మంత్రిగారు సమాధానం చెబుతూ, బావులు ఉన్న చోట, సప్లయ్ చేయడానికి వీలవుతుంది, లేకపోతే ఎట్లా ? అన్నారు. ఎక్కడయినా సరే, బావులు లేకపోతే త్రవ్వవలసిందే. మంత్రాలకు మంత్రిగారు చింతకాయలు రాల్చగలరని మేము అనుకోవడం లేదు. అందువలన, బావులు లేకపోతే వెంటనే త్రవ్వి అయినా స్కేర్సిటీగల ప్రాంతాలలో, మంచినీళ్ళు సప్లయి చేయడానికి పూనుకుంటారా? కనీసం, స్కేర్సిటీగల ప్రాంతాలకు ప్రాధాన్యత యిస్తారా ?

శ్రీ టి. రామస్వామి :—స్కేర్సిటీ ఉన్నచోట తప్పకుండా మంచినీళ్ల

యివ్వడానికి ప్రయత్నం చేస్తాం. బావులు త్రవ్వి, లేక రిగ్స్‌తో చేస్తాం. సఫిషియెంట్ వాటర్ వుంటేనే పైప్‌డ్‌వాటర్ యివ్వడానికి వీలు వుంటుంది.

శ్రీ డి. వెంకటేశం :—ప్రశ్నలో బి కి సమాధానం చెబుతూ—'ఎమౌంట్ స్పెంట్' అన్నారు. అది ఏ ఏ హెడ్స్‌పైన ఖర్చు పెట్టారు? ఏమి ఆ ఎమౌంట్‌తో పర్‌చేజ్ చేశారు?

శ్రీ టి. రామస్వామి :—పైప్స్ వగైరా సామాను కొన్నారు.

శ్రీ టి. వి. రాఘవులు :—మంత్రిగారు సెలవిస్తూ—యీ నీటిలో ఫ్లోరిన్ కంటెంట్ వున్నది, అందువలన ఎక్కువ ఖర్చు అవుతుంది అన్నారు. ఎక్కువ ఖర్చు అయినప్పటికి, యీ ఫ్లోరిన్ కంటెంట్ ఉన్నచోట, దయచేసి తప్పనిసరిగా యీ స్కీము అమలుజరిగేట్లు చూస్తారా?

శ్రీ టి. రామస్వామి :—ఈ స్కీములో అది లేదు. మహానందగారు అడిగారు—ఫ్లోరిన్ కంటెంట్ ఉన్నచోట ముందు తీసుకోవాలని, దానికి ఆ సమాధానం చెప్పాను. ఓల్డ్ నెల్లూరు జిల్లాలో ఫ్లోరిన్ కంటెంట్ 7 పర్సెంట్ వున్నది. దాని వలన చాలా నష్టం కలుగుతున్నది. దానికి, గాలన్‌కు కొన్ని పైసలు ఖర్చు అవుతుంది. దానిని పంచాయితీలు పెట్టుకోవడం కష్టసాధ్యం అని ఆలోచిస్తున్నాం.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :—ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాలో కొన్ని రిగ్స్ సప్లయ్ చేశారు. కొన్ని డబ్బువున్న పంచాయితీలు ముందుకువచ్చి, మేము ఆ ఖర్చును భరిస్తామని చెప్పినప్పటికి కూడా అక్కడ చెయ్యడంలేదు. ఇటువంటి పంచాయితీలకు ఫస్టు ప్రిఫరెన్స్ యివ్వడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ టి. రామస్వామి :—ఆ ప్రశ్న వేరు, ఇది నెల్లూరుజిల్లాలో పైప్‌డ్‌వాటర్‌కు సంబంధించినది.

శ్రీ బి. పాపిరెడ్డి (ఆలూరు) :—బి కి జవాబు చెబుతూ, 17, 18 వేలు పైపులు కొనడానికి ఖర్చు పెట్టాము అంటున్నారు. కాని నీళ్లు రాకపోతే, ఆ కొన్న పైప్స్‌తో ఏమి చేస్తున్నారు?

శ్రీ టి. రామస్వామి :—ఇవి పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తు ఖర్చు పెట్టాయి. పైప్స్ కొని పెట్టారు. అవి సేఫ్ ప్లేస్‌లోనే వుండివుంటాయి.

NEW BUS ROUTES IN NELLORE DISTRICT

211—

* 30 (1745) Q —Sri R. Mahananda :—Will the hon. Minister for Transport be pleased to state :

(a) whether there are representations during the last two years from the public of Avulamanda, Dekanakonda, Edara group of villages of Dirsi Taluk, Nellore District and the local M.L.A. about the sanction of Bus Routes from the above villages, to the Collector, Nellore ;

(b) if so, the action taken by the Regional Transport Authority in this regard ; and

(c) whether these villages are connected by Bas Routes now ?

The Minister for Transport (Dr. M. N. Lakshminarasiah) :—

(a) Yes, Sir.

(b) On receipt of the representations, the Secretary, Regional Transport Authority, Nellore notified the proposals to open the following two routes and further action is being taken in the matters :

(i) Dekanakonda to Podili *via* Kurichedu, Gangavaram, Chandaluru, Bandivaligadda and Rajampalli touching Boddikurapadu.

(ii) Avulamanda to Edara *via* Kurichedu, Darsi touching Pothavaram, Peddavullagullu and Umamaheswarapuram.

(c) At present the villages Avulamanda and Dekanakonda are not connected by buses. But Edara village is connected by a bus with Vinukonda.

శ్రీ ఆర్. మహానంద :—కొండనుత్రవ్వి ఎలకను పట్టినట్లుగా వున్నది యీ వ్యవహారం. రెండుసంవత్సరాలు కరెస్పాండ్ చేస్తే, యిక్కడొక వూరు. అక్కడ ఒక వూరు, బాటలేనిచోట యీ విధంగా నానారకాలుగా చేశారు. దానిపైన వెంటనే రిప్రజెంట్ చేశాము. ఇది చాలా పొరపాటైన పద్ధతి. అక్కడికిరాకుండా, ఆ ప్రాంతాన్ని పరిశీలించకుండా, యినస్పెక్టు చేయకుండా, టూర్ చేయకుండా చేశారు. ఇది తిరిగి పరిశీలన చేస్తారా? అని అడిగాము. దానిపై ఏమి చర్య తీసుకున్నారు?

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య :—గౌరవసభ్యులు రిప్రజెంట్ చేశారు. ఆతరువాత, ఫ్రెష్ ప్రపోజల్స్ ఇనిషియేట్ చేశాము.

Sri D. Venkatesam :—What is the different between the old and fresh proposals? On the representation, has it been considered and whether any survey has been done ? Who is the officer conducted the survey and what is the proposed Route?

డాక్టర్ యం. ఎన్. లక్ష్మీనర్సయ్య :—ఆర్. టి. ఎ. ప్రపోజల్స్ ప్రపోజ్ చేశాడు. ఇనస్పెక్టు చేసినతరువాత, వారు చెప్పింది they wanted to extend to Kurichedu, etc. ఆర్.టి.సి. బసెస్‌ను ఎక్స్టెండ్ చేయమన్నారు. నెల్లూరుజిల్లా నేషనలైజ్ ఏరియాలో లేదు, యీ విషయం తమకు తెలుసు. As the Nellore District is out of the nationalised area it is not possible. అదేగాక, అక్కడ రోడ్లుకూడా సరిగాలేవు. ఆర్.టి.సి. వారు తీసుకోరు. ఇప్పుడు ప్రయివేటు బసెస్ కొరకు ప్రపోజల్స్ కాల్‌ఫర్ చేశారు.

శ్రీ మాలె వెంకటనారాయణ (ఏలూరు) :—ప్రస్తుతం వున్న రోడ్ ట్రాఫిక్ రూల్సును బట్టి, 5 మైళ్ళు నేషనలైజ్ చేసి బస్సు రూట్సులో 5 మైళ్ళు లాప్స్ చేయడానికి వీలువున్నది. దానివలన గ్రామస్థులకు మేము సౌకర్యం చేయలేకపోతున్నాం. దానిని 10 మైళ్ళు చేస్తే, ఎక్కువ సౌకర్యవంతంగా వుంటుంది. దానివలన ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుంది. అటువంటి ఆలోచన చేస్తారా? చేస్తే, దానివలన ప్రభుత్వానికి నష్టమేమైనా వుంటుందని అనుకుంటున్నారా?

Dr. M. N. Lakshminarasayya : – It is different question and it does not pertain to this question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నెల్లూరు నేషనలైజ్ ఏరియా కాదు అన్నారు. లాంగ్ రూట్సుకు అభ్యంతరం లేదు—కురుచేడు వరకూ బస్సులు వెడుతున్నాయి; యింకొక 5 మైళ్ళు ఎక్స్టెండు చేయడమే. అదేమీ కొత్తగా చేయవలసినదేమీ కాదే? ఆలోచించడానికి వున్న అభ్యంతరం ఏమిటి?

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య :—అక్కడ రోడ్లు లేవు.

శ్రీ ఆర్. మహానంద :—అక్కడ తాలూకా బోర్డు హయాంలో చేసినది వున్నది. వారు ఆ అబద్ధాలు రాసిన కాగితాలపై ఆధారపడి యిట్లా చెబితే ఎట్లా?

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య :—నాదగ్గర వున్న ఇన్ఫర్మేషన్ అది.

NIGHT EXPRESS BUSES

212—

* 33 (1749) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Transport be pleased to state :

the names of Night-Express service routes opened in the Andhra area during 1967-68 and 1968-69 and 1969-70 ?

Dr. M. N. Lakshminarasaiah :—A statement is pleaced on the Table of the House.

ANNEXURE

THE NAMES OF NIGHT EXPRESS SERVICE ROUTES OPENED IN ANDHRA AREA ARE AS FOLLOWS FROM: 1967-68; 1968-69 and 1969-70

| Sl. No. | Name of the route |
|---|---|
| (1) | (2) |
| | 1967–68 |
| 1. | Narsapur to Hyderabad. |
| 2 | Bhimavaram to Hyderabad. |
| 3. | Amalapuram to Hyderabad. |
| 4. | Kakinada to Hyderabad. |
| 5. | Narasapur to Tirupathi. |
| 6. | Bhimavaram to Tirupathi. |
| 7. | Chirala to Hyderabad. |
| 8. | Chittoor to Vijayawada. |
| 9. | Tenali to Hyderabad. |
| 10. | Guntur to Hyderabad *via* Vijayawada, Suryapet. |
| 11. | Hyderabad to Tenali *via* Vijayawada. |
| 12. | Hyderabad to Cuddapah. |
| | 1968–69 |
| 1. | Kovvur to Hyderabad. |
| 2. | Eluru to Hyderabad. |

| (1) | (2) |
|---|---|
| 3. | Eluru to Chittoor. |
| 4. | Hyderabad to Kakinada. |
| | 1969–70 |
| 1. | Vijayawada to Visakhapatnam. |
| 2. | Amalapuram to Tirupathi. |
| 3. | Chirala to Hyderabad. |
| 4. | Srikakulam to Annavaram. |
| 5. | Chittoor to Hyderabad *via* Piler, Cuddapah and Kurnool. |
| 6. | Tirupathi to Hyderabad. |
| 7. | Chittoor to Hyderabad *via* Madanapalli, Anantapur and Kurnool. |
| 8. | Tirupathi to Tenali. |
| 9. | Tirupathi to Machilipatnam. |
| 10. | Vijayawada to Hyderabad. |
| 11. | Masulipatnam to Hyderabad. |

శ్రీ ఆర్. మహానంద :—ఇప్పుడు వారు ఇచ్చిన స్టేట్ మెంట్ తప్పుడుతడకల స్టేటుమెంటు. నెల్లూరు టు హైదరాబాదు రెండు ఎక్స్ ప్రెస్ బసెస్ వేస్తే వాటి గతి గురించేమీ లేదు; ఒంగోల్ టు హైదరాబాదు ఎక్స్ ప్రెసెస్ వున్నాయి; తరువాత, తగ్గించారు. కావలి, హైదరాబాద్ వయా మార్కాపూర్ ఒక సంవత్సరం నడిపారు, ఈవిధంగా వుండగా. తప్పుడుతడకల సమాధానం మాకు యిస్తారేమిటి ? ప్రతి ప్రశ్నకు ఇరవై మువ్వయ్ రూపాయిలు ఖర్చు అవుతుందని మీరు చెబుతారు. ఈవిధంగా తప్పులు రావడానికి అవకాశం లేని ప్రశ్నలకు సంబంధించికూడా తప్పుడుతడకల సమాధానాలు రావడం ఎందువల్ల జరుగుతున్నది ? ఇది ఎవరి తప్పు? అది వారితప్పా, మాతప్పా ? ఇంక- ఇది ఎవరి తప్పు? యిట్లా తప్పుడు సమాధానాలు యిచ్చేస్తూవుంటే మేము ఎవరికి చెప్పుకోవాలి ? తిరుపతి వెంకన్న దగ్గరికిపోయి చెప్పుకోవాలా ?

డాక్టర్ యం. యన్. లక్ష్మినర్సయ్య :—తిరుపతి కూడా బస్సులు వేశాము.

Sri R. Mhananda :—On the existing routes, on which the new buses and running..వాటికి కూడా సరియైన సమాధానాలు రాకపోతే, యింక మేము యిక్కడ కూర్చోవడం ఎందుకు ? వారు తప్పుడు సమాధానాలు చెబుతూవుంటే యింక మేమేంచెయ్యాలి ?

డాక్టర్ యం. యన్. లక్ష్మినర్సయ్య:—నైట్ సర్వీస్ బస్సులు 67,68,69 లో వేసిన వాటి జాబితా నేను యిచ్చాను.

శ్రీ జి. వెంకటరెడ్డి :—ఇప్పుడు మహానందగారు చెప్పారు—రెండు బస్సులు వున్నప్పటికి కూడా ఎందుకని యీలిస్టులో యింక్లూడ్ కాలేదని, అది ఎలా జరిగిందో, ఏమిటో—నాకు అనవసరం—ఇప్పుడు కొత్త డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్స్ ఏర్పడినవి ఒంగోలు టు హైదరాబాదు నైట్ ఎక్స్ ప్రెసెస్, వేసే ఆలోచన వుందా ?

Mr. M. N. Lakshminarasayya :—That also we will considered Sir.

శ్రీ సి. వి. కె. రావు.—కాకినాడ టు హైదరాబాదు నైటు బస్సులు వున్నవి; అందులో స్లీపింగ్ ఎకామొడేషన్ ఏర్పాటు చేస్తారా ?

డాక్టర్ యం. యన్. లక్ష్మీనర్సయ్య :—స్లీపింగ్ అంటే. పదిమంది పాసింజర్స్‌కంటే ఎక్కువ ప్రయాణం చేయడానికి వీలుండదు.

శ్రీ మాలె వెంకటనారాయణ :—ఏలూరునుంచికూడా నైట్ బస్సులువున్నాయి అక్కడ రిజర్వేషన్ పద్ధతి సరిగా లేదు. ప్రజలకు సౌకర్యవంతంగా వుండేట్లుగా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ డి. వెంకటేశం :—సి. వి. కె. రావు గారు అడిగిన ప్రశ్నకు—స్లీపింగ్ ఎకామొడేషన్ ఏర్పాటుకు సంబంధించి-జవాబుచెబుతూ, పదిమందికంటే ఎక్కువ ప్రయాణం చేయడానికి వీలువుండదు అన్నారు. మైసూరు గవర్నమెంటువారు ఇంట్రడ్యూస్ చేశారు. 30 మంది కెపాసిటీతో అవి పరుగెదుతున్నాయి. దానిని తిరిగి పరిశీలించి, యిక్కడకూడా స్లీపింగ్ కోచెస్ ఏర్పాటు చేస్తారా ?

డాక్టర్ యం. యన్. లక్ష్మీనరసయ్య :—స్లీపింగ్ కోచేస్‌వేస్తే పేర్స్ ఎక్కువ యివ్వవలసి వుంటుంది.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యసెట్టి (సింగనమాల) :—అనంతపూర్‌నుంచి హైదరాబాదు రావడానికి ఒక్కటే నైట్ ఎక్స్‌ప్రెస్ ఉంది. శాసన సభ్యులు, యింకా అక్కడనుంచి హైదరాబాదు వచ్చేవారు ఎంతోమంది వున్నారు కాబట్టి ప్రత్యేకంగా అనంతపూర్‌నుంచి హైదరాబాదు రావడానికి యింకొక బస్సు వేయడానికి ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం.ఎన్. లక్ష్మీనరసయ్య :—తగిన ట్రాఫిక్ ఉన్నట్లయితే తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీమతి పద్మా భాస్కరరెడ్డి (**గోరంట్ల**) :—నైట్ సర్వీసెస్‌లో లేడీస్‌కు తగు ఫెసిలిటీస్ కలుగ జేస్తారా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఇది న్యాయమైన కోరికే. మేము తప్పకుండా ఆలోచిస్తాము.

## Over Draft

213—

*663 Q.—Sri S. Vemayya (Sarvepalli):—Will the hon. Minister for Finance be pleased to state:

(a) the exact amount of over-draft from Reserve Bank of India as on 1-11-1969 ; and

(b) the reasons for over-draft ?

The Minister for Finance (Sri K. Vijayabaskara Reddy):—(a) Rs. 3.90 crores.

(b) The overdraft during this year 1969-70 and specially till 1-11-1969 was due to certain unexpected and unforeseen circumstances which resulted in shortfalls in receipts under certain items and excess expenditure under certain other heads.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— లేటెస్ట్ ఓవర్ డ్రాఫ్టు ఎంత వుంది ?

Sri K. Vijayabhaskara Reddy :- Latest overdraft, I cannot say. The overdraft, during this year 1969-70 and specially till 1-11-1969, I know.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— 3.9 క్రోర్స్ అన్నారు. పోనీ జనవరి వరకూ అయినా చెప్పగలరా ?

Sri K. Vijayabhaskara Reddy :- That is a different question and this overdraft pertain up till 1-11-1969,

డా. టి. వి. యస్. చలపతిరావు (విజయవాడ-ఈస్ట్) :— ప్రొహిబిషను రద్దు అయింది కాబట్టి దానివల్ల 10-15 కోట్లు వచ్చింది, దానివల్ల డెఫిసిట్ బడ్జెట్ ప్రమాదం తప్పిందన్నారు. ఆ తరువాత కూడా మనకు ఓవర్ డ్రాఫ్టు అవసరం ఉందా? After the removal of prohibition, the position seems to have improved·

Sri K. Vijayabhaskara Reddy :- Still we cannot say. The effort is that how far we can reduce it.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :— ఓవర్ డ్రాఫ్టు వల్ల ఎడిషినల్‌గా ఇంటరెస్టు పే చేయడమే కాక యింకా డిజెడ్వాంటేజెస్ ఉన్నాయా ?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :— చాలా డిజెడ్వాంటేజస్ ఉన్నాయి. ఒక పర్టిక్యులర్ లిమిట్ దాటితే రిజర్వు బ్యాంకువారు యివ్వడానికి వీలులేదంటారు. ఓవర్ డ్రాఫ్టువల్ల అదే పరిస్థితి అనుకోడానికి లేదు. But these things we cannot avoid.

STREAMLINING THE ADMINISTRATION OF TIRUMALA-TIRUPATHI DEVASTHANAMS

214—

*155 Q.—Sri P. O. Satyanarayana Raju:—Will the hon. Minister for Endowments be pleased to state:

(a) whether there are any proposals before the Government to appoint a committee to make suggestions for streamlining the administration of the Tirumala-Tirupathi Devasthanams; and

(b) if so, when is the committee likely to be appointed ?

The Minister for Endowments (Sri P. Ramalinga Raju):—(a) No, Sir.

(b) Does not arise.

ఎ. లేదు.

బి. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. టి. వి. యస్. చలపతిరావు :— అలాంటి ఆలోచన లేదని మంత్రిగారు చెప్పారు. నేను మూడు సంవత్సరాలపాటు ఆ బోర్డు సభ్యుడుగా వుండే అవకాశం కలిగింది. ఆ పరిపాలనా యంత్రం చాలా లోపభూయిష్టంగా వుంది. అసలు చట్టమే లోపభూయిష్టంగా వుంది. అసలు దానికి ఒక ప్రత్యేకమైన చట్టం వుండాలి. దాని

ఆదాయం 3 కోట్ల నుంచి 5 కోట్లు అయిందని మంత్రిగారు చెప్పారు. ఒక కార్పొరేషను యాక్టు నమూనా మీద అయిన ఆ చట్టాన్ని — రీ డ్రాఫ్టు చేసి, ఆ పరిపాలనా యంత్రాన్ని కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— వారున్న కాలంలో ఆ సలహాలేమీ మాకు అందలేదు.

డా. టి. వి. యస్. చలపతిరావు :— ఇది చాలా అన్యాయం. వారు గమనించ లేదేమోగాని ఒక స్కెచ్ కూడా వేసి వారికి అందజేశాము. డెలిగేషన్ ఆఫ్ పవర్స్ గురించి చెప్పి మూడేళ్లయినా యింతవరకూ చేయలేదు. కాని నేను వున్నపుడు చెప్ప లేదనడం న్యాయం కాదు.

శ్రీ డి. వెంకటేశం :— చలపతిరావు గారున్నప్పుడు అటువంటి సలహా వారు పొందకపోయినా అక్కడ స్టాంపీడ్ జరిగి కొంతమంది చనిపోవడం కూడా జరిగింది. కాబట్టి దీనిని గురించి ప్రత్యేకంగా ఒక కమిటీని వేస్తారా అంటే లేదంటున్నారు మంత్రి గారు. ప్రస్తుత పరిస్థితులలో యీ బోర్డుకు ప్రత్యేకమైన పవర్సు యిచ్చారా ? ఇస్తే అవి ఏవి ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ఇప్పుడున్న కమిటీవారు కూడా వారి అనుభవం దృష్ట్యా ఏయే మార్పులు కావాలని సూచిస్తే ఆయా సూచనలను పరిశీలించి తగు చర్యలు తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ జి. శివయ్య :— నేను తిరుపతిలో 30 ఏండ్ల నుంచీ ఉంటున్నాను. 14 సంవత్సరాలప్పుడు స్కౌట్‌గానూ, స్కౌటు లీడరుగానూ పనిచేశాను, యిప్పుడు కమ్యూనిస్టుగానూ పనిచేస్తున్నాను. The Act itself is defective. The Committee has no powers to discuss those defects. బోర్డు సభ్యులు వెళ్లవచ్చు, కమిటీలో కూర్చోవచ్చు, బయటకు రావచ్చు అంతకంటే ఏమీలేదు. ఈ డిఫెక్ట్సు వున్న దృష్ట్యా ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా సవరించడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ఈ లోపాలులేకుండా అమెండుమెంటు రూపంలో త్వరలో తేబోతున్నాము.

Sri G. Sivaiah :— It is not possible for the pilgrims to prefer a complaint before the Devasthanam. They come for Darshanam and go. It is the administrative matter to be looked into in a perspective కాబట్టి ప్రత్యేకమైన కమిటీ వేసి ఆలోచిస్తారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ప్రత్యేకమైన కమిటీకి ఎక్కువ అనుభవం వుండదు. ట్రస్టు బోర్డువారే వారికివున్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని చెబుతారు. ఆ మార్పులు చేయడానికి సిద్ధంగా వున్నాము. గౌరవసభ్యుల అమూల్యమైన సలహాలు కూడా స్వీకరించడానికి సిద్ధంగా వున్నాము.

డా. టి. వి. యస్. చలపతిరావు :— సలహాలు పాటించి చేస్తాము అంటున్నారు. నేను మూడేండ్లు అక్కడ సర్వు చేశాను. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు పవర్సు డెలిగేట్

చేయడానికి అవకాశంలేదు. పద్మావతీ కాలేజీలో పనిచేసే లెక్చరరు రెండు వారాలు సెలవు పెట్టితే అది బోర్డు దగ్గరకు రావాలి. ఆ ఎజండా మన అసెంబ్లీ ఎజండా కంటే పెద్దది అవుతున్నది. పవర్సు డెలిగేట్ చేయడం అని మూడు ఏండ్ల నుంచి మొత్తుకున్నాము. ఇంతవరకూ కాలేదు. ఉద్యోగస్థులు పెరుగుతున్నారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుదే అథారిటీ. ప్రభుత్వమే తమంతతామే దేవస్థానం నిధులు సక్రమంగా ఖర్చుయ్యేటట్లు, యాత్రికులకు సౌకర్యాలు, మేలు కలిగేటట్లు క్రొత్తగా ఒక చట్టం తెస్తారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— యాత్రికులకు సౌకర్యాలు సమకూర్చడం కోసమే, అదే ధ్యేయంగా పెట్టుకొని చేయడం జరుగుతోంది. ఎంతవరకు చేయాలో అంతవరకూ చేస్తున్నాము. వారిచ్చిన సలహాలుకూడా అమెండుమెంటు రూపంలో తేబోతున్నాము.

శ్రీ సి. వి. కె. రావు :— అసలు యీ ప్రశ్న ఉద్భవించడానికి కారణం వెంకటేశ్వరస్వామి భక్తుల కలలోకి వచ్చి యీ దేవస్థానం పరిపాలనను కొంచెం స్ట్రీమ్ లైన్ చేస్తే బాగుంటుందని చెప్పారన్నమాట. ఇప్పుడైనా మంత్రిగారు ఆలోచించి ఆ అడ్మినిస్ట్రేషనను స్ట్రీమ్‌లైన్ చేస్తారా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— రావుగారి కలలోకి వెంకటేశ్వర స్వామి వచ్చారంటే విశేషం ఉండి వుండాలి, తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :— అక్కడ ఎక్జిక్యూటివ్ ఆఫీసరు స్థానికమైనవారు కాబట్టి పాక్షికంగా వ్యవహారాలు జరుగుతున్నాయని మంత్రిగారికి ఫిర్యాదులు వచ్చాయా ? అసలు స్థానికంగా వున్నవారిని యీలాంటి వాటిలో పోస్టు చేయకూడదని పాలసీ వున్నదా ? ఈయనను అక్కడ పోస్టు చేయడానికి కారణం ఏమిటి ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— ఫిర్యాదు రెండు విధాలుగా వస్తాయి. లోపాలు వున్న ఆఫీసరు వున్నప్పుడు ఫిర్యాదులు వస్తాయి. సమర్థుడైన ఆఫీసరు వున్నప్పుడు ఫిర్యాదులు వస్తాయి— వారికి కావలసిన అవకాశాలు దొరకనప్పుడు. అందుకోసమని మేము ఏరి, ఎంచి, కోరి సీనియరు కలెక్టరును వేశాము. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లలో యింతకంటే సమర్థుడు మాకు దొరకలేదు. ఆయన చాకచక్యంతో చేతనైనంత వరకూ బాగా పని చేస్తున్నారు. ఫిర్యాదులు వస్తే కూడా పరిశీలిస్తాము.

శ్రీ టి. సి. రాజన్ :— ఆయన స్థానికుడైనందున కొన్ని ప్రత్యేకమైనవి ఉంటాయి అని ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ ఆర్. రామలింగరాజు :— పెద్ద ఆఫీసర్లు స్థానికులమనే భావం పెట్టుకోడం ఉండదు. అటువంటివి ఏమైనా ఉంటే నా దృష్టికి తెస్తే పరిశీలిస్తాను.

(Sri T. S. Murthy in the Chair)

SUIT FILED AGAINST M/s. K. C. P. LTD.

216—

*287 Q.—Sri B. Niranjana Rao:—Will the hon. Minister for Irrigation be pleased to state;

(a) whether any suit was filed by the State Government against M/s. K. C. P. Limited in the Court of Subordinate Judge, Narsaraopet Guntur District to recover certain amount relating to the supply of Cement for Nagarjunasagar Project from Macherla Cement factory; and

(b) if so what is the relief obtained ?

The Minister for Finance deputised the Minister for Irrigation and answered the question (Sri K. Vijayabhaskara Reddy) : (a) Yes, Sir.

(b) The suit has since been transferred to the High Court in October, 1969 from the Sub-Court and it is pending disposal in the High Court.

శ్రీ బి. నిరంజనరావు :— ఈ సూటును ఎంత మొత్తానికి వేసారో చెప్ప గలరా ?

Sri K. Vijayabhaskara Reddy :—The amount that the Government wants that man to pay is Rs. 2,07,23,508.

శ్రీ బి. నిరంజనరావు :— హైకోర్టుకు బదిలీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వమే కోరినారా, డిఫెండెంట్సు కోరినారా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి : —చాలా రోజుల చరిత్ర. ఇంకా జరుగుతూనే ఉంది. మొట్టమొదట నాగార్జునసాగరుకు సంబంధించి సిమెంటు కంట్రోలు ఆర్డరు రాగానే కంట్రాక్టర్లు, ప్రాజెక్టు ఆఫీసర్లు ఎగ్రిమెంటుకు ఎంటరైనారు. తరువాత సిమెంటు పెరగడం, ధరలు పెరగడం, రిబేటు గురించి వచ్చింది. మనకు 47.5 చొప్పున ఇచ్చి తీరాలని అంటున్నాం. ఇంకా తగ్గాలని వారు అంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి రిఫర్ చేసాము. ఎస్. టి. సి. వారికి రిఫర్ చేసాము. చాలా ప్రయత్నాలు చేసినా అదే స్టాండులో ఉన్నందువల్ల ఈ చర్య తీసుకోడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఒక ఎగ్రిమెంటు వచ్చిన తరువాత దానిని అమలు చేయించే బాధ్యత ప్రభుత్వానికి ఉందా లేదా ? లేదా ఎప్పటికప్పుడు కాంప్రమైజ్ అయి రెండు కోట్లవరకు ఎకుమలేట్ అయేవరకు ఎందుకు ఊరుకోడం జరిగింది ? ప్రభుత్వం ఎందుకు అలసత్వం వహించారు ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఎగ్రిమెంటు ప్రకారం అమలు చేయాలనే ప్రభుత్వం ఉద్దేశం. ఏమి అలసత్వం లేదు. సిమెంటు డి కంట్రోలు కాకముందు ఎస్. టి. సి. మేనేజిమెంటు తీసుకుని డిస్ట్రిబ్యూట్ చేసేవారు. మనలకు ఎంగేజ్ట్ చేసారు. ఆ ప్రకారం సప్లయి చేయడానికి ఇబ్బందులున్నాయని దాని ప్రకారం ఇవ్వడానికి లేదని వారు అంటున్నారు. కోర్టుకు పోయింది. హైకోర్టు తీర్పు ఇస్తే సరి పోతుంది. ప్రభుత్వ ఉద్దేశం ఎగ్రిమెంటు ప్రకారం అమలు చేయాలనే.

శ్రీ బి. నిరంజనరావు :— ఈ విధంగా కంపెనీ మీద ప్రభుత్వం సూటు వేసారంటే ఎగ్రిమెంటు రేటుకు ఎక్కువగా ప్రభుత్వం పే చేసారా ? అందువల్లనే రికవర్ చేయడానికి సూట్ వేసారా ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—మనం పే చేస్తున్నది 47.50 అనుకుంటాను. ఇక్కడ ఉన్న ఇన్‌ఫర్మేషన్ బట్టి. రిబేటు సందర్భంగా మొట్టమొదట ఎస్. టి. సి. ఫిక్స్ చేసినప్పుడు 50 చిల్లర ఉన్నది. అది రిబేటుగా ఇస్తున్నారు. తరువాత రూ. 60 ల వరకు తెచ్చారు. రూ. 13 లు వ్యత్యాసం వస్తుంది. అది మనం ప్రభుత్వానికి రావాలి అంటున్నాము. మీకు రూ. 7 ల కంటె రావడానికి వీలు లేదు, మిగతాది మాకు రావాలి అంటున్నారు వారు. ఇది చాలా కాలంగా జరుగుతోంది. రాజీ కుదరనందున కోర్టుకు పోయారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇది మనం క్లెయిం చేస్తున్నామా ? వారు క్లెయిం చేస్తున్నారా ? పరిస్థితి అర్థం కావడం లేదు.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :— మనకు రావాలని మనం అంటున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎవరి చేతులలో ఉంది డబ్బు ?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—ఎస్. టి. సి. సిమెంటు ఎసోసియేషను స్వాధీనంలో ఉంది.

## DEATH OF WORKERS AT CHALVAKURTHY, NAGARJUNA SAGAR LEFT CANAL

215—

*347 (2083) Q.—Sri S. Vemayya :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether it is a fact that 18 workers died accidentally at Chalvakurthy, Nagarjuna Sagar Left Canal work ;

(b) the circumstances under which the above workers died : and

(c) whether any compensations have been paid to the dependents of the deceased ?

Sri K. Vijayabhaskara Reddy:-(a) & (b) on 11-7-1969, when the Left Canal lining work in the Flume Section was in progress between Ch. 161.10 to 161.52, a huge chunk of soft rock and earth got dislodged from above and fell over the masonry lining and rubble packing behind. As a result, the masonry lining gave way. This resulted in the death of 9 labourers and injuries to sixteen others.

(c) The compensation amount has been deposited with the Commissioner for Workmen's Compensation, Andhra Pradesh for disbursment to the dependents of the nine deceased workers.

## PROMOTION OF ASSISTANT ENGINEERS

217—

*277 (1854) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) whether the Government prepared any list of Executive Engineers for promotion from Assistant Engineers as per the G.O.Ms. No. 2024, P. W., dated 22-8-1966 ;

(b) if so, whether all of them have been absorbed as Executive Engineers; and

(c) whether the Government propose to prepare a freth list for promotions as Exeecutive Engineers through the Chief Engineer (General) now?

Sri K. Vijayabhaskara Reddy:—(a) Yes, Sir.

(b) Out of the 56 names approve in the G.O. for appointment as Executive Engineers 22 Assistant Engineers have been appointed. as temporary Executive Engineers. 31 Assistant Engineers have been placed in charge of Divisions because of the subsequent ban on promotions imposed by Government.

(c) Fresh lists are being prepared whenever they are found necessary for filling up the posts of Executive Engineers by placing Assistant Engineers in charge of Divisions.

DISCONTINUANCE OF METER READING

218—

*365 (2167) Q.—Sri Khaja Nizamuddin (Yakutpura):—Will the hon. Minister for Power be pleased to state:

(a) whether it is a fact that the practice of Meter reading has been discontinued and if so, why;

(b) what benefit the Electricity Department has derived by adopting the procedure of sending the Electricity Bills by post and giving up the old procedure of issuing them through the Meter readers; and

(c) what are the difficulties in issuing the bill through the Meter reacers every month?

The Minister for Power (Sri V. Krishamurthy Naidu):—The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a). (b) & (c) The system of removal of meters and discontinuance of meter reading referred to, has since been rescinded by the Andhra Pradesh State Electricity Board in its B.P.Ms.No. 1116, dated 2,-12-1969.

శ్రీ అహమ్మద్ హుసేన్ (సీతారాంబాగ్) :—మీటర్లను ఎప్పటికప్పుడు రీడ్ చేసి బిల్లు ఇస్తే బాగుంటుంది. మూడు నాలుగు నెలలకు బిల్లు ఇవ్వడంవల్ల మాకు చేరడం లేదనడం, డిస్కంటిన్యూ చేయడం వంటి ఇబ్బందులు వస్తున్నాయి. బిల్లు ఎప్పటికప్పుడు ఇచ్చే పద్ధతి పెడతారా?

శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు :—పాత సిస్టం మరల ఏడాప్టు చేస్తున్నామని మనవి చేశాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—క్లాజు (బి) లో What benefit has the electricity department derived by adopting the procedure of sending the electricity bills by post· అని ఉంది. ఆ బెనిఫిట్స్ ఏమిటో సెలవివ్వ లేదు.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—పోస్టల్ సిస్టంవల్ల వర్క్ లోడ్ తగ్గుతుందని బిల్లు కలెక్టర్లు కొంత తగ్గుతారని ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చు తగ్గుతుందని ప్రవేశ పెట్టారు. దానివల్ల ఆర్థికంగా కలిసివచ్చేది లేదు. ఎజిటేషను వచ్చినందువల్ల పాత నష్టం తిరిగి ఏడాప్టు చేస్తున్నామని చెబుతున్నాను.

మిస్టర్ చైర్మన్ :—పాత సిస్టంను తొందరగా పెట్టండి.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—తొందరగానే చేస్తున్నాము.

శ్రీ టి. పి. ఎస్. చలపతిరావు :—మంత్రిగారు పాత పద్ధతిని అనుసరిస్తున్నాం అంటున్నారు కాని విజయవాడలో ఇంకా పోస్టల్ పద్ధతినే అనుసరిస్తున్నారు. తొందరగా మార్పు చేయిస్తారా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—బోర్డు ఆర్డర్సు ఇస్యూ చేసారు. జాప్యం ఐతే మాకు తెలియజేస్తే చర్య తీసుకుంటాము.

I. D. A. LOAN FOR STATE HIGHWAYS

220-A :—

**S.N.Q.No. 1443-H.**—Sri Vavilala Gopalakrishnayya :—Will the hon. Deputy Chief Minister be pleased to state:

(a) whether it is a fact that **I.D.A.** has offered a loan of Rs. 17 crores to the State for Highways ; and

(b) if so, what was the condition and how much the State received so far ?

Sri J. V. Narasinga Rao:—(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంటర్నేషనల్ ఎసోసియేషను మనకు 17 కోట్లు ఇస్తామని అన్నారు. మద్రాసు వారికి 20 కోట్లు ఇస్తామని అంటే వారు ఉపయోగించుకున్నారు. మనం ఎకౌంట్సు తయారు చేయలేము కనుక రోడ్లు లేవు కనుక రెడీమెడ్ ఎస్టిమేట్సు లేవు కనుక ఆ డబ్బు మద్రాసుకు వెళ్ళిందని పత్రికలలో చదివిన వారందరికి తెలుసును కదా.

శ్రీ జె. వి నరసింగరావు :—అది సరియైనది కాదు. 17 కోట్లు ఇస్తామని ఆఫర్ చేయలేదు. మొదట ఒక ప్రపోజలు వచ్చింది. ఇండియా గవర్నమెంటు వారు నేషనల్ హైవే 59 కొన్ని మైలేజిలు ఇందులో చేర్చాలని ఇన్వెస్టిగేషను చేయించాలని అన్నారు తక్షణమే చేయించాము. తరువాత వారి తరఫు నుండి ఒక టెలిగ్రాం వచ్చింది డిటైల్డు ఇన్వెస్టిగేషను ఆపాలని. 23-8-69 న వరల్డు రిప్రెజెంటిటీవ్ ఎ. బర్గన్‌గారు వచ్చి సమీక్షించి పోయాడు. తరువాత వారినుంచి రిప్లయి రాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు మొట్టమొదట ఏమి వ్రాసారు ? ఏ పద్ధతిలో ఇస్తామని వ్రాసారు ? నేషనల్ హైవే మాత్రమే వ్రాయడం ఏమిటి ? మద్రాసుకు పోవడానికి కారణం ఏమిటి ?

శ్రీ జె. వి. నరసింగరావు :—ఐ.డి.ఏ. వారు కొన్ని సెలెక్టు హైవేస్ కొరకు డబ్బు యిస్తాం అన్నారుట.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అట ఎందుకంట ? ఏమి అన్నారో చెప్పండి.

శ్రీ జె. వి. నరసింగరావు :—సెలెక్టు హైవేస్‌కు యిస్తామని కమ్యూనికేషన్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఎవరు చెప్పారు ?

శ్రీ జె. వి. నరసింగరావు :—గవర్నమెంటు ఆఫ్ ఇండియావారి కమ్యూనికేషన్. ఐ.డి.ఏ.తో మనం డైరెక్టుగా సంప్రదించే పద్ధతిలేదు. అది సిద్ధాంతంకూడా కాదు. వారు వ్రాసిన తరువాత works including widening and sponsoring of two lane standards N.H. 5 Nellore to Vijayawada, N.H. 9 Hyderabad to Vijayawada, N. H. 5 Vijayawada to Visakhapatnam. మేము మదరాసు వరకు కూడా చేర్చాలని అడిగాము. వారు ఒప్పుకున్నారు. ప్రెలిమినరీ యిన్వెస్టిగేషనుకు 25,35,00,000 రూపాయలు అవసరం అని తెలియచేశాము. 19-6-69 నాడు యిన్వెస్టిగేషనుకు స్టాఫ్‌కు టూల్స్‌కు డబ్బు కావాలని ఎస్టిమేటు చేసి అడిగాము. 23-7-69 న టెలిగ్రాం వచ్చింది. The Director General of Roads has telegraphically asked to stop the detailed investigation of the work. దాని తరువాత ఒక మాసం లోపల 23-8-69 ఐ.డి.ఏ. తరఫున శ్రీ ఎ. బర్గన్ వచ్చి యిక్కడ 5 దినాలు ఉండి విషయాలు సమీక్షించుకుని పోయారు. తరువాత వ్రాశాము. ఇంతవరకు రిప్లయి మాత్రం అఫీషియలుగా మాకు అందలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—డిటెయిల్డు యిన్వెస్టిగేషనుకుకూడా డబ్బు యివ్వం అన్న కారణంచేత పోయిందనే మాట నిజమేనా ?

(Mr. Speaker in the Chair)

శ్రీ జె. వి. నరసింగరావు :—అటువంటి విషయం ఏమీ జరగలేదు. సాంకేతిక దృష్టితో వారు పరిశీలించిన తరువాత ఎంత డబ్బు అవసరం అనే నిర్ణయానికి వస్తారు.

మిస్టర్ స్పీకరు :—820-బి ప్రశ్నను రేపటికి వాయిదా వేస్తున్నాను.

## NUMBER OF PASSENGERS ALLOWED IN TAXIES

S.No. 220-C

S.N.No. 1444-L.—Sarvasri Pragada Kotaiah and K. Prabhakara Rao :—Will the hon. Minister for Transport be pleased to state :

(a) whether the Government are aware of the fact that the Taxies are carrying fixe passengers; while they are permitted to carry only four;

(b) whether there is a representation to the Government from the Taxi Owners, requesting the Government to allow them to take five passengers in a car even by increasing the fees proportionately; and

(c) if so, the action taken by the Government ?

Dr. M. N. Lakshminarasiah :—(a) and (b) No, Sir.

(c) Does not arise.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—5గురు ట్రావెల్ చేస్తున్నారని తెలుసును. దానిని రెగ్యులరైజు చేస్తే ఫీజుకూడా వస్తుంది. We can realise the taxies and it will be regularised.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—అలా యివ్వడానికి వీలు లేదు.

శ్రీ కోన ప్రభాకరరావు :—ఎందువల్ల ? మోటారు వెహికల్సు ఆక్టులో ఏదయినా డిఫెక్టు ఉంటే సరిచేయవచ్చునుకదా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—వాటికి స్పెసిఫికేషను ఉంటుంది. ఇంత హార్స్ పవరు ఉన్న కారు 4గురు ప్రయాణీకులను తీసుకుని వెళ్లవచ్చునని, ఇంత హార్సు పవరు ఉన్న కారు 5గురు ప్రయాణీకులను తీసుకుని వెళ్లవచ్చునని స్పెసిఫికేషను ఉంది.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా, లేదనడం న్యాయంకాదు వారు బజారులోకి వస్తే ఏ టాక్సీలోను 5 కంటె ఎక్కువ ప్రయాణం చేసినట్లే కనిపిస్తుంది. మదరాసులో కూడా మార్పు చేశారు. ఈ రూలువల్ల లంచగొండితనం చాలా విపరీతంగా పెరుగుతుంది. 5గురు కంటె ఎక్కువమందిని టాక్సీలో ఎక్కించుకుని పోలీసులకు లంచాలు యిస్తూనే ఉన్నారు. లంచగొండితనం ఎవాయిడ్ చేయవచ్చును. ప్రొపోర్షనేటుగా ఫీజు పెంచుకోవడం వల్ల ఆదాయం వస్తుంది. మదరాసులో చేశారు. కాబట్టి ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—లేదు. మదరాసులో చేయలేదు. నెయిబరింగ్ స్టేట్సులో ఏ ప్రాంతంలో ఎలా ఉందా మా దగ్గర ఫోగట్టా ఉంది. ఫ్యాక్టరీలో చేసేటప్పుడు యింతమంది కూర్చొడానికని చేస్తారు. ఎక్కువమంది కూర్చుంటే స్ప్రింగ్స్ విరిగి పాసెంజర్సు అక్కడే ఉంటారు.

శ్రీ జి. వెంకటరెడ్డి :—టాక్సీలో ఒక్కొక్క పర్యాయం 15 రూపాయలు వసూలుచేసి, కొన్ని పర్యాయాలు 6 మంది దగ్గర 25 రూపాయలనుంచి 30 రూపాయల వరకు పుచ్చుకుంటున్నారు. ఫేర్ కంట్రోల్ చేసే అవకాశం ఉందా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—దొంగ టాక్సీ అయి ఉండవచ్చు రెగ్యులర్ టాక్సీస్ ఆ విధముగా ఉండవు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—నలుగురు పాసెంజర్సుకంటె ఎక్కువ ఎక్కడానికి వీలులేదనే రూలును ఎందుకు రిలాక్స్ చేయకూడదు ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—మాన్యుఫాక్చరింగు స్పెసిఫికేషన్ అది. మనం ఏమి చేస్తాము. మాన్యుఫాక్చరింగు చేసేటప్పుడే 10 మందిని తీసుకుని వెళ్ళేందుకు వీలుగా స్ప్రింగ్స్ వీలుందేమో చూడాలి.

శ్రీ వి. బి. రాజు (సిద్దిపేట) :—హార్సుపవరును బట్టి నంబరును ఫిక్సు చేశారన్నది కరెక్టుకాదు.

డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య :—వారుకూడా ఆర్.టి.సి. చైర్మనుగా పని చేశారు.

Sri V. B. Raju :—Why does he take personally ?

డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య :— వారికి తెలుసునని చెప్పడానికి చెప్పాను.

Sri V. B. Raju :—It is a very bad practice.

Mr. Speaker :—You need not take it personally. He says you had he knowledge of it.

Sri V. B. Raju :—It is not the first time. As a matter of fact when the Home Minister, on the other day, was saving that the two ministers or ex-ministers, he should have been objected.

డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య :—వారికి ఉండిన కారు ఎక్స్‌పీరియన్స్ గురించి చెప్పాను.

శ్రీ వి. బి. రాజు :—హార్సుపవరుకి నంబర్ ఆఫ్ పాసెంజర్సుకి సంబంధం ఉందా ?

డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య :—18 హార్స్‌పవరులోపల 4 పాసెంజర్సు, 18 హార్సు పవరు దాటితే 5 పాసెంజర్సు అని ఉంది.

Sri V. B. Raju ;—For five passengers you are obstructing. It is correct ?

Dr. M. N. Lakshminarasiah ;— No, No.

Sri V. B. Raju :— If it is over 18 H. P. taxi can take 5 passengers.

Dr. M. N. Lakshminarasiah :—That is all.

Sri V. B. Raju : Yes.

శ్రీ ఎస్. జగన్నాథం (నరసన్నపేట) :—హార్సుపవరునుబట్టి పాసెంజర్సును కాల్క్యులేటు చేశారన్నారు. సొంత కారులో 10 మందికూడా ట్రావెల్ చేస్తున్నాం. అందుచేత టాక్సీల విషయంలో రిలాక్సు చేస్తారా?

మిస్టర్ స్పీకర్ :—ఓవర్ లోడ్ చేస్తే వారు ఏమి చేస్తారు? How is the Government responsible? If they detected naturally case will be put up and the licence will be cancelled.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ఫ్యాక్టరీలో ఉన్న స్పెసిఫికేషన ప్రకారం హార్సుపవరు ఎక్కువ యివ్వడానికి అవకాశం లేదని అంటున్నారు. 18 హార్సు పవరు లోపల 5 పాసెంజర్సు అని మారిస్తే గవర్నమెంటు మీద ప్రాసిక్యూషను వస్తుందని భయమా?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ప్రభుత్వానికి ప్రాసిక్యూషను భయం ఏమిటి?

శ్రీ జి. లచ్చన్న :—మరి వాస్తవ పరిస్థితినిబట్టి ఏందుకు మార్చకూడదు.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—రూల్సుకి ఆచరణకి డిఫరెన్సు వుంది.

శ్రీ జి. రాజారాం :—5 గురు పాసెంజర్సు అనేది యిన్‌క్లూడింగ్ డ్రయివరా లేక ఎక్స్‌క్లూడింగ్ డ్రయివరా ?

Dr. M. N. Lakshminarasiah :—Below 18 H. P. including driver 5.

శ్రీ బి నిరంజనరావు :—మంత్రిగారి కారులో 6 మందికి పైగా ప్రయాణం చేస్తున్నారు.

Mr Speaker :—That is only during the Election time.

Sri B. Niranjana Rao :—They are coming to the Assembly on a similar horse-power cars.

Dr. M. N. Lakshminarasiah :—I don't think any Minister is taking more than 5 persons.

(Laughter)

Dr. T.V.S. Chalapathi Rao :—Sir, Your observation is that cars can be overloaded during the election time. Another question is cars can be made use of in the Election time.

(No answer)

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—రూల్సు మార్చడానికి వీలు లేదని శల విస్తున్నారు. ఆ విధముగా హెచ్చు మంది కూర్చున్న వారిని ఎంత మందిని ప్రాసిక్యూటు చేశారో చెప్పగలరా ?

మిస్టర్ స్పీకర్ :—సెపరేటు క్వశ్చను వేయవలసి ఉంటుందనుకుంటాను. అయినా మంత్రిగారి దగ్గర యిన్ఫర్మేషను ఉంటే చెబుతారు.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—నాకు యిన్ఫర్మేషన్ యిప్పుడు లేదు కాని యిదివరకు ఒకసారి వచ్చింది. 207 కేసులు జరిగినవి యిప్పటికి.

మిస్టర్ స్పీకర్ :—సంవత్సరంలోనా ?

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—రెండు సంవత్సరాలలో.

ఒక గౌరవ సభ్యుడు :—అయిదారు రోజుల క్రితం నేను ఒక కోఆపరేటివ్ సొసైటీ తాలూకు వెహికల్‌లో ప్రయాణం చెస్తూంటే ఒక వంతెన దగ్గర అరగంట సేపు కాన్‌స్టేబులూ, డ్రయివరూ గౌణిగారు కాన్‌స్టేబులు నంబరు 4167. నా కలం వ్రాయకపోతే అతని కలం యిచ్చి వ్రాసుకోమన్నాడు. డ్రయివరు పేరు ఆశీర్వాదం.

Mr. Speaker :—Please consider about it.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఇప్పుడున్న రూల్సు ప్రకారం అది ఉంది. తరువాత చూస్తాం.

శ్రీ జి. లచ్చన్న : —స్పెసిఫిక్‌గా గౌరవ సభ్యులు చెప్పిన యిన్‌స్టెన్స్ గురించి విచారణ చేసి యిన్ఫర్మేషను యిస్తారా?

Dr. M. N. Lakshminarasiah :—We will enquire into it.

శ్రీ జి. లచ్చన్న : — అధ్యక్షా, ఒక సభ్యుడు అడిగిన విషయముపైన విచారణ చేస్తారా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—విచారణ చేస్తాము. అది టాక్సీ కాదని వారే అంటున్నారు. We will enquire into it.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) : —అధ్యక్షా, టాక్సీలలో అంబాసడర్స్ ఫియట్ కార్లు వున్నవి. వెనుక సీటులో 3, ముందు ఇద్దరు ఈజీగా కూర్చో వచ్చు. మా స్వంత కారులలో 10 మందిని తీసికొనిపోతున్నాము. అందుచేత డ్రయివరుతో కలిపి 6 గురిని అలా చేసే పరిస్థితి వున్నదా?

Mr. Speaker :—I will ask the Minister to try and get it examined.

Sri M. N. Lakshminarasiah :—I will get it examined.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### Assignment of Forest Lands to Landless Poor

S. No. 220 D.

S. N. Q. No. 1444:—A. Sarvasri Poola Subbaiah (Yerragondipalem) T. Satyanarayana Rao and S. Vemayya:—Will the hon. Minister for Forests be pleased to state:

(a) whether treeless forests are going to be assigned to the landless poor; and

(b) if so, has the Government taken a decision to that effect.

The Minister for Forests (Sri S. Suryanarayana Raju) : —(a) No, Sir.

(c) Does not arise.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు : —ఎ. లేదు, బి. ఈ ప్రశ్న ఉత్పన్నము కాదు.

శ్రీ టి. సత్యనారాయణ : —అధ్యక్షా, ఈ మధ్య ఒకరిద్దరు మంత్రులు బహిరంగ ప్రకటనలు చేశారు. కాబినెట్ డెసిషన్ తీసికొన్నట్లు వింటున్నాము పనికి రాని అడవులు, 10, 15 సం.ల నుంచి సేద్యములో వుంటున్న అడవి భూములకు పట్టాలు యివ్వడానికి నిర్ణయము తీసికొన్నట్లు వింటున్నాము. ఆ విధంగా తీసు కొన్నారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు : —ప్రభుత్వ ఆలోచనలో వున్నది. ఇంకా కాబినెట్‌లో నిర్ణయము కాలేదు. ఏ భూములు యివ్వడానికి వీలు అవుతుంది,

ఏవి ఇవ్వడానికి వీలులేదు అనే రిపోర్టు మార్చిలోపల పంపమని ఫారెస్టు ఆఫీసర్లకు, కలెక్టర్లకు ఆదేశాలు యిచ్చాము. అది వచ్చిన తరువాత ప్రభుత్వము ఆలోచించి నిర్ణయము తీసుకొంటుంది.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, ఎ, కి లేదు అన్నారు. అంటే ట్రీలెస్ ఫారెస్టు్స లేవు అంటారా? ట్రీలెస్ ఫారెస్టు్స అనేవి ఎసైన్‌మెంటు యివ్వడానికి ఆలోచన లేదు అంటారా? క్లారిఫై చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఫారెస్టు్స లేవు అని కాదు. ఇంతవరకు ఆ నిర్ణయము లేదు అని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, చెట్లులేని అడవుల విషయము స్పష్టపరుస్తారా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— చెట్లు లేని అడవులు అంటే నూటికి 33 వంతులు అడవులు పెంచాలని అన్ రిజర్వుడ్‌గా వుండిపోయినవి, పోరంబోకులుగా వున్నవి రిజర్వుడ్ క్రింద ఇదివరకు డిక్లేర్ చేశారు. అవి ఏవి యివ్వడానికి వీలు అవుతుంది ఏవి యివ్వడానికి వీలులేదు అనేది ప్రభుత్వమాలోచించి నిర్ణయము తీసుకొనడానికి కలెక్టరునుంచి రిపోర్టు అడిగాము అని మనవిచేశాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్యచెట్టి :— అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఫారెస్టు్స క్రింద వున్న భూములు ఫారెస్టు లేకపోవడమువల్ల చాల కాలముగా సాగు క్రింద వున్నవి. అటువంటి భూములకు పట్టాలు యివ్వడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— పట్టాలు రెవెన్యూ డిపార్టుమెంటు యివ్వాలి. మాకు పూచీ ఏమీలేదు.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, లీగల్ కల్టివేషను కాని, ఇల్లీగల్ కల్టివేషనుకాని 1964 కి కల్టివేషనులో వుంటే పట్టాలు యివ్వాలని ఈ మధ్య జి.ఓ.ని యిస్యూ చేశారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— 1964 కి పూర్వమునుంచి సాగుచేస్తున్న వారిని తప్పించవద్దని ఆర్డర్సు వేశారు. ఇప్పుడు ఇంకా ఏమీ నిర్ణయము తీసుకోలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, 1964 కి పూర్వమునుంచి వున్న వారిని తప్పించవద్దని ఆర్డర్సు వేశారు. అడవిలేని ప్రాంతాలు అడవులక్రింద వున్నవి. ఆ భూములను సేద్యానికి పేద రైతులకు యివ్వడానికి ఆలోచిస్తామని అన్నారు. కలెక్టర్సును రిపోర్టు అడిగాము అన్నారు. ఏపద్ధతులలోవున్న భూములను ఎసైన్‌మెంట్ చేయడానికి ఆలోచిస్తున్నారు? ఎలాంటి ఉత్తర్వులు యిచ్చారు?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఏ భూములు యివ్వడానికి వీలుఅవుతుంది ఏ భూములు అడవులను పెంచడానికి వీలుఅవుతుంది అనేది తనిఖీలుగా చూసి హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటును కలసి నిర్ణయముచేసి రిపోర్టు పంపించాలని ఆదేశించాము

శ్రీ కోన ప్రభాకర్‌రావు :— అధ్యక్షా, సర్టెన్ పర్సంటేజ్ ఆఫ్ లాండ్ ఫారెస్టు క్రింద ఉంచాలనే సూత్రము ప్రకారము ఉంచుతున్నామని అంటున్నారు.

ఆ భూములు అడవి పెంచడానికి ఉపయోగములేకుండా మాగాణి సాగుకు లాయకీగావున్న భూములు వున్నవి. వాటిని కన్వర్ట్ చేసే దానికి బదులు ఫారెస్టుస క్రింద ఉంచడం చాల అవసరము. ఎక్కడయితే వర్షపాతము బాగా వున్నదో అక్కడ ప్రయివేటు లాండ్స ఫారెస్టుస పెంచడానికి అక్వయిర్ చేసి కాంపెన్సేటు చేస్తూ ఫారెస్టుస్కి వీలులేని భూములు పంపిణీ చేయడము, వీలువున్న భూములలో ఫారెస్టుస పెంచడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— పెద్ద ప్రాజక్టుల క్రింద యిదివరకే యిచ్చాము. ఇప్పుడు ఏవి యివ్వడానికి వీలు అవుతుంది. ఏవి యివ్వడానికి వీలు లేదు అనే రిపోర్టును కాల్‌ఫర్ చేశామని మనవి చేశాను కదా.

శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ (భోనగిరి) :— అధ్యక్షా, సంవత్సరమున్నర క్రింద ఫారెస్టు మినిస్టరు. ఫారెస్టు ఆఫీసర్సు ఆదిలాబాదుజిల్లాలో మీటింగులు పెట్టి ఎవరైతే రిజర్వుడ్ ఏరియాలలో కల్టివేటు చేస్తున్నారో వారికి ఆ కంటిగ్యుయిటీ ఏరియాస్‌లో భూములు అలాటు చేస్తామని నిర్ణయముచేశారు. చెట్లు లేని ప్రాంతాలను అలాటు చేస్తామన్నారు. ఆనిర్ణయాన్ని అమలులో పెట్టారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :- ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— రిపోర్టులు తెప్పిస్తున్నామని అంటున్నారు. 64కి పూర్వమునుంచి సేద్యముచేసే వారిని తొలగించకూడదు అని ఇస్యూ చేసిన జి. ఓ. ని అనుసరించి ప్రభుత్వము తీసుకొన్న నిర్ణయాన్ని కన్సర్వేటర్సు ఇప్పటికి అమలుపరుస్తున్నారనే విషయము మంత్రిగారికి తెలుసునా ?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— ఆ విషయము మాదృష్టికి రాలేదు.

శ్రీ ఆర్. మహానంద :— అధ్యక్షా, ఎక్స జమీందారీ టేకెన్ ఓవర్ ఎస్టేట్సులో గ్రేజింగు పోరంబోకుసుగా వున్నవాటిని సెక్షను 4 ఆఫ్ ది ఫారెస్టు ఆక్టు క్రింద ఫారెస్టుసగా డిక్లేరుచేసి ఉన్నారు. చాల రిప్రజెంటేషన్సు వచ్చి ఉన్నవి. వాటిని పరిశీలనచేసి వాటి విషయము ఆలోచిస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— కలెక్టరునుంచి వచ్చిన రిపోర్టును ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, జమీందారీ ప్రాంతాలను ప్రభుత్వము తీసుకొన్నతరువాత సెపరేటు బౌండరీ లైను కొట్టారు. ఎక్కడయితే రైతులు లంచాలు యివ్వలేదో అక్కడున్న భూములు వారి లైనులోకి చేరినవని ఆఫీసర్సు రిపోర్టులు తయారుచేశారు. కొన్ని జమీందారి గ్రామాలలో 50, 60 సం.లనుంచి సాగులో వుంటున్నవి. ప్రత్తిచేను గ్రామములో 800 ఎకరాలు 50 సంవత్సరాలుగా సాగులో వుంటున్నది. వాటికి ఎవిక్షను ఆర్డర్సను యిప్పించే ప్రయత్నములో ఉన్నారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— ఎవరెవరు లంచాలు తీసుకొన్నారో తెలియచేస్తే చర్య తీసుకొంటాము.

శ్రీ డి. వెంకటేశం :— అధ్యక్షా, వారి ఆఫీసర్సు అని అనలేదు. బౌండరీ లైను మార్పు చేయడమువల్ల అటువంటి గ్రామాలనుంచి వారిని ఎవిక్టు చేయాలని అంటున్నారు. 50 సంవత్సరాలుగా సాగులో వుంటున్నట్లు ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడము జరిగింది. వాటిని వెంటనే ఆపుచేసి వారి ఆఫీసర్లకు తెలియచేసి అటువంటి భూములను రైతులకు యిచ్చే ఏర్పాటు చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:— 64కి పూర్వమునుంచి సాగుచేస్తున్నవి ఏమి డిస్టార్బ్ చేయకూడదని యిదివరకే ఆర్డర్సు పంపించాము. ఏదైనా వుంటే ప్రభుత్వానికి స్పష్టముగా వ్రాసి పంపిస్తే రిపోర్టు తెప్పించి కాబినెట్ ఆలోచిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— ఫారెస్టు ఉండకూడదని మా అభిప్రాయం కాదు. కాని ఫారెస్టువారు తమ స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో 1955 ముందున్నవారిని బేదఖలు చేసి రాళ్లు పాతుకొన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్సులో 1964 కు పూర్వం వున్నవారిని బేదఖలు చేయకూడదని డెసిషన్ తీసుకొన్నారు. అమెరికాలో 3 సంవత్సరాల్లో ఫారెస్టు పెంచుతున్నారు. వున్నవారిని బేదఖలు చేయకుండా అమెరికాలో మాదిరి తొందరగా ఫారెస్టును పెంచే యేర్పాట్లు చేస్తారా?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— అమెరికా దేశ వాతావరణానికి మన దేశ వాతావరణానికి తేడా వుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :- ఒకరిని చూసి అయినా మనం పైకి ఎట్లా రావాలో నేర్చుకోవాలి. కొన్నిటిలో అమెరికా మనకు కావాలి, కొన్నిటిలో అక్కరలేదు. వృధాగా వున్నచోట అడవిని పెంచండి. పేదలు సాగుచేసుకొంటున్నచోట బేదఖలు చేయకండి.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు :— మన ఉద్యోగులను అన్ని ప్రాంతాలకు పంపించి .......

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఫారెస్టు గ్రోత్ అవసరమని. ఉపయోగమని అందరకూ తెలుసు. మనకు కావలసినంత లేదని తెలుసు. అయినా ప్రతి జిల్లాలో కొన్ని areas వున్నాయి. ఇప్పుడు ఫారెస్టుగా నమోదు చేయబడినవి, దానిలో చెట్లు, చేమలు ఎక్కువగా లేనివి వున్నాయి. అటువంటి ప్రదేశాలను ఏమి చేయాలనేది ముఖ్యమైనది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్లను, కన్సర్వేటివ్ ఆఫ్ ఫారెస్టుకు ఆయా జిల్లాల్లో ఏవి ఫారెస్టుగా నమోదుచేయబడి, ఫారెస్టు పెంచడానికి లాయకీ కానివి near future లో ఫారెస్టు పెంచలేనివి ఎన్ని పేదలకు ఇవ్వటానికి అవకాశం వుంటుందో ప్రతి జిల్లాలో ఆ areas చూసి సిఫార్సు చేయాలని మేము కోరాము. దానిప్రకారం, కలెక్టర్లు, కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్టు ఆయాప్రాంతాలకు వెళ్ళి ఎంతవరకు ఇవ్వవచ్చు, ఎంతవరకు అవసరం అనేదిచూసి రిపోర్టు పంపించినతరువాత నిర్ణయం చేయటం జరుగుతుంది. ఇదివరకు కుప్రి పద్ధతి వుండేది. 20, 30 సంవత్సరాల్లో చెట్లు పెంచి అనేక రకాల ఫలసాయం వచ్చేవాటికి పర్మిషన్ ఇవ్వవచ్చునా, ఇవన్నీ రిపోర్టు వచ్చినతరువాత నిర్ణయం చేసుకోటానికి అవకాశం వుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా. ఫారెస్టు ఏరియాస్ ఏవేవి ఎసైన్‌మెంటుకు ఇవ్వవచ్చు, ఏవి తిరిగి ఫారెస్టుగా పెంచాలి అనేది కొత్తది కాదు. అనేక సందర్భాల్లో విచారిస్తున్నాము, పరిశీలిస్తున్నాము అని 55 నుండి చెబుతున్నారు. దీనికేదైనా ఒక date నిర్ణయించి ఎప్పటికి నిర్ణయం తీసుకుంటారో చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :-Date నిర్ణయించటానికి అవకాశం లేదు. పరిశీలనలో వుంది. పరిశీలనలో వుంది అని మామూలు పద్ధతిలోకాకుండా మార్చిలోపు respective areas ను తనిఖీచేసి రిపోర్టు పంపించాలని చెప్పాము. ఆ ప్రకారం చేస్తారని అనుకొంటున్నాము రిపోర్టు వచ్చినతరువాత సమగ్రంగా ఆలోచించటానికి అవకాశం వుంటుంది.

శ్రీ వి. బి. రాజు :-ఫారెస్టు పాలసీ విషయంలో నిర్దుష్టమైన నిర్ణయం తీసికోవలసిన అవసరం వుంది. 30% భూమి ఫారెస్టుకు reserve కావాలా 35% కావాలా అనేమాటమీద పోతున్నాముకాని not the density of the forest. Standard forest మనకు యింత వుండాలని కాదు. ఒక standard size forest 30% మనకు కావాలంటే ఎన్ని వందల సంవత్సరాలు పడుతుందనేది ప్రభుత్వానికి ఏదైనా idea వున్నదా? నా దృష్టిలో కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. It is not the area that is very important It is the density of forest growth in a particular area. That must be the measure. మనకు ఎంత పర్సెంటేజి స్టాండర్డ్ ఫారెస్టు కావాలి, ఇప్పుడున్న రిజర్వ్డు భూమిని స్టాండర్డు ఫారెస్టుగా convert చేయటానికి స్కీము ఏమిటి. Landless poor కు cultivation కు ఇవ్వటం కాదు. That does not come into the forest policy· Will be hon. Chief Minister be good enough to just place a white paper or some thing on the forest policy on the floor of the Assembly, so that the House can place its view before the Government and frame a policy thereon ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—డెన్సిటి ఆఫ్ ఫారెస్టు కేవలం ఇంత పర్సెంట్ ఆఫ్ ది టోటల్ ఏరియా ఆఫ్ ది స్టేటు అని వుండవలసిన అవసరం లేదు, వున్న ఫారెస్టు చక్కగా వుండాలనే భావంతో చెబుతున్నారు. అది సెపరేట్. మేమిప్పుడు చెప్పలేము. ఆ information తెప్పించవలసివుంది. అదికూడా దృష్టిలో పెట్టుకొని ఫారెస్టు వారిని అడుగలేము.

శ్రీ వి బి. రాజు : —ఫిజికల్ ఏరియాకాదు మనకు ముఖ్యమైనది. టోటల్ జాగ్రాఫికల్ ఏరియాలో మనకు ఫారెస్టు అనే పేరుతో స్టాండర్డు డెన్స్ ఫారెస్టు ఎంత పర్సంటేజీ వుండాలి ? దాని ప్రోగ్రాం ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :-వారు చెప్పేది ఎంత ఫారెస్టు ఏరియా వుండాలనేది....

Sri V. B. Raju :—It is not the reserve area that is very important.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :-రియల్‌గా ఫారెస్టుగ్రోత్ ఇంత వుండాలని వారు చెబుతున్నారు. అది మనకులేదు. కాని ఫారెస్టు ఏరియా క్రిందనమోదు అయి,

చెట్టూ చేమాలేని ఏరియా వుంది. కాబట్టి మేము అడుగుతున్నది ఏమిటంటే మన needs ను బట్టి ఎంత ఎక్సర్సైజ్ చేయటానికి అవకాశం వుంది, ఇదివరకు మాదిరి కమ్రికల్టివేషన్ కాకుండా 30, 40 సంవత్సరాలు లీజ్‌కు ఇవ్వమని అడుగుతున్నాం, కృష్ణా జిల్లా నుండి మాకు 40 సంవత్సరాలు ఇవ్వండి మామిడి చెట్లు అవీ పెంచుతామని అడిగారు. ఇవన్నీ సమగ్రంగా ఆలోచించమని వారికి చెప్పాము. రిపోర్టుగానే ఆలోచించవచ్చునని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :-డెన్సిటి ఆఫ్ ఫారెస్టును దృష్టిలో పెట్టుకోనేప్పుడు ప్లాన్ ప్రొవిజన్‌నుకూడా దృష్టిలో పెట్టుకోవలసివుంటుంది. ప్రతి సంవత్సరం ఎఫారెస్టేషన్‌కు మనం ఎంత డిమార్కేట్ చేస్తున్నాము? They are inter-related that also has to be taken into consideration.

Sri K. Brahmananda Reddy :—It is not possible in one plan; we have to take a perspective view of three or four plans.

శ్రీ పి. నరసింగరావు :—అడవులలో అడవి కోళ్లను పెంచే కార్యక్రమం ఏమయినా ఉన్నదా? కోడి పందాలకు ఉపయోగపడతాయి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కోళ్లను పెంచుతున్నారో పందులను పెంచుతున్నారో తెలయదు.

శ్రీ సి. వి. కె. రావు :—ముఖ్యమంత్రిగారు వి. బి రాజుగారితో ఇంత తర్కమెందుకు ఒపినియను పోలు తీసుకుంటె తేలిపోదా?

మిస్టర్ స్పీకర్ :—మంచి ప్రశ్న వేశారు.

శ్రీ ఆర్. మహానంద :—టేకెన్ ఓవర్ ఫారెస్టులలో బౌండరిస్ నిర్ణయించడంలో అవకతవకలు జరిగాయి. సెటిల్‌మెంటు కోర్టులు వేశారు అవి కూడ పని చేయడం లేదు. ఆ విషయం పరిశీలిస్తారా?

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :—That also will be taken into consideration.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Construction of Head Sluice to Rudravaram Tank Supply Channel

219—

* 343 (2070) Q.—Sri P. Venkata Subbaiah :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) what is the estimated cost for the construction of head sluice to Rudravaram tank supply channel in Gudur taluk of Nellore district; and

(b) when will the work be commenced and completed ?

A:—

(a) Rs. 15,000 The estimate has not yet been sanctioned.

(b) The work will be taken up during 1970-71 subject to availability of funds.

EXCAVATION OF DUGARAJAPATNAM TANK SUPPLY CHANNEL

220—

* 345 (2073) Q.—Sri P. Venkata Subbaiah :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state :

(a) what are the reasons for discontinuing the work of excavation of Dugarajapatnam tank supply channel in Nellore district for the last four years; and

(b) when will the further work be taken up and completed ?

A :—

(a) Due to objections raised by the ryots of Mallam and Tirumur Villages. Also formalities for land acquisition for supply channel are yet to be completed.

(b) The work will be taken up after the lands required for the supply channel are acquired.

ANNOUNCEMENT

*re* : DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE

Mr. Speaker : —"I am to announce to the House the decisions of the Business Advisory Committee held on 25-2-1970 regarding the programme of Business Advisory Committee —

| No. of days allotted | Date | Demand No. and subject |
|---|---|---|
| (1) | (2) | (3) |
| One day | 2-3-70 | 12-Jails<br>13-Police |
| One day | 3-3-70 | 32-Electricity |
| Two days | 4-3-70<br>5-3-70 | 8-State Legislature<br>9-Heads of State, Ministers and Headquarters staff<br>10-District Administration and Miscellaneous |
| | 6-3-70<br>7-3-70<br>8-3-70 | Holidays |
| Two days | 9-3-70<br>10-3-70 | 1-Land Revenue<br>35-Famine Relief |
| One day | 11-3-70<br>Morning & Evening. | 17-Education |
| One day | 12-3-70 | 2-Excise Department |

| (1) | (2) | (3) |
|---|---|---|
| One dav | 13-3-70 | 18 Medical<br>19-Public Health |
| One day | 14-3-70 | 20-Agriculture<br>21-Fisheries<br>22-Animal Husbandry |
| | 15-3-70 | Holiday |
| Two days | 16-3-70<br>17-3-70 | 25-Community Development Projects, National Extension Service and Local Development Works.<br>42-Municipal Administration· |
| Two days | 18-3-70 | 29-Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes |
| | 19-3-70 | Holiday |
| | 20-3-70 | 29-Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes |
| One day | 21-3-70<br>(Morning) | 48-Capital Outlay on Multipupose River Scheme<br>49-Capital Outlay on Irrigation<br>50-Capital Outlay on Electricity Schemes<br>51-Capital outlay on Public Works |
| One day | 21-3-70<br>(Evening) | 55-Capital Outlay on Schemes of Government Trading |
| | 22-3-70<br>23-3-70 | Holidays |
| Two days | 24-3-70 | 31-Irrigation |
| | 25-3-70 | 33-Public Works |
| One day | 26-3-70 | 23-Co-operation |
| One day | 27-3-70 | 24-Industries<br>26-Labour and Employment |
| One day | 28 3-70 | Discussion and Voting on Supplementary Estimates and Demands for Excess grants |
| | 29-3-70— | Holiday (Sunday) |
| One day | 30-3-70 | Discussion and Voting on Appropriation Bills |

The Supplementary Estimates for 1969-70 and the Demands for Excess grants for 1961-65 will be presented to the House on 24-3-1970."

( Pause )

Mr. Speaker:—The time-limit for submission of cut motions has since been extended upto 3.00 P.M. on 28th, as recommended by the Btusiness Advisory Committee.

శ్రీ జి. లచ్చన్న:—మేము సబ్‌మిట్ చేసిన ప్రోగ్రాంములో ఫామిన్ రిలీఫ్ లాండు రెవిన్యు క్లబ్ చేసి 9,10 తేదీలలో వేశారు.

Sri V. B. Raju:—Medium and Minor irrigations are taken on Revenue account on a particular day and then under Capital Works, Multipurpose river schemes, Irrigation, Electricity and Public Works schemes are taken separately.

Sri K. Brahmananda Reddy:—There is another one.

Sri V. B. Raju:—No, Sir. Medium and Minor.

Mr. Speaker:—This is the programme as drawn up by the Business Advisory Committee. I am reading from it: "24-3-70 Irrigation ; 25-3-70 Public Works."

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఇరిగేషను కేపిటల్ ఎకౌంటులో వచ్చింది. పబ్లిక్‌వర్కుల్ని సెపరేట్ చేశారు.

Mr. Speaker:—I will just see. As per programme, the business for 21.3.70 is: "Capital outlay on Multipurpose River Scheme; Capital Outlay on Irrigation; Capital Outlay on Electricity Schemes; Capital Outlay on Public Works" etc.

Sri K. Brahmananda Reddy:—As you are aware, yesterday we thought all should sit together and arrange the business. We can as well discuss at 11 0' Clock today.

Mr. Speaker:—This has been agreed.

Sri K. Brahmananda Reddy:—There is some confusion. Not that we are against any dates, they can choose the subject and choose the dates as well.

Mr. Speaker:—Any way, if there is any lacuna, I will get it clarified tomorrow.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—కాపిటల్ అకౌంటు వేరు. రెవిన్యూ అకౌంటు వేరు.

## BUSINESS OF THE HOUSE

Smt. J. Eswari Bai:—I am standing on my legs.

(Laughter)

Mr. Speaker:—Could you stand on something else?

(Laughter)

Sri C. V. K. Rao:—How else can one stand, Sir?

(Renewed Laughter)

Mr. Speaker:—I do not know.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, డబుల్ మర్డర్ తల్లిని పిల్లను కోసిపారేశారు. దాని విషయం వెంగళరావు గారు చెప్పాలి. రెండవది నిన్న సికిందాబాదులో మార్టిర్స్ స్టోను వేశారు. అప్పుడు ఏ అల్లరులులేవు. ఇక్కడ నేను కంగాట్యులేట్ చేశాను. ఫంక్షను అయినతరువాత మల్లికార్జున అనే స్టూడెంటు లీడరును సుబ్రహ్మణ్యం అనే ఆఫీసరు కొట్టి అరస్టుచేయించారు.

## POINT OF INFORMATION

*re* : Laying Foundation Stone for a memorial to martyrs

శ్రీ జి. లచ్చన్న :—మొన్న జీరో అవరులో చర్చించాం. అందరం అపీలు చేశాము. రేపు సికింద్రాబాదులో జరుగుతోంది విత్‌డ్రా చేయండి అంటె వల్లకాదు అని మొండిగా పట్టుపట్టారు. నిన్నటి వార్త చూస్తే 10–15 వరకూ పోలీసు బందోబస్తు తీవ్రంగా ఉండి ముహూర్తం దగ్గరకు వచ్చేసరికి పోలీసులు విత్‌డ్రా అయారన్నారు. సికింద్రాబాదులో డిప్యూటీ మేయరు ఆర్డరులు ఉల్లంఘిస్తే ఏమీ అనవద్దని హైద్రాబాదు మేయరు ఉల్లంఘిస్తే అరెస్టు చేయాలని యీ డిస్క్రిమినేషను ఏమిటో అర్థం కాదు..

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :—అధ్యక్షా. దక్కను క్రానికలులో ఒక రిపోర్టు పడింది. He is expressing surprise with the Press people that he has not withdrawn the orders and the Commissioner of Police says that he has withdrawn the orders Which is the correct information? Will the Minister kindly clarify ?

శ్రీ కె. యస్. నారాయణ :—ఈశ్వరీబాయిగారు చెప్పినట్లు ఏ అల్లరులు లేనందుకు మేము సంతోషపడ్డాము. తరువాత డిస్‌పర్సు అయినప్పుడు ప్రొసెషనుగా వస్తున్నారని పోలీసులు చాలమందిని కొట్టడం జరిగింది. సిటీలో నిన్న టెన్షను పెరిగింది. హైద్రాబాదులో కోపం సికింద్రాబాదులో చూపించినట్లుగా ఉంది. ఇప్పుడయినా అరెస్టు చేసినవారిని వదిలేస్తే బాగుంటుంది.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి :—కేసెస్ విత్‌డ్రా చేయాలి. సికింద్రాబాదులో చేసింది తెలివితో చేసినపని. కంగ్రాట్యులేటు చేస్తున్నాను. ఫౌండేషను స్టోను వేయడానికి అవకాశం ఇచ్చారు. హైద్రాబాదు విషయంలో కేసెస్ విత్‌డ్రా చేయాలి. ఆ స్టోను తిరిగి అక్కడ పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇప్పుడు ఈశ్వరీబాయిగారు డబుల్ మరర్ సంగతి అడిగారు. ఆనాడు యాక్షన్ తీసుకొమ్మని చెప్పారు. నేను స్టేట్మెంట్ చేస్తానని చెప్పలేదు. యాక్షన్ తీసుకొంటానని అన్నాను. రెండవది చలపతిరావుగారు సర్‌ప్రైస్ రెయిడ్ గురించి చెప్పారు. నేను ఇది ప్రకటించలేదు. డెక్కన్ క్రానికల్ వాళ్ళు ఏమో వ్రాసుకొంటె నేనేనా దానికి జవాబు దారి.

ముఖ్యంగా ఇప్పుడు చెప్పేది ఏమిటంటె, సికింద్రాబాదులో నిన్న లాటీ చార్జి జరిగింది. మల్లిఖార్జున్‌ను అరెస్టు చేశారని చెప్పారు. మిగతా విషయాలన్నీ మనవి చేయకుండా, ఒకటి మొన్ననే ఈ డిస్కషన్‌లో కూడా మనవి చేశాను. ఏమేమి జరిగినా కూడా అల్లర్లు కావాలని కోరేవారు కొంతమంది ఉన్నారు. ఇవన్నీ ప్రశాంతంగా జరిగినప్పుడు, ప్రొహిబిటరీ ఆర్డర్సును డిసైౖ చేసి ప్రొసిషన్ తీసుకు వెళ్లడం అది మంచిది కాదు ఆర్డర్సుకు వ్యతిరేకంగా చేస్తున్నారని 4, 5 సార్లు చెప్పితే కూడా వినకుండా పోలీసువాళ్ల మీద రాళ్లు వేయడం, క్రాకర్సు వేయడం, బస్సును తగలపెట్టడం జరిగిన తరువాత పోలీసు చర్య తీసుకొన్నదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—ఇక్కడ హైదరాబాదులో ప్రొహిబిటరి ఆర్డర్సును డిఫై చేశారని ఇక్కడ అరెస్టు చేశారు. అక్కడ ఆఖరు నిముషమువరకు పోలీసు బందోబస్తు ఉండి, ముహూర్తము టైముకు విత్‌డ్రా అయినారు, సంతోషమే. అక్కడ అరెస్టు చేయకుండానే ఫౌండేషన్ స్టోను వేసుకోడానికి అవకాశము ఇచ్చారు కదా. ఇది డిస్క్రిమినేషన్ క్రిందికి రాదా ?

Mr. Speaker:—It does not amount to discrimination. మనహౌస్‌లో చర్చలు అయినతరువాత సభ్యుల అభిప్రాయములను తెలుసుకొనిన తరువాత Government have changed their policy.

శ్రీ జి. లచ్చన్న :—తమరు చెప్పింది నిజమైతే, ఇప్పుడు అరెస్టు చేసిన వాళ్లను విడుదలచేసి ఆ కేసులు విత్‌డ్రా చేయాలికదా ? దాన్ని గురించి సెలవిస్తారా ?

శ్రీ జె. వెంగళరావు :—దాన్ని గురించి చెప్పేదేమి లేదండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఆ రోజు గన్ పార్క్‌లో జరిగిన సంఘటన తరువాత, ఈ హౌస్‌లో ఎప్పుడైతే మనము యాంగ్జయిటి ఎక్స్‌ప్రెస్ చేసినామో, గవర్నమెంటు జక్శ్చర్ అదే రోజున చేసినట్లయితే బాగుండేది. ఒక ప్రెస్టీజ్ కొరకు కాకుండా, గుడ్‌విల్‌తో చేసినాము, దీనిని విత్‌డ్రా చేసుకొన్నాము అని ఆరోజు చెప్పినట్లయితే, ఒక ప్రశాంత వాతావరణము ఏర్పడడానికి అవకాశము ఉండేది. 10-15 వరకు ఆ విధంగానే ఉంచి తరువాత విత్‌డ్రా చేసుకొన్నప్పుడు ఫౌండేషన్ స్టోన్ వేసుకొన్నారు. వేసిన తరువాత కామ్‌గా వారు వారి దోవను వారు పోతున్నప్పుడు ఇదివరకు జరిగిన ఇన్సిడెంటు మనస్సులో పెట్టుకొని డి. సి. లా అండ్ ఆర్డర్ ఈ విధంగా ప్రొవొకేట్ చేశారనే విషయము ఆవిధంగా తెలియవస్తున్నది. కనుక మొదటి రోజున, డిస్కషన్ జరిగిన రోజునే దీనిని విత్‌డ్రా చేసుకొన్నాము. ఇక్కడ ఫౌండేషన్ స్టోన్ వేసుకోవచ్చు అన్నట్లయితే. ఇప్పుడు ఈ సమస్యలు ఉత్పన్నము కాకపోయేవి. నార్మల్‌గా అది జరిగిపోయేవి. అంతేగాక, what is the position of the Gun Park, I would like to know from the hon. Minister. Even now the police is stationed there in the Gun Park. It is the property of the Corporation. Where is the necessity for the police to stay there, I would like to know.

శ్రీ జె. వెంగళరావు :—గన్ పార్కు విషయములో మొన్ననే చెప్పారు, అది పోలీసు కంట్రోలులో ఉన్నదని చెప్పాను. కొత్తగా జవాబు చెప్పవలసిన అవసరంలేదు. దానిని విత్‌డ్రా చేయడంలేదు, ఇప్పుడు ఉన్న పరిస్థితిని బట్టి.

Sri N. Ramachandra Reddy :—No, Sir; it is an urgent matter. All these matters are inter-related and some decision has to be taken at the appropriate time. If appropriate decisions are not taken of the appropriate time, no useful purpose will be served.

Sri Konda Lakshman Bapuji :—The Mayor and others are under arrest. We demanded,

Mr. Speaker :—The very fact that the Deputy Mayor was allowed to enter that park and then lay the foundation means something. What I am saying is let us wait and see.

శ్రీ జి. లచ్చన్న :—తమరు చెప్పినది ఏమో నిజము. ఇప్పుడు మంత్రిగారు ఏమి చెప్పుతారు.

Mr. Speaker : -Let us wait and see what they are going to do.

శ్రీ జె. వెంగళరావు :—గౌరవ సభ్యులు ఎంత శ్రమ పెడుతున్నారో, ఆ వాతావరణాన్ని క్రియేట్ చేయడానికి ప్రయత్నం చేయమని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—ఇప్పుడు హైదరాబాదు సంఘటన విషయమై ఇక్కడ విడుదల చేస్తారా అంటె, ఇప్పుడు దానిని గురించి చెప్పడానికి వీలులేదు అంటె అది డిస్క్రిమినేషన్ క్రిందికి వస్తుంది అనే నా సబ్మిషన్. ఇప్పుడు తమరు చెప్పినది, సికింద్రాబాదులో ప్రభుత్వము యొక్క చర్యను బట్టి ప్రభుత్వము కొంచెము సద్భావాన్ని, సుహృద్భావాన్ని కల్పించడానికి మంచిచర్య తీసుకొన్నది అనే అర్థం అవుతుందని అన్నారు. అది కరెక్టు. కాని అక్కడే అదే అఫెన్సుకు అరెస్టు చేయకుండా అదే అఫెన్సుకు ఇదివరకే అరెస్టు చేసినవాళ్లను విడుదల చేస్తేనే కదా సద్భావము అవుతుంది.

Sri N. Ramachandra Reddy :—We are not able to understand about this false prestige that is hanging on. If the Government has taken a decision to allow the foundations to be laid in Secunderabad, what is wrong in making a statement that the suspension order is withdrawn?

శ్రీ జె. వెంగళరావు :—ప్రెస్టేజ్ అనేది లేదు. మాకు పట్టుదల ఉంటే నిన్న ఆ విధంగా జరిగి ఉండేది కాదు.

Mr. Speaker :—What I am saying is this: The question of getting Mr. Manick Rao and the Mayor released is not in the hands of the Government. It is in the hands of the Court. (Several interruptions : No, Sir.)

Sri Konda Lakshman Bapuji : –They can withdraw the cases.

Mr. Speaker :—That is what I am going to say. The only question is for the Government to withdraw the cases against them.

Sri Konda Lakshman Bapuji:—That is what we are demanding.

Mr. Speaker :—Let them consider and take a decision. There is no need for the House to be in a hurry, Let us give time to the Government.

Sri N. Ramachandra Reddy :—Apart from the question of release, we would like to know the position of the Gun Park incident. What is the position now? Why is the police stationed there; for what purpose and in whose custody it is. Whose property is it? All these points have got to be clarified.

Mr. Speaker :—You have raised all these points even during the course of discussion on the adjournment motion.

Sri N. Ramachandra Reddy :—But a proper reply is not yet forthcoming.

Sri J. Vengal Rao :--It is not for me to answer that question.

Mr. Speaker:—Regarding ownership and possession of these 2 parks,what the Minister stated the other day was that it is a matter to be decided ultimatelyeither in a court of law or by mutual negotiations. Whathe said the other day I am recapitulating,now. His argument was that even if it is the property of the Corporation still under Section 233 of the Police Act, in case of emergency, they can take possession etc. That is what he said. I am only bringing this to your notice.

Sri V. B. Raju :—Apart from other things which happened on the streets, the House was seized of the matter for two hours and after discussion requested the Government to withdraw the suspension order served on the Corporation. The second request is to withdraw the police and to allow free action by the Corporation in setting up the memorial. The Minister and members from that side saide the Government is not worth the salt if the police force is not used to implement the Government Order. This was the stand taken at 9.00 P.M. on that day. Now. something happened yesterday morning in Secunderabad. There appears to be confusion worst confounded. Now what is the position of that suspension order and what is the actual instructions to the police and whether the Assembly members should take it that the order has been withdrawn or the police have been withdrawn or not· What exactly is the legal or constitutional position? The Goverment action does not throw any light on the subject.

Sri K. Brahmananda Reddy :— The position is what it was, as explained by the Home Minister. Whether the Corporation has a right or the Government has a right, all that will have to be examined. The show cause notice has been issued and the Corporation will reply thereon. On that the Government will have to consider legally also and take all the decisions that it has to take. This is purely dealt with by the police, on their own discretion, according to the law and order situation. Therefore this question does not arise. So far as that point is concerned, as already stated by the Home Minister, a show cause notice has been issued and on that the Corpo. ration will have to reply. After that reply comes, naturally the Government will take all points of view into consideration-as expressed here and as expressed outside-and see what they should do. That occasion will come later.

Sri V. B· Raju :—At the time of laying the foundation stone in the Clock Tower Park in Secunderabad, the police themselves used their discretion and walked out, as mentioned by the Chief Minister just now. A clarification is necessary on that.

Sri J. Vengal Rao :—I have nothing to add.

శ్రీ జి. లచ్చన్న : —లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్ దృష్టిలో పెట్టుకొని పోలీసువారు వారంతటవారుగా స్వతహాగా కొన్ని చర్యలు తీసుకొన్నారని, అది పోలీసువారు తీసుకొన్నదేగాని, గవర్నమెంట్ది కాదని ముఖ్యమంత్రిగారుఅంటున్నారు. అది నిజం అయినప్పుడు గవర్నమెంట్ ప్రొహిబిషన్ ఆర్డర్ ఉండగా ఆ ఆర్డర్ను అమలుపర్చకుండా ఉండే అవకాశం స్వేచ్ఛ పోలీసుకు ఉంటుందా అన్నది ముఖ్యమంత్రి గారు స్పష్టపరుస్తారా ?

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు : —డక్కన్ క్రానికల్లో బాధ్యతగలిగిన హోమ్ మినిస్టర్ గురించి ఫ్రంట్ పేజిలో వచ్చిన విషయాన్ని నేను తమ దృష్టికి తెచ్చినపుడు హోమ్ మంత్రిగారు చికాకుపడుతూ వారువేస్తే నాకు ఏమీ బాధ్యతలేదని అన్నారు. మరొకసారి కలవరపడి నేను పేపర్స్ చదువుతాను అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు పోలీసువారు వారి డిస్క్రీషను వుపయోగించి ఉపసంహరించు కొన్నారని అన్నారు. అంటే డక్కన్ క్రానికల్ వార్త నిజం అవుతుంది. అందువల్ల ముఖ్యమంత్రిగారి స్టేట్మెంట్ హోమ్ మినిస్టర్గారి స్టేట్మెంట్ ఒకదానికొకటి విరుద్ధంగా ఉంది. అసలు సమాచారం చెబుతారా ?

Mr. Speaker : - Now I would only make one appeal to this House. That there is need for maintaining a peaceful atmosphere in the city, of course, all of us are agreed and there is a responsibility on everyone of us to create a peaceful atmosphere. (Interruption) Now having understood the sentiments of members not only today but also day before yesterday night when the adjournment motion was discussed, I hope the Government will take a decision early, keeping in view the sentiments of the public as well as the members of this House. I would only request the Government to bear all these things in mind and take a decision. More than this, I don't like members to discuss the matter further.

Sri Konda Lakshman Bapuji :—We are not discussing. but would like to point out that the information given by the Home Minister as well as by the Chief Minister is very contradictory to each other.

Mr. Speaker :—I am not allowing any further discussion.

Sri Konda Lakshman Bapuji :—During discussions, they have given certain information. The question is whether the Government has withdrawn the order or the police has withdrawn ? Under the motion that the police has withdrawn and allowed the foundation stone to be laid, I congratulated the authorities ; otherwise there is no question of my congratulating. If they have not withdrawn, and the police were merely unable to resist the public pressure when they wanted the foundation stone to be laid and consequently withdrew, then there is no question of offering any congratulations to them. I was under the impression that they have taken a very purposeful and very wise decision by allowing the foundation stone to be laid by withdrawing the police from the Secunderabad park area.

Mr. Speaker :—Therefore, you want to withdraw the congratulations ?

(Laughter)

Sri Konda Lakshman Bapuji :—They don't deserve. I wanted to know actually—

Mr. Speaker :—Please hear me. Whether the Commissioner has done it at the instance of the police or on his own accord, he is an agent of the Government. You can't deny it. He has done it and you say what has been done is the right thing. Very good. You have rightly congratulated the authorities.

Sri Konda Lakshman Bapuji :—Then, I shall congratulate only the officers, and not the Government.

Mr. Speaker :—That is the end of it.

Some members rose—

Mr. Speaker :—There is an end to all these things.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా, తాము సెలవిచ్చినట్లు వాతావరణాన్ని చాలా తొందరగా, చాలా బాధ్యతగా ఇంప్రూవ్ చేయవలసిన అవసరం ఉంది. ప్రతిరోజు యీ సమస్య మీద చర్చ జరగటంలో వాతావరణం చెడిపోయే ప్రమాదం ఉంది. పోలీసువారు డిస్క్రిషనరీ పవర్స్ ఉపయోగించారనో, లేక ఇంకెవరో చేసినారనో, హైదరాబాద్‌లో ఒకవిధంగా, సికింద్రాబాద్‌లో ఒక విధంగా చేసినారనో మీ మాంసలో పడకుండా నిన్న సికింద్రాబాద్‌లో వచ్చిన మంచి వాతావరణాన్ని................

Mr. Speaker :—There is no need for anybody to stand on prestige alone.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :–నిన్న వచ్చిన మంచివాతావరణాన్ని గవర్నమెంట్ హోల్డ్‌చేసి, అది తాము చేసినామని చెబితే బాగుంటుంది. శాసనసభలో చర్చకు వచ్చి మొత్తందేశంలో ఈ విషయం తెలిసిన తర్వాత, ప్రభుత్వవైఖరిలో మార్పువచ్చిందని గమనించి, ఆ మార్పును హైదరాబాద్ సికింధ్రాబాద్‌లకు వ్యాపింపజేసి, యీ సమస్యకు ఒక ఆసాంతం అన్నది తీసుకువచ్చినట్లయితే మనం మంచి వాతావరణాన్ని ఇంప్రూవ్ చేసినవారం అవుతాము. లేక, లేనిపోని అనవసరమైన వివరాలలోకి వచ్చి మంత్రులే చెబితే బాగుండదు. ప్రిస్టేజ్ సమస్య లేకుండా ప్రభుత్వం దానిని స్పష్టంగా ఒక మాటలో చెబితే సభ్యులకు తృప్తి అవుతుందికదా. ఆ విధంగా ఎందుకు చెప్పకూడదు?

Mr. Speaker :— Please wait and see, Mr. Rajeswara Rao. After all, when they make a statement, it means the matter is finished. Let us give them some time.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, సికింద్రాబాద్‌లో స్టూడెంట్స్‌ను పట్టుకొన్నారు. ఇప్పటికే తెలంగాణాలో స్టూడెంట్స్‌కు చదువు పాడైపోయింది.

ఈ స్టూడెంట్స్ కూడ హనుమంతుడి లెక్క, కోతుల లెక్క. హనుమంతుడు లంకను కాలబెట్టిన విధంగా వీరు అటువంటి పని చేసేదానికి అవకాశం రాకుండా ఉండటానికి వారిని వదలిపెడితే బాగుంటుందని కోరుతున్నాను. వారిని వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :—Please take immediate action, Mr. Vengal Rao.

శ్రీ పి. నరసింగరావు : — అధ్యక్షా, నిన్న తమరు సీటులో లేనపుడు నేను యీ విషయం రెయిజ్ చేసినపుడు హోమ్‌మంత్రిగారు డిటెయిల్డ్ స్టేటుమెంట్ చేస్తామని ప్రామిస్ చేశారు. నిన్న లాఠీచార్జి జరిగినపుడు, టియర్‌గ్యాస్ వదలినపుడు మల్లిఖార్జున్ వారిని అరెస్టు చేసినపుడు నేను ఆ స్పాట్‌లో ఉన్నాను.........

Mr. Speaker :— Mr. Narsing Rao, after all that has happened. Now I would again appeal to you not to raise this issue. Let us wait and see.

శ్రీ పి. నరసింగరావు :— ఇప్పుడు ఇద్దరిని దెబ్బలు కొట్టి అరెష్టుచేసి జైలులో పెట్టారు. మల్లిఖార్జున్, వహీద్ అనే ఇద్దరు స్టూడెంట్స్‌ను ఆపుతుంటే - పోలీసులు వారిద్దరిని దెబ్బలుకొట్టి తీసుకుపోయి జైళ్లలో పెట్టారు.

Mr. Speaker :— After all, nothing is lost. Whatever had happened has happened. Now, in the light of the sentiments expressed by members, let us see what the Government proposes to do.

శ్రీ పి. నరసింగరావు :— అక్కడ టియర్‌గాస్ వదలినపుడు, లాఠీచార్జి చేసినపుడు స్టూడెంట్సును ముందుకురాకుండా ఆపుతుంటే, మల్లిఖార్జున్‌ను వహీద్ అనే వారిని దెబ్బలుకొట్టి తీసుకుపోయి జైళ్లలో పెట్టారు.

Mr. Speaker :—Let us not enter into merits, because we do not know- I do not know or you do not know—what has taken place. (Sri P. Narsing Rao: I was present at that time. I was also a victim of tear gas.) What I am saying is the House will not go into the merits of the incident. It is not possible for the House to discuss a particular incident, on its merits, and assess whether it is true or not. I do not know under what rule we can do it. Anyhow, let us see what the Government proposes to do.

Sri P. Narsing Rao :—He has not said anything, Sir.

Mr. Speaker :—Whatever he wanted to say, he has already stated.

## BUSINESS OF THE HOUSE

శ్రీ ప్రగడకోటయ్య :—పట్టాదారు పాస్‌బుక్స్ అచ్చువేసే విషయంలో - అది 5 పైసలుగా నిర్ణయంచేస్తే 35 పై.ల వరకు చెల్లించటానికి ఇక్కడి డిప్యూటీ డైరెక్టర్ ప్రింటింగు - బాధ్యులు; అని మేముచెబితే, దానిమీద జరుగుతున్న వ్యవహారాలు గురించి రెవిన్యూమంత్రిగారు సభ్యులకు వివరాలు అందజేస్తామన్నారు. ఫర్దర్‌గా ఏమిజరిగింది? వారిని సస్పెండ్ చేశారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ వివరాలు సేకరించుకోవాలి. తర్వాత చెబుతాను,

శ్రీ ప్రగడకోటయ్య :— మార్కెటింగ్ డిపార్టుమెంటులో మార్కెటింగు అసిస్టెంట్స్ వారికి పూర్వం ఉన్నటువంటి అడ్‌హాక్ రూల్స్, జి.ఓ. లు దానికి సంబంధించిన వివరాలు సభ్యులకు అందజేస్తామన్నారు. అది కూడ జరగలేదు.

శ్రీ రామచంద్రరావు కళ్యాణి :— నెక్స్ట్ మీటింగులో పెడతాము.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ రోజు 20, 30 వేలమంది ఆంధ్ర ప్రదేశ్ పౌరులు మన ముఖ్యపట్టణానికి వచ్చారు వారు భూమిలేనివారికి భూమిఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ యొక్క సమగ్రతను కాపాడాలని కోరటానికి చాలా జిల్లాలనుండి వచ్చారు. వారితో, వారి ప్రతినిధులతో మాట్లాడటానికి ముఖ్యమంత్రిగారు ఏర్పాట్లు ఏమైనా చేశారా? ఇపుడు ఉన్నటువంటి వాతావరణంలో ప్రజల హక్కులగురించి, దేశం యొక్క సమగ్రత కాపాడటానికి అటువంటి ప్రజాసమీకరణ చాలా ఉపయోగపడుతుంది. దానినిగురించి ఏమైనా చెబుతారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఏమైనా గౌరవసభ్యులుగాని, ఇతర పెద్దలుగాని వస్తే, నేను చూడడానికి తయారుగానే ఉన్నాను.

శ్రీ జి. రాజారాం :— అధ్యక్షా, గత 3, 4 రోజులనుంచి మాహాస్టల్స్‌లో పోలీసు కాపలాలు ఉన్నారు. ఎవరైనా వస్తూవుంటే వారిని ఆపి చెక్‌చేసి చాలా తొందరపెడుతున్నారు. సభ్యులనుకూడా ఆపుతున్నారు. కాని, ఈరోజు 40, 50 లారీలలో అక్కడ జనము వచ్చిఉన్నారు. వారికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు, ఎందుకు ఇచ్చారు ఏమిటో అది కొద్దిగా తమరు తెలపాలండి.

Mr. Speaker :—I do not know: I will find out. I do not know anything about it. I will find out and let you know.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— రైతుయాత్ర వచ్చింది. రైతుకూలీలు వచ్చారు. వారు ఇదివరకు ముఖ్యమంత్రిగారి పర్మిషన్ తీసుకొన్నారటగదా. అందువల్ల ఎప్పుడు వాళ్లువస్తారు. అది ముఖ్యమంత్రిగారికి తెలుసునా, ఏ తారీకున?

Sri K.Brahmananda Reddy :–I am not concerned. As I said,I told Mr. C. V. K. Rao that if some friends want to represent something or meet me, I am prepared.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ రెప్రజెంటేటివ్స్ ఎవరైనా మిమ్ములను మీట్ అవుతారని చెప్పారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : —చెప్పారండి. మార్కిస్టు ఎం.ఎల్.ఏస్. కొంత మంది చెప్పారు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :— లారీలలో వారిని ఎం. ఎల్. ఏ. క్వార్టర్సుకు తీసుకురావడం జరిగింది. కాని 7వ తేదీన మాత్రము అసెంబ్లీ చలో అని మేము ప్రొసెషన్ తీయడానికి మేము పర్మిషన్ అడిగినప్పుడు వారు రెండు రూట్స్‌లో పర్మిషన్ ఇచ్చారు. కాని లారీస్‌ను, వెహికల్స్‌ను అన్నిటిని కూడా వాళ్లు ప్రొహిబిట్ చేసినారండి, పర్మిషను ఇవ్వలేదండి. దానికి కారణం ఏమిటి? ఇప్పుడు కేవలం ఇంటిగ్రేషను అనే పేరుతో, రైతులు అనే పేరుతో ప్రొసెషను లాగా

మనుష్యులు వచ్చినట్లయితే వాళ్లకు పర్మిషను ఇవ్వడం ఏమిటి, ఆవిధంగా సెపరే-టిస్ట్సుకు పర్మిషను ఇవ్వకపోవడం ఏమిటి. ఈ డిస్క్రిమినేషనరీ పాలసీ ఏమిటి?

Sri C. V. K. Rao :—It is all right. He is raising a question on a question that I have put.

శ్రీ ఆర్. ధూమరావు (థోరన్) :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు కేవలము పరిపాలనా రిపోర్టుగా ఉన్నది గాని, సోషలిస్టు సమాజ స్థాపనకు ఏలాంటి ప్రయత్నం చేసినట్లు దానిలో లేదు. అందుకని నేను ఈ బడ్జెటును వ్యతిరేకిస్తున్నాను. అధ్యక్షా, మొదటి పేజీలోనే ఆర్థిక మంత్రిగారుచెప్పింది ఏమిటంటే కోస్తాప్రాంతాలలో తుపానువల్ల ఏర్పడిన భీభత్సముగురించిచెప్పారు. కాని నిజామాబాదు జిల్లాలలో ఏకైక ప్రాజెక్టు అయిన నిజాముసాగర్ ప్రాజెక్టు క్రింద కనీసం ఒక లక్ష ఎకరాలు వరికి మెడతెగులు పట్టి మొత్తము పంట నాశనమైన విషయము ప్రభుత్వానికి తెలుసును. ఆ తెగులు రాకముందే సూచనగా అక్కడి రైతులు ప్రభుత్వదృష్టికి ఒక మెమొరాండము పంపినారు. దీన్నిగురించి వెంటనే చర్య తీసుకోవాలి, లేకపోతే పంట చెడిపోయే అవకాశము ఉన్నదని తెలియజేసుకొన్నారు. కాని ప్రభుత్వము దానిని గురించి కొంచెము పట్టించుకోలేదు. అదీగాక అక్కడ పూర్తిగా పైరులు కోతకు వచ్చే టైములో స్ప్రేయర్సు, మందులు అవి పంపి పంటను కాపాడమని అక్కడ

ఆర్డర్సు ఇష్యూ చేసినారు. అది కూడా ప్రభుత్వము జరిపించలేకపోయింది. దానివలన, ఇప్పుడు అక్కడ ఈ లక్ష ఎకరాలలో 90 పర్సెంటు వరి పంట పూర్తి నాశనమై పోయింది. అది మీ అందరికి తెలిసినదే. నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద 90 పర్సెంటు చిన్న రైతులు ఉన్నారు. 3,4 ఎకరాలకంటే ఎక్కువగా ఉన్న రైతులు ఎక్కువగా లేరు. ఈరకంగా ఆ 90 పర్సెంటు రైతులు ఈవేళ కూటికి లేకుండా అవస్థపడుతూ ఉంటె, ఇటువంటి ముఖ్యమైన విషయాన్ని, తెలంగాణాలో ఏకైక ప్రాజెక్టుగా ఉన్నటువంటి దానిక్రింద ఉన్న ఇబ్బందిని ప్రభుత్వము గమనించకుండా దానిని పూర్తిగా నిర్లక్ష్యంచేసి ఈ విధంగా తెలంగాణా ప్రాంతానికి ఈ నాయకులు ఎటువంటి న్యాయము చేకూరుస్తున్నదనే విషయము అందరు ఆలోచించవలసిన ఆవసరం ఉన్నది. ఇప్పుడు అక్కడ కనీసం సంవత్సరం వాళ్లకు పోట్టకు లేదు కదా, పనులుకూడా లేవు. కూలి కూడా లేదు. పనులు లేనప్పుడు, కూలి దొరకదు. అటువంటప్పుడు అక్కడ కనీసం స్పెషల్ రిలీఫ్ మెషర్సు టేకప్ చేయవలసిన అవసరం ఉన్నది. అంతేకాదు, అక్కడ మంచి వెరైటీ విత్తనాలను ఆ ప్రాజెక్టు క్రింద సప్లయి చేయవలసిన అవసరం ఉన్నది. ఈవిధంగా వాళ్లను నిర్లక్ష్యముచేసి తెలంగాణా ప్రాంతానికి అన్యాయం చేయడం చాలా శోచనీయము. అటువంటి చర్యలవల్లనే ఇప్పుడు తెలంగాణా ప్రజలు అంతా చాలా బాధతో మాకు అన్యాయం జరిగింది అనే దృష్టితోపోయిన సంవత్సరము నుంచి తెలంగాణా కావాలని కోరుకొంటున్నారు. తెలంగాణాకు న్యాయం చేస్తామని ప్రభుత్వము చెప్పేటటువంటి సమాధానాలు ఎట్లా ఉన్నాయంటే, చెప్పడంలో న్యాయం చేస్తామనడము, చూపించడంలో అదే పాత పద్ధతులతోటి ఈ ప్రజలను మోసము చేయడము జరుగుతున్నది. ఇది ఎంత కాలము నడిపిస్తారో అదికూడా ప్రజలు చూచుకొంటారు. ఇక రోడ్సు విషయంలో ఉదాహరణకు చెప్పుతున్నాను. వెంటమావందు అని ఒక రోడ్డు ఉన్నది. అది 1953 లో శ్యాంక్షన్ అయింది. మట్టి పని అయింది, కంకర కలెక్షన్ కూడా అయింది. కాని ఇంతవరకు దానిని కంప్లీట్ చేయలేదు. ఇప్పుడు మట్టికాదు. కంకర కాదు, అసలు రోడ్డు రూపం కూడా లేకుండా పోయింది. 15 సంవత్సరాలనుంచి దానిని ఆ పరిస్థితిలోనే ఉంచారు అంటె ఈ ప్రభుత్వాన్ని ఏవిధంగా వర్ణించాలో నాకు అర్థంకాకుండా ఉన్నది. అక్కడ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఏరియా లోపల దాని దగ్గర ఆ జోన్‌లో షుగర్ సప్లయి చేయడానికి ఒక ముఖ్యమైన మార్గము ఉన్నది. అక్కడ ఒక రివర్‌కు ఒక కాజ్‌వే ఉన్నది. అది పడిపోయి ఆరు సంవత్సరాలు అయింది, ఒకటికాకపోతే ఒకటి, ఎస్టిమేట్స్ మార్చడం. కాజ్‌వేనా లేక బ్రిడ్జా, లేక ఇంకొకటా అని ఈవిధంగా మార్పులు చేయడం జరుగుతున్నది గాని అక్కడ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని అక్కడ ఆ కాజ్‌వేను తయారు చేయడానికి ప్రభుత్వము ఇంతవరకు ఆలోచించడం లేదు. మరి ఈవేళ పరిస్థితి ఎట్లా ఉన్నదంటె. ఈవేళ మినిస్టర్లు ఎవరైనా వచ్చినారంటె, ఆరోడ్లు ఎట్లా ఉన్నాయంటె, ఎవరైనా కార్లుగాని జీపుగాని తీసుకొని ఆ మార్గంలో వెళ్ళినారంటే సక్రమంగా మాత్రము ఇంటికి తిరిగి రాలేనటువంటి పరిస్థితులు అక్కడ ఉన్నాయి. దాని మీద ఎటువంటి చర్యతీసుకొంటున్నారంటె, 17 మాసాలు తరువాత రిప్లయి వస్తున్నది. మరి ఆ ప్రజలను ఏ దృష్టితో చూస్తున్నారో అర్థం చేసుకోండి. శాసన సభ్యునిగా ఒక రిపోర్టుచేస్తే, దానికి 17 మాసాల తరువాత రిప్లయి ఇచ్చినారంటె వీరు మంత్రులా

ప్రజా శ్రేయస్సు కోరేవారేనా అనేది మీరందరు ఆలోచించవలసియున్నది. ఈరకంగా ప్రజలను ఏ ప్రాంతములో ఆ ప్రాంతీయ దృష్టితో వీళ్లు పరిపాలన సాగిస్తున్నారు. ఇంకొక విషయము, నాగర్జునసాగర్ లెఫ్టకెనాల్ గురించి 2 మాసాల క్రితం ఎస్టిమేట్స్ కమిటీ తరఫున నేను కూడా అక్కడికి వెళ్ళి చూడడం జరిగింది. ఇంకా ఇతరులు కూడా ఉన్నారు. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ పనులను రైట్ కెనాల్ పనికి పోల్చినప్పుడు ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతానికి, తెలంగాణా ప్రజలకు రైతులకు అన్యాయం చేయాలనే దృష్టితో అక్కడ అర్తు వర్కు మరియు కల్‌వర్టు రిపీట్‌మెంటు జరిగినాయి గాని న్యాయంగా మాత్రం పని చేయలేదు. నేను అక్కడ ఇంజనీర్లును అడిగినాను, ఇదేమిటి, సంవత్సరముకూడా కాలేదు, అప్పుడే కల్‌వర్ట్సు రిపీట్‌మెంట్సుపోతున్నాయి. అర్తు వర్కు అంతాకూడా కట్ అయిపోతున్నది. మీరేమి పనిచేసినారు అంటె, ఆయన ఏమి చెప్పుతున్నాడంటె అంత పెద్ద స్లూయిసె 3 వేలు, 8 వేలు ఎకరాలకు పారుదల చేసేటటువంటిది ఎవరో పశువులు తోలే పిల్లవాళ్లు రాళ్లతో కొడితే పోయిందట ఆ విధంగా అక్కడ ఇంజనీర్లు చెప్పుతారు. నా వెంట ఉన్న ఆంధ్రమిత్రులు కూడ ఇది చూసి ఆశ్చర్యపడ్డారు. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరిగిందని వారు అంగీకరించారు. ఈ ప్రభుత్వం, మంత్రులు, ఆంధ్ర పాలకులు తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారని వారు ఒప్పుకొన్నారు. నాగార్జునసాగర్ లెఫ్ట్‌కెనాల్ క్రింద జరుగుతున్న అన్యాయం గురించి ఎంక్వయిరీ చేయించాలి. అలా ఎంక్వయిరీ చేయించకపోతే ఆంధ్ర ఉద్యోగులు తెలంగాణా ప్రజలపైన దుర్మార్గం చేస్తున్నట్లు మరొకసారి రుజువు అవుతుంది. పంచాయితీరాజ్ ఏర్పాటుకాకమునుపు తాలూకాకు ఒక ఎక్స్టెన్షన్ ఆఫీసరు ఉండేవారు. పంచాయితీరాజ్ ఏర్పడిన తర్వాత తాలూకాకు నలుగురు, ఐదుగురు ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ వచ్చారు. ప్రతిగ్రామానికి ఒక వి.ఎల్.డబ్ల్యు. ఉన్నారు. తాలూకాకు ఒక ఆఫీసర్ ఉన్నప్పుడు సక్రమంగా పనిజరిగేది. విత్తనాలు, ఎరువులు, క్రిమికీటక నాశనానికి మందులు రైతులకు సక్రమంగా దొరికేవి. ఇపుడు తెగుళ్లు విపరీతము అయినవి. క్రిందినుండి పై ఆఫీసర్‌వరకు ఎవరూ పట్టించుకోవటంలేదు. వారు జాగిర్దార్ మాదిరి పనులు చేయకుండా ఇంటిలో కూర్చుంటున్నారు. క్రిందివారు ఏమి చేస్తున్నారో పైవారు పట్టించుకోరు. ఇటు నాయకులతో, అటు ఉద్యోగస్థులతో ప్రజలు ఎన్నో కష్టాలకు లోనవుతున్నారు. గ్రామాలలో లార్జ్‌స్కేల్ సొసైటీలు ఉన్నవి. ఒక గ్రామంవారు డబ్బుకట్టి ఇంకో గ్రామంవారు డబ్బు కట్టకపోతే మొత్తం సొసైటీ రద్దుఅవుతున్నది వారికి సమయానికి డబ్బు రావటం లేదు. కాబట్టి యీ సొసైటీని విడదీసి గ్రామ గ్రామానికి ఒక సొసైటీ ఏర్పాటు చేయాలి. ఎరువుల పంపకం సొసైటీలకు ఇచ్చారు. పెయిడ్ సెక్రటరీలు ఉన్నచోట ఎరువులమీద వచ్చే కమీషన్ ఆ సొసైటీకి జమ అవుతుంది. ఆనరరీ సెక్రటరీస్ ఉన్నచోట ఆ కమీషన్ ఆ వ్యక్తికే జమ అవుతున్నది. దానివల్ల ఆనరరీ సెక్రటరీకి ఆదాయం ఇచ్చినట్లు అవుతున్నది. దీనిమీద ప్రభుత్వం చర్య తీసుకోవాలి పాఠశాలలు అన్ని గ్రామాలలో లేవు. అన్నిచోట్ల లేవు. ఒక పాఠశాలలో మూడు,నాలుగు తరగతులు ఉంటే-ఒక ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్నాడు. ప్రాథమిక విద్యకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోతే దేశానికి చాలా నష్టమని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతానికి అన్నిరకాల అన్యాయం చేస్తున్నారు. మీరు

మీరు తెలంగాణాను బాగుచేయలేరు. తెలంగాణా బాగుపడాలంటే, దానిని సెపరేట్ చేయటము ఒకటే మార్గం. ఈ మూవ్‌మెంట్‌కు వెనక ప్రజలు లేరని చెబుతున్నారు. అది రుజువు చెయటానికి ప్రజాభిప్రాయం సేకరించాలనే కోరుతున్నాను. ప్రజాస్వామ్యంలో మీకు విశ్వాసం ఉంటే ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. అపుడు ఖచ్చితంగా తెలంగాణా వేరు అవుతుంది. తెలంగాణావారు దానిని తప్పకుండా సాధించగలుగుతారు అని చెబుతూ విరమిస్తున్నాను.

Sri P.V.G. Raju (Bhimunipatnam):—Sir, I would like to say a few words. I think the Chief Minister will agree with me when I say thigs are not very well in Hyderabad. As a matter of fact, Members of the House may remember that he is a law student. Therefore, I will quote from the authority of Law. In the Privi Council Lord Cotton said: "Power corrupts and absolute power corrupts absolutely". Therefore, that is my criticism on the Government of Andhra Pradesh. We could have Preventive Detention Act. But I am afraid, it is all a matter of power and corruption and therefore, with due respect, I would like the Chief Minister to answer what he says to Lord Cotton.

I would like to say something about the Andhra Pradesh Budget. I may be permitted to place on the Floor of this House what Maharastra Government is doing for in promoting the lot of the Common man Government has a scheme for agricultural labourers. It is called the 'PAGE' scheme. I got the scheme in my hand. I cannot send it to the Minister because, as you all know, I am in the Opposition. I think, Sir the Ministers do not want to have anything from the opposition however sensible it is. I think, the Government of Maharashtra has implemented that scheme. The Maharashtra Scheme is known as "PAGE" Scheme. I would like the Governmet of Andhra Pradesh to circulate it to all the Members. With your permission I will send the scheme and I place it on the Table of the House. The Government of Andhra Pradesh has to review the formulation of the 4th Five Year Plan. As you all know, in America irrigation is very well developed. As a matter of fact, the basis of development of agriculture in America is different from what we do in Andhra Pradesh. In Andhra Pradesh there is a tendency to have open canals, In America they do not favour the development of open canals. They use the natural Streams and canals by God's Will. What we could do is, we could have a pumping scheme and utieise the Buckingham Canal. Buckingham Canal is only in use for 2 months a year, i.e., in the months of April and May, because Public Works Department says that the Buckingham Canal should be repaired annually. But I would suggest that we lay pipe line on the basis of Buckingham Canal all the way upto Samalkot. When in goes towards the South East and goes towards Kakinada, from Samalkot we keep pump by way of iron pipes upto the Eastern Ghats and then let into all the rivers that flow from the Eastern Ghats upto the Bay of Bengal and there by the gravity of water there will be more flow into the sea. As a matter of fact, in all these matt
the Chief Minister some time back suggesting
in Japan and requesting to implement them i
enquiry about the cost of transport of water. I can

if the House is interested. 5-ton van will carry 1,100 gallons and 10-ton van will carry 2,200 gallons of water, i.e., for one longallons of water. That is the basis of calculation. The transport cost varies between 70 Paise to 90 Paise per mile. This is the basis for the transport of water, Therefore, if we should transport 40 lakh gallons of water per acre, it-will come to Rs. 70 or Rs. 90 per mile depending on the type of transport one uses. Therefore, I feel that the basis of agricultural development in Andhra Pradesh can be well improved by the Government by whatwe call the petrol pumps, water pumps and water can be carried upto 75 or 100 miles in each district. There is the possibility of having bore wells and use underground water. They are already doing this in Maharashtra and the seapage water is well utilised. I am afraid in Andhra Pradesh we are still backward in that out look-I would not convert the word 'backward' to 'conservative'. I feel in Andhra Pradesh we are more conservative than we should be. We should avoid that attitude, and it is only then we are progress forwards. As a matter of fact, the Maharashtra basis of development of co-operation, and labour schemes should be implemented in Andhra Pradesh. With the permission of the Speaker I will send the Maharashtra Scheme to you Sir. I would like you to go through it and also supply it to all the Members. I hope the Minister himself who is interested will see it. I woul like to ask you to read it Let them not think that I wrote it. I did not write it. it is issued by the Government of Maharashtra. I would like you all to study it carefully while taking their own time. The Ministers of Co-operation and Labour when they answer us in the Rebate some next month, can also anwer the matter.

Thank you for giving me this opportunity.

శ్రీ సి. హెచ్. హనుమయ్య (గుంటూరు-2):—అధ్యక్షా, ఈ నాడు చర్చ జరిగేటటువంటి బడ్జెట్‌ను ఆర్థికశాఖా మాత్యులు కాలానుగుణ్యంగా ఈ నాటి దేశ పరిస్థితులనుబట్టి క్రొత్తగా ఏమి టాక్సెస్ వేయకుండా ప్రజంట్ చేయడం జరిగింది. ఇది చాల సంతోషం కొద్ది రోజుల క్రిందట సర్కార్ జల్లాలో తుఫాన్‌వల్ల విపరీతమైన నష్టాలుపడ్డారు. అది అందరికి తెలిసినటువంటి విషయమే. ఇక్కడ తెలంగాణాలో కూడ అనేక రకాలైన నష్టాలు సంభవించినాయి. ఇటువంటి పరిస్థితులలో ప్రజల నెత్తిన మరల టాక్సెస్ అదనంగా వేసినట్లు ఉంటే ప్రజలు విపరీతమైన బాధకు గురి కావలసి వస్తుందని వరైనటువంటి సముచితమైన నిర్ణయం తీసుకొన్నందుకు ఆర్థిక శాఖామాత్యులను, గవర్నమెంటును అభినందించక తప్పదు. బడ్జెట్ సరిగాలేదని చెప్పే మిత్రులు చాలామంది ఉన్నారు. క్రొత్తగా టాక్స్ ఏమి వేయలేదు. ఏమి తీసివేయలేదు. ఇదేదో కార్బన్ కాపి లాగా యిదివరకు ఉన్న బడ్జెట్‌ను కాపి చేసుకొని ఈ బడ్జెట్‌ను యిక్కడ ప్రజంట్ చేసినట్లుగా కొంతమంది మిత్రులు అపోజిషన్ నుండి చెప్పడం జరుగుతున్నది. సహజంగా వారు ఆంతమాత్రం చెప్పక తప్పదు. తెలంగాణకు ప్రాంతీయ కమిటి అని యున్నది. రాయలసీమ కూడ వెనకబడియున్నది. కాబట్టి ఆ ప్రాంతాని అభివృద్ధి చెందే దానికోసం రాయలసీమ అభివృద్ధి బోర్డ్ అని వేయడం జరిగింది. చాల సంతోషం. ఈ బోర్డులు ఎక్కువ శ్రద్ధతో పనిచేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేస్తాయని మనమందరం ఆశిద్దాము ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని కూడ మనమందరం ఆశిద్దాము. సర్కార్ జిల్లాలు అని చెప్పకొనే ప్రాంతాలలోకూడ

చాల వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయి అయితే వాటికికూడ ఒక అభివృద్ధి బోర్డు వేయమని నేను చెప్పదలచుకోలేదు. అన్ని ప్రాంతాలకు బోర్డులుపెట్టి లేనిపోని పరిస్థితులు క్రియేట్ చేసే దానికన్న ఆ ప్రాంతంలో బ్యాక్‌వర్డుగా ఉండి ఏ మాత్రం అభివృద్ధి చెందనటువంటి ప్రాంతాలకు అక్కడ ఉండే డిస్ట్రిక్ట్ కలెక్టర్స్ ద్వారా ప్రణాళికలు తయారుచేయించి వాటిని ఎక్కువగా అభివృద్ధి చేయించేదానికోసం సెంట్రల్ గవర్నమెంటునుంచి ఫండ్స్ సంపాదించి ఎక్కువగా యిచ్చినట్లు ఉంటే చాలా బాగా ఉంటుందని మనవి చేసుకుంటున్నాను ఆ ప్రాంతాలన్నీ చాల అభివృద్ధి చెంది ఉన్నాయని జనరల్ ఒపీనియన్ యున్నది. కాని గుంటూరుకు నాలుగు మూడు మైళ్ల దూరంలో ఉన్నటువంటి కొన్ని విలేజెస్‌కు ఈ నాటికికూడ మెటల్‌రోడ్స్ లేనటువంటి పరిస్థితి యున్నది. గుంటూరు పట్టణానికి 4, 5 మైళ్ల దూరంలో గ్రామాలకు ఈ నాటికి కూడ ఎలక్ట్రిసిటి లేనటువంటివి చాల ఉన్నాయి. హాస్పిటల్స్ లేనటువంటి గ్రామాలు చాల ఉన్నాయి. అటువంటి ప్రాంతాలను అభివృద్ధి చెందించే దానికోసం కావలసిన కార్యక్రమాలన్నిటిని చేపట్టాలని తమద్వారా ఆర్థికశాఖామాత్యులకు మనవిచేసుకుంటున్నాను. మునిసిపాలిటీస్ ఉన్నాయి. వెహికల్‌టాక్స్‌కు పూర్వం ఎప్పుడో 1934 లో నిర్ణయించినటువంటి దానికి అదనంగా 26, 27 లక్షల రూపాయలు ఈ బడ్జెట్‌లో మునిసిపాలిటీస్‌కు ఏర్పాటు చేశారు. చాల తక్కువ చేశారు. ఎంతో కొంత బడ్జెట్‌లో మునిసిపాలిటీస్‌కు చూపించారు. కనీసం గవర్నమెంటు దృష్టికి వచ్చినందుకు సంతోషపడుతున్నాను. కాని యిదివరకు ఉన్నదానికి యిప్పుడు ఉన్నదానికి పోల్చుకున్నట్లుగా ఉంటే మొట్టమొదట మాకు ఫిక్స్ చేసేటప్పుడు బస్‌లో ఒక మనిషి కూర్చొనే సీట్‌కు మూడు మాసములకు 10 రూపాయలు టాక్స్ ఉండేది. ఈ నాడు 110 రూపాయలు టాక్స్ వసూలు చేస్తున్నారు. ఆ నాడు మాకు 34 లో మాకు ఫిక్స్ చేసేటప్పుడు గుంటూరు జిల్లాలో 25 బస్సులు ఉన్నాయి: లారీలు అసలు లేనేలేవు. ఈ నాడు గుంటూరు జిల్లాలో మూడువేల బస్సులు ఉన్నాయి. గుంటూరు పట్టణంలో 500 బస్సులు తిరుగుతూ ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులలో టాక్స్ 10 రెట్లు పెరిగింది. వెహికల్స్ 100 రెట్లు పెరిగినాయేమో చెప్పడానికి వీలు లేకుండా యున్నది. ఇటువంటి పరిస్థితులలో ఏదో 26 లక్షల రూపాయలు యిచ్చి మునిసిపాలిటీలను సంతృప్తి పరచాలని ప్రయత్నం చేసేదానికన్న నిజంగా ఎంత రావాలి అనే దానిని గురించి మీరు పరిశీలించినట్లుగా ఉంటే మునిసిపాలిటీస్‌కు యింకా ఎక్కువగా మీ సహకారాన్ని యివ్వవలసిన అవసరం ఉన్నదని ఈ సందర్భంలో తమకు మనవి చేస్తున్నాను. మునిసిపాలిటీస్‌కు ఈనాడు విద్యాశాఖకు సంబంధించిన ఎరియర్స్ గవర్నమెంటు కమిట్‌మెంట్ ఉన్న ఎరియర్స్ ఆర్థికశాఖామాత్యులు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిష్టర్‌గారు, విద్యాశాఖ మంత్రిగారు ముగ్గురిని ఒక కమిటీగా మీట్ చేయించడం జరిగింది. వారు డిస్కస్ చేశారు. మీరు సరైన అక్కౌంట్స్ పంపించేట్లుగా ఉంటే మేము వాటిని పే చేస్తాము అని చెప్పారు. తెలంగాణా ప్రాంతంలో మునిసిపాలిటీలకు సంబంధించిన స్కూల్స్ ఏమీ లేవు. ఆంధ్ర 11 జిల్లాలలో మాత్రం ఉన్నాయి. వాటికి రెండు కోట్ల రూపాయలు ఈ నాటికి ఎరియర్స్‌గా యివ్వవలసియున్నది. రెండుకోట్లు ఎరియర్స్‌గా ఉంటే మునిసిపాలిటీల పరిస్థితులు పరిశీలించినట్లుగా ఉంటే మాకు వచ్చే టాక్సెస్ మాకు జీతాలకు చాలనటువంటి పరిస్థితులు ఉన్నాయి. అందువల్ల

మునిసిపాలిటీస్‌ను సరైన మార్గంలో నడిపించాలంటే గవర్నమెంటు, క్రొత్తగా యిచ్చే వాటిని కొంచెం ఆలస్యం చేసినప్పటికి యివ్వవలసిన వాటిని మాత్రం యిమిడియేట్‌గా యివ్వాలి. అలా యివ్వకపోయినట్లుగా ఉంటే, నిర్లక్ష్యం చేసినట్లుగా ఉంటే మీ అందరికి తెలుసు. ఏ చెడ్డ బైలుదేరినా, ఏది బైలుదేరినా పట్టణ ప్రాంతాలలోనే. ఏది బయలు దేరినప్పటికి, అది మంచి అయినప్పటికి, చెడు అయినప్పటికి, ఏది బయలు దేరినప్పటికి. పట్టణ ప్రాంతాలనుంచే బయలు దేరుతుంది. అందువలన, పట్టణ ప్రాంతాలను నెగ్లెక్టు చేయడం ఎంత మాత్రం మంచిది కాదని నేను మీద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. పట్టణ ప్రాంతాల అవసరాలను దృష్టిలోకి తీసుకొని ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

ఇంక, బడ్జెట్‌లో అన్-ఎంప్లాయ్‌మెంటు పెరుగుతున్నట్లుగా చూపించారు. మన రాష్ట్రంలోనేగాక, దేశమంతటా అన్-ఎంప్లాయ్‌మెంట్ తీవ్రరూపం దాల్చే విధంగా కనబడుతున్నది. అయితే, దీనిని తొలగించడానికి గవర్నమెంటు వైపు నుండి ఏమైనా ఆలోచన సాగుతున్నదా ? అని అంటే, ఆలోచిస్తున్నామన్నారు. ఈ ఆలోచన ఏ విధంగా జరుగుతున్నది ?— ఏ అయిదువందల రూపాయిల ఆదాయం వచ్చే టెంపుల్‌కు ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనో, లేక విలేజ్ లెవెల్ వర్కర్సు అనో, పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సు అనో, జిల్లాకు 29, 30 సమితులు వుంటే, వాటిలో వీరందరినీ ఎబ్జార్బ్ చేయవచ్చునన్నట్లుగా చెబుతున్నారు. కాని, ఒక్కొక్క సంవత్సరానికి లక్షలాది మంది మన గ్రాడ్యుయేట్స్‌ను మనం తయారుజేసి వదిలి పెడుతున్నాం. వారిని ఇండస్ట్రియల్ సైడ్‌కి, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లోకి తీసుకు రావడానికి మనం ప్రయత్నించాలి. ఏ దేశంలో అయినప్పటికి, యిది అత్యంత ముఖ్యమైన విషయంగా భావించడం జరుగుతోంది. ఇండస్ట్రీస్‌లోకి వీరందరినీ వర్కర్సుగా పంపించడానికి ప్రయత్నించాలి. థర్డుఫారమ్ చదివిన దగ్గరనుండి ఆయనకు ఉద్యోగం రావాలనే ఆలోచన కలిగించకుండా, ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడానికి ప్రయత్నం చేసినట్లయితే యీ సమస్య చక్కగా పరిష్కారం అవుతుంది. అలాగే ఆర్థిక వ్యవహారాలను కూడా, యీ విషయానికి సంబంధించినంతవరకు, సక్రమం అయ్యేట్లు చూడాలి. తాలూకాకు ఒక సమితి సరిపోతుంది. ఒక్కొక్క సమితిలో అయిదు లక్షల రూపాయిలు అనవసరంగా వేస్టు చేస్తున్నారు. పని చేయకుండానే అక్కడ సిబ్బందికి పే చేస్తున్నారు. దానినంతా మిగిలిస్తే, ఒక్కొక్క జిల్లాకు పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ ఒకటి రెండు పెట్టడానికి అవకాశముంటుంది. ఒక్కొక్క ఇండస్ట్రీలో రెండువేలు, మూడువేల మంది నిరుద్యోగులను ఎబ్జార్బ్ చేసుకోవడానికి వీలవుతుంది. ఆ రకంగా, మన ఎకానమీని కూడా సరిజేసుకోవడానికి వీలవుతుంది. దీనికి సంబంధించి ఒక వింగ్‌ను గవర్నమెంటులో ఏర్పాటు చేయాలని నేను సూచిస్తున్నాను. ఆర్థిక మంత్రిగారు యీ సూచనలను దృష్టిలోకి తీసుకుంటారని, అందుకు సంబంధించిన చర్యలు తప్పకుండా తీసుకుంటారని ఆశిస్తూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు హృదయపూర్వక నమస్కారాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాజ రామనాధం (ముదినేపల్లి) :—అధ్యక్షా, ఈ బడ్జెట్ రాష్ట్రంలోని, దేశంలోని ఆర్థిక పరిణామాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్లుగా చెబుతున్నప్పటికి, యిందులో కొత్తదనం ఏమీ లేదని, పాత బడ్జెట్‌ను తిరిగి అదే మాదిరిగా ప్రవేశపెట్టారని, అదే పడికట్టు రాళ్ళను వుపయోగించారని తమకు తెలుసు. రాష్ట్రంలోని దేశంలోని ఆర్థిక పరిణామాలను దృష్టిలో వుంచుకుని యిది గనుక రూపొందించి వున్నట్లయితే, యీ బడ్జెట్ యీ విధంగా వుండి వుండేది కాదు. ప్రకృతి వ్యతిరేకత; వాతావరణ అననుకూల పరిస్థితులు: ఈ ప్రతికూల పరిస్థితులలో రైతుల ఆర్థిక పరిస్థితి ఏ విధంగా దెబ్బతిన్నది చెబుతున్నా, యీ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో వుంచుకుని వారు అందుకుగాను చేసింది ఏమిటో ఏ మాత్రం కనిపించడం లేదు. నిజానికి సర్కారు ప్రాంతంలో వారు ఒకటి కాదు, మూడు తుఫానులను ఎదుర్కొని, అష్టకష్టాలకు గురైన సంగతి మీకు తెలుసు. వారిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వంవారు ఏమి చేశారో ఆ ఒక్క విషయం ఆర్థిక శాఖా మంత్రిగారు చెబితే బాగుంటుంది. ఈ సైక్లోన్ రిలీఫ్‌గా వారు యిచ్చామని చెబుతున్న దానిని మనం లెక్కలోకి తీసుకుని చూస్తే — అది కూడా రాజకీయాలను, జిల్లాలను దృష్టిలో పెట్టుకుని చేసినట్లుగా కనబడుతుంది; కాని, సర్వసమానంగా చేసినట్లుగా మాత్రం కనిపించడం లేదు. ఈ సందర్భంలో తప్పకుండా ఒక విషయం చెప్పాలి. ప్రతి సైక్లోన్‌లోనూ కృష్ణా జిల్లా విపరీతంగా దెబ్బతినడం జరిగింది. ఎంతో నష్టపడడం జరిగింది. కాని, వారికి యిచ్చింది మాత్రం చాలా తక్కువ మా కలెక్టరుగారు ఫిగర్సు యిచ్చారు. కృష్ణా జిల్లాలో మే నెలలోనేగాక, అక్టోబరు, నవంబరు, డిశంబర్ యీ మూడు నెలలో కూడా అపారమైన నష్టం జరిగింది. ఈ మూడు నెలలకు కలిపి దాదాపు యాభై కోట్ల రూపాయిల నష్టం సంభవించినదని వారు అంచనాలు పంపడం కూడా జరిగింది. మన ప్రభుత్వం వారు మాత్రం ఒక్క నవంబర్ నెలలో జరిగిన నష్టాన్ని దృష్టిలో వుంచుకునే రిలీఫ్ యిచ్చినట్లుగా కనబడుతున్నది. కాని, నెల్లూరు జిల్లా విషయంలో మాత్రం అక్టోబర్‌లో జరిగిన నష్టాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని, రిలీఫ్ యివ్వడం జరిగింది. కృష్ణా జిల్లా విషయంలో మాత్రం అక్టోబర్, నవంబర్, డిశంబర్ యీ మూడు నెలలలో జరిగిన నష్టాన్ని పరిగణనలోకి తీసుకోకుండా రిలీఫ్ యివ్వడం చాలా అన్యాయమని, కృష్ణా జిల్లాలో యివాళ తీసుకున్న పనులు పూర్తి కావాలంటే యింకా చాలా డబ్బు కావలసి వుంటుందని, ప్రభుత్వంవద్ద నుండి సహాయం రావడం లేదని కలెక్టర్ చెప్పడం జరుగుతున్నదని మీద్వారా ప్రభుత్వానికి మనవిజేస్తున్నాను. యాభైకోట్ల నష్టం జరిగిన కృష్ణా జిల్లాకు 227 లక్షలు; ఈస్ట్ గోదావరికి_671 లక్షలు; వెస్ట్ గోదావరికి_136 లక్షలు ఇచ్చారు. ఈ లెక్కలను దృష్టిలోకి తీసుకుంటే, కృష్ణా జిల్లాకు పూర్తిగా అన్యాయం జరిగిందని చెప్పక తప్పదు. ఈ విషయాన్ని దృష్టిలోకి తీసుకుని, ప్రభుత్వంవారు కృష్ణా జిల్లాకు యింకా తగు సహాయం కల్పిస్తారని ఆశిస్తున్నాను. ఈ తుఫానుల వలన రైతులకు చాలా ఘోరమైన నష్టం జరిగింది. ప్రతి ఎకరానికి నాలుగైదువందలు ఖర్చు పెట్టిన తరువాత, తీరాపంట చేతికి వచ్చే తరుణంలో యీ తుఫానులు రావడం వలన వారు విపరీతంగా నష్టపోవడం జరిగిందనే విషయం ప్రభుత్వానికితెలిసిందేకాని, మన.

ప్రభుత్వం దానికిగాను ఏమి చేస్తున్నది ? అని నేను అడుగుతున్నాను. కృష్ణా జిల్లాలో పంట పూర్తిగా నష్టమైపోయినది. కాని, రెమిషన్ విషయం వచ్చేటప్పటికి, ప్రభుత్వం ఆ జిల్లాను రెండు జోన్సుగాను విభజించడం, జోన్-1 లో యాభై వేల ఎకరాలకు మాత్రమే పరిమితం చేయమని ప్రభుత్వం డైరెక్షన్ యివ్వడం చాలా అన్యాయమైన విషయం. నష్టః జరిగినప్పుడు, అది ఎన్ని లక్షల ఎకరాలు అయినప్పటికి, పూర్తిగా రెమిషన్ యివ్వవలసిన ఆవసరం వున్నది. అంతేగాని, దానిని యాభై వేల ఎకరాలకు పరిమితం చేయమని కలెక్టరుకు డైరెక్షన్ యివ్వడం, పరిస్థితిని అర్థం చేసుకోక పోవడం, తాము యిచ్చే రిలీఫ్ కొంత మందికే పరిమితం చేద్దామనుకోడం చాలా అన్యాయమైన విషయం. కలెక్టరుగారి రిపోర్టు ప్రకారం—కృష్ణా జిల్లాలో గుడివాడ, కైకలూరు, బందరు, దివి తాలూకాలు జోన్-1 లో వుండవలసినవి; కాని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారంగా యాభై వేల ఎకరాలకు మాత్రమే రెమిషన్ యివ్వడం పరిమితం చేయమనడంవలన కొద్ది ఏరియా మాత్రమే—కొల్లేరుకు ఆనుకుని వున్న పరిసర ప్రాంతాలను చేర్చడం, మిగతా మురుగు కాల్వలవలన ఎఫెక్టు అయ్యేభూములు, ముంపుకు గురి అయిన భూములు, అంచనా తయారుజేసి—నాలుగు అణాల లోపల వుంటే రెమిషన్ యివ్వమని పూర్తిగా, నాలుగు ఆరు అణాల మధ్య వుంటే సగం రెమిషన్ యివ్వమని ప్రభుత్వం తాఖీదులు పంపించడం చాలా అన్యాయం. గ్రామోద్యోగులు యీ లెక్కలు తయారుజేస్తారు. ఆ లెక్కలు తయారుచేయడానికి, వారు యిచ్చే రెమిషన్‌కు మించి, మామూళ్లు యివ్వవలసిన పరిస్థితి వున్నదని అందరికీ తెలుసు. ప్రభుత్వం నష్టపడిన రైతాంగానికి వెసులుబాటు కలుగకపోగా, గ్రామోద్యోగులకు, లంచాలు యిచ్చే పరిస్థితి ఎక్కువ చేయడం మాత్రం జరిగింది తప్ప యింకేమీ చేయలేదని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కష్ణా జిల్లాలో మాత్రం మురుగు కాల్వలకు ఆనుకుని వున్న ప్రాంతాలను. ముంపుకు గురైన ప్రాంతాలను, కలెక్టరు, డెప్యూటీ కలెక్టరు యిచ్చిన అంచనాల ప్రకారంగా, యీ ప్రాంతాలన్నీ రెమిషన్ యివ్వవలసిన ఏరియాస్‌గా ప్రకటించాలని, యీ అన్ని ఏరియాస్‌ను జోన్-1 గా చేయడం సబబు అని, దీనిని గూర్చి ఆలోచించమని మరొకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా, పూర్తిగా పంట అంతా నష్టమైనదని, ప్రొడక్షన్ క్రమేణా తగ్గిపోతున్నదని, తిరిగి ఫుడ్‌జోన్స్ రద్దు చేసే సమయంలో కృష్ణా. పశ్చిమ గోదావరి జిల్లాల విషయంలో మాత్రం ఒక జోన్‌గా చేయడం వివక్షతతో కూడుకున్న నిర్ణయంతప్ప యింకొకటి కాదని మనవిజేస్తున్నాను.

రైతులు తుఫానులకు గురై అష్టకష్టాలు పడుతున్న యీ తరుణంలో ఒకవైపు ధాన్యాన్ని రాష్ట్రమంతటా స్వేచ్ఛగా అమ్ముకొనే అవకాశంలేకుండా చేసి ధాన్యానికివున్న ధరకూడా యీ విధంగా అదుపులో పెట్టడం శోచనీయం. వారిచ్చిన రెవ్యూ ఆఫ్ ది స్టేట్ ప్లాన్ అండ్ ఎకనామిక్ ట్రెండ్స్ ప్రకారం ఆహార ధాన్యాల ధరలు తగ్గిపోతున్నాయి. ఇతర వాటి ధరలు పెరుగుతున్నాయి. యిటువంటప్పుడు ఆహారధాన్యాల ధరలు నిలబెట్టే ఏర్పాట్లు చేయడానికి మారుగా ప్రభుత్వం వాటిని యింకా తగ్గించి రైతులకు నష్టంకలుగచేయడం మంచిదికాదు. ప్రభుత్వంవారు రైతుకు గిట్టుబాటయ్యే ధరలు లభ్యమయ్యేటట్లు కొన్ని చర్యలు తీసుకోవాలని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఈనాడు ఫుడ్ జోన్సును రెండుగా చేశారు. దానిని మార్చి రాష్ట్రమంతటా ఒకే

జోను చేసినట్లయితే రైతులందరికీ సమానావకాశాలుంటాయని, వివక్షత లేకుండా వుంటుందనీ, అందువల్ల ఒకే జోనుగా చేయవలసిందని కోరుతున్నాను. తరువాత, సైక్లోనులో తడిసిపోయిన ధాన్యం ఏదో ఒక రూపంలో ఖర్చయ్యేటట్లు చేయాలి. ఎగుమతులద్వారాగాని, లేక తగు సహాయంచేసి మిల్లరులుగాని, ఫుడ్ కార్పొరేషనుగాని కొనే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

బంజరు భూముల పంపిణీ విషయమున్నది. రాష్ట్రంలో వున్న బంజరు భూములలో—కృష్ణా జిల్లాలో బందరు, కైకలూరు, దివి తాలూకాలలో వున్నాయి. అక్కడ తాలూకా కమిటీలు, గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది కాని యీ పంపిణీ మాత్రం రెవిన్యూ అధికారులు—లోయరు డివిజన్ క్లార్కులు, అప్పరు డివిజన్ క్లార్కులు, రెవిన్యూ యిన్‌స్పెక్టరులు మాత్రమే చేయడం జరుగుతున్నది. కాని యీ కమిటీలను పరిగణనలోకి తీసుకొని వీరి కన్సల్టేషనుతో చేయడంలేదు. ప్రభుత్వ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. బంజరు భూముల పంపిణీలో చాలాలోట్లు జరుగుతున్నాయి. అధికారులు లంచాలు తీసుకొని వారి యిష్టం వచ్చినవారికి ఎసైన్ చేయడం జరుగుతున్నది. కమిటీలలో విభిన్నాభిప్రాయాలుగలవారు, అనేక పార్టీలకు సంబంధించిన వారూ ఉన్నారు కనుక అధికారులు, అనధికారులూ కలిసి పర్యటించి గ్రామాలకు వెళ్ళి ఆ గ్రామాలలోని పేద ప్రజలను కలుసుకొని వారికి న్యాయం కలిగేట్లు పంపిణీచేయడం బాగుంటుంది. తొందరలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే దృష్టితో చేసేటప్పుడు ఏమాత్రం అన్యాయం జరగకుండా చూడాలనీ, అవసరమైతే యింకొక నెల పొడిగించి అయినా భూములులేని పేదవారికి మాత్రమే యీ భూములు దక్కేటట్టు చూడాలని వినయపూర్వకంగా కోరుతున్నాను. బంజరు భూములు పంపిణీ చేయడంలో రైతుల భూమికీ, రోడ్డుకూ లేక భూమికీ కాలవకూ మధ్య వుండే సన్నసన్న బిట్స్అన్నీకూడా నాలుగైదు అడుగుల వెడల్పున్నా, రెండు మూడుగజాల వెడల్పున్నాకూడా మొత్తంమీద ఒక ఎకరంగా వుంటే భూమిలేని పేదవారికి పంచడం జరుగుతోంది. అది వ్యవసాయానికి వారికి పనికి రాదు. ఆ ప్రక్కనున్న రైతును నష్టపెట్టడానికి మాత్రమే పనికి వస్తుంది. కనుక అటువంటి భూములను ఆ ప్రక్కనున్న రైతుకు కలిపి మార్కెటు ధర తీసుకొని, భూములు లేనివారికి వేరేచోట్ల యిస్తే వారికి సహాయం చేసినట్లవుతుంది.

రైతులకు పాస్ బుక్స్ యివ్వడం చాలా అవసరం. దీనివల్ల కరణాలకూ, రెవిన్యూ యిన్‌స్పెక్టరులకూ, తహశీల్దారులకూ యివ్వవలసిన లంచాలు తగ్గుతాయి. వారికున్న ఆస్థి విలువలు ఎక్కడైనా చెప్పుకొని, పుదింపు పెట్టుకొని పరపతి మీద తగిన సహాయం పొందడానికి వీలుంటుంది.

పంచాయితీ ఎన్నికలు రాబోతున్నాయి. వీటిని నిష్పక్షపాతంగా జరపాలనీ, ప్రభుత్వం తనకున్న అధికారాన్ని ఉపయోగించి, ఏదో ఒక పార్టీని అధికారంలోకి రప్పించే విధంగా కాకుండా చేయాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో కొరత పెరుగుతునే వుంటుందని ప్రభుత్వంవారు చెబుతున్నారు. మొత్తం 23,707 గ్రామాలలో 1969-70 కి 5,757 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి యిచ్చారు. లోగడ కొంత డబ్బు కట్టినట్లయితే విద్యుచ్ఛక్తి యిస్తామని చెప్పే పథకం క్రింద

ఎలక్ట్రిసిటీ బోర్డుకు అనేక జిల్లాల నుంచి అనేక పథకాలు పంపడడం జరిగింది. వాటిని బోర్డువారు అమలు చేయలేమని తిరగగొట్టడం కూడ జరిగింది. 50 పర్సెంటు కంట్రిబ్యూషను యివ్వడానికి సిద్ధంగా వున్నచోట వెంటనే విద్యుచ్ఛక్తి యిప్పించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

ప్రణాళిక గురించి చెప్పేటప్పుడు పెరుగుతున్న నిరుద్యోగం గురించి వేరే చెప్పనక్కర లేదు. 69 అక్టోబరు ఆఖరుకు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజస్‌లో లైవ్ రిజిష్టరులో 215 లక్షల మంది వున్నారనీ, అది అంతక్రితం సంవత్సరం కంటే 21.5 పర్సెంటు అధికమైందని చెబుతున్నారు. The reduced investment level in the State on the State Plan, Central Plan and the lower investment in the private sector were reported to be largely responsible for fewer employment opportunities during the year 1969. మన రాష్ట్రంలో యీ ప్రణాళికల క్రింద ప్రయివేటు సెక్టారులో పరిశ్రమలు అభివృద్ధి చెందడం లేదనీ, పెట్టుబడిదారులు ముందుకు రావడం లేదనీ ప్రభుత్వం గమనించి, తగు శ్రద్ధ తీసుకొని ఎక్కువమంది ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపించే ఏర్పాటు చేయకపోతే నిరుద్యోగ సమస్యను నివారించడానికి కేవలం పంచాయతీలకూ, దేవాలయాలకూ ఎక్జిక్యూటివ్ ఆఫీసరులను వేసినంతమాత్రాన, నిరుద్యోగ సమస్యను నిర్మూలించలేమని, దీనివల్ల అభివృద్ధి ప్రణాళికలకు ఖర్చు చేయవలసిన డబ్బు దుర్వినియోగం చేయడమే అవుతుందనీ, సమస్య మాత్రం పరిష్కారం కాదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. కాబట్టి సెంట్రలు గవర్నమెంటు నుంచి యింకా ఎక్కువగా సెంట్రల్ సెక్టారులో పరిశ్రమలు పెట్టించాలని, ప్రయివేటు సెక్టారులో కూడా ఎక్కువ ప్రోత్సాహమిచ్చి ఎక్కువ పరిశ్రమలు స్థాపించే ఏర్పాటు చేసి, నిరుద్యోగ సమస్యను తగ్గించే ప్రయత్నం చేయాలని కోరుతూ యీ అవకాశమిచ్చినందుకు అధ్యక్షుల వారికి అభినందనలు తెలియజేస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి. విష్ణుమూర్తి (చింతలపూడి) :— అధ్యక్షా, ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జటును బలపరుస్తున్నాను. బడ్జటులో ఆంధ్ర ప్రాంతములో మద్య నిషేధం తీసేయడంవల్ల పదికోట్ల రూపాయలు అదనంగా వచ్చింది. దానివల్ల కొంత మెరుగైన బడ్జటుగా ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. మొత్తం 20 కోట్లు రావాలని అంచనా వేశారు. వచ్చే సంవత్సరం అయినాకూడా 20 కోట్లు వచ్చేటట్లుగా చూడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అదాయం పెంచవలసిన అవసరం వచ్చినప్పుడు ఆలోచనచేసి తప్పకుండా ఆర్థికస్థోమత పెంచవలసినదని మనవి చేస్తున్నాను. రైతులమీదగానీ, భూమిమీదగాని పన్నులు పడకుండా రైతులకు నష్టంలేని పరిస్థితిలో రాష్ట్రాదాయం పెంచడానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. కోస్తా జిల్లాలలో తుఫాను వచ్చింది. ఒకటికాదు, రెండుకాదు, మూడు కాదు నాలుగుసార్లు తుఫాను వచ్చింది. ఆ ప్రాంతమంతా విపరీతమైన నష్టానికి గురయింది. ప్రభుత్వంవారు యింకా సహాయక చర్యలు చేస్తూనే వున్నారు. కోస్తా జిల్లాలకు సంబంధించినంతవరకూ 50 తాలూకాలు — మెట్ట తాలూకాలు ఒకటిన్నర కోట్ల జనాభా కలిగినవి — రాష్ట్రంలో మూడవవంతు జనాభా కలిగినవి వున్నాయనే విషయం మరోసారి గుర్తు చేస్తున్నాను. పశ్చిమగోదావరి జిల్లాకు సంబంధించినంత

వరకూ భీమవరం, తణుకు, నర్సాపురం తాలూకాలు తప్ప ఏలూరు, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, చింతలపూడి, పోలవరం తాలూకాలు పూర్తిగా మెట్ట తాలూకాలు, వెనుకబడిన తాలూకాలు అని మనవి చేస్తున్నాను. ఆ ప్రాంతములో విద్య, విద్యుత్, రహదారి, నీటిపారుదల సౌకర్యాలు తక్కువగా ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వంద్వారా మెట్ట తాలూకాలకు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమైనవని చెప్పడానికి సంతోషిస్తున్నాను. పశ్చిమ గోదావరి మెట్ట తాలూకాలలో ఇటీవల ఐదు జూనియర్ కళాశాలలు స్థాపించుకున్నాము. ఎర్నగూడెం, చింతలపూడి, జంగారెడ్డిగూడెంలలో 50 లక్షలు ఖర్చుచేసి విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నాము. చింతలపూడిలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నాము ప్రభుత్వ సహాయంతో. 30-40 సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్న కార్యక్రమాలు గత మూడు సంవత్సరాలుగా ప్రారంభమైనవని చెప్పడానికి గర్వపడుతున్నాము. దీనికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాము. కృష్ణా, గోదావరి వరద నివారణ పథకానికి గత సంవత్సరం ఐదు కోట్ల రూపాయిలు ఖర్చు చేయడానికి ఏర్పాటు చేసుకున్నారు. అదికూడా అభినందించవలసిన విషయం. ఇరిగేషను డిపార్టుమెంటు వద్ద కావలసిన ప్లాను, ఎస్టిమేట్లు లేవని తెలుస్తున్నది. ఉదాహరణ చెప్పాలంటే తమ్మిలేరు ప్రాజెక్టుకు మార్చి 31 వ తేదీ లోపల 50 లక్షలు ఖర్చు చేయాలంటే 20-25 లక్షలు ఖర్చు అవుతుంది కాని మిగిలింది మురిగిపోవనున్నట్లు తెలుస్తున్నది. ఇది శోచనీయమైన విషయం. డిపార్టుమెంటులలో ఈ రకమైన జాప్యం లేకుండా చూడాలని మనవి చేస్తున్నాను. బంజరు భూముల పంపకం సక్రమంగా జరుగుతోంది. త్వరితంగా జరగాలనే ఆశపడుతున్నాము. హరిజన, గిరిజన వెనుకబడిన తరగతులకు ఇండ్ల స్థలాలకై కోటి రూపాయలు కేటాయించామని అన్నారు. ఇప్పుడు ఉన్న పద్ధతి ప్రకారం కోటి రూపాయలు సంవత్సరంలో ఖర్చు కాదు. మురిగిపోతుంది. ఈ పని కావాలంటే సమితిలో తీర్మానం చేయాలి. పంచాయతీలో తీర్మానం చేయాలి. జిల్లా పరిషత్తు స్టాండింగు కమిటీకి వెళ్ళాలి. తరువాత సోషల్ వెల్ఫేరు డైరక్టరుకు హైదరాబాదు రావాలి. ఈ ప్రాసెస్ అంతా జాప్యం చేయడానికే ఉపయోగపడుతోంది తప్ప మరేమీ కాదు. బంజరు భూముల పంపకానికి క్రాష్ ప్రోగ్రాం వేసినట్లే ఇండ్ల స్థలాల విషయంలోకూడా ఒక క్రాష్ ప్రోగ్రాం వేసుకుంటేతప్ప పేదవారికి స్థలాలు దొరుకుతాయనే నమ్మకం లేదు. చింతలపూడి తాలూకాలో రాఘవపురంలో ఐదెకరాలు హరిజనులకు నివేశన స్థలాలకై పెడితే మూడు సంవత్సరాలుగా పైకి క్రిందకు వెడుతోంది తప్ప వారికి ఇచ్చినట్లు లేదు. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం చాలా ఆలస్యం జరుగుతోంది తప్ప దీనిని అధునాతనం చేసి సవరించి త్వరగా కోటి రూపాయలు ఖర్చు చేసి అందరికి అందేట్లా చేయాలని కోరుతున్నాను. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి 1969 వ సంవత్సరంలో 53 లక్షలు కేటాయిస్తే 1970 వ సంవత్సరంలో 50 లక్షలే కేటాయించారు. రానురాను తగ్గిపోతోంది. దీనికి ఎక్కువగా కేటాయించవలసి ఉందని మనవి చేస్తున్నాను. ఉద్యోగుల పిల్లల వివాహాలకై 6 లక్షలు కేటాయించారు. ఒక్కొక్క వివాహానికి వెయ్యి, రెండు వేలు చొప్పున ఇస్తే ఐదారు వందల మందికి సరిపోతుంది. ఉద్యోగుల పిల్లల వివాహాలకు ఇవ్వడానికి 6 లక్షలు కాదు, 60 లక్షలు ఇచ్చినా పరవాలేదు. అప్పేకదా. దానిని ఎట్లాగూ తీర్చాలి. కాని ఈ కార్యక్రమాన్ని

జిల్లా ఉద్యోగులు, గెజెటెడ్ ఆఫీసర్లనుండి ప్రారంభం చేయకుండా నాలుగవ తరగతి ఉద్యోగులు, ఎల్. డి. సి. ల నుండి ప్రారంభం కావాలని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. చింతలపూడి, పోలవరం, తాడేపల్లిగూడెం మెట్ట తాలూకాలకు ఉపయోగపడేట్లు భీమడోలు షుగర్ ఫ్యాక్టరీని రైతులు సహకార రంగంలో ప్రారంభించాలని కృషి చేస్తున్నారు. త్వరగా వస్తుందని ఆశిస్తున్నాము. ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాకు వచ్చిన తుఫాను నిధులను 1, 2, 3 జోన్సు అన్నారు. పోలవరం, చింతలపూడి, గోపాలపురం, కోయలగూడెం సమితులు మూడవ జోనులోనికి వచ్చాయి. అంటే నార్మల్ రూల్సు అన్నమాట. ఇదివరకు మెట్ట తాలూకాలలో నాలుగు అణాల పంట పండితే పూర్తి రిమిషను, ఆరు అణాల పంట పండితే సగం రిమిషను వచ్చేది. జోనల్ సిస్టంవల్ల బాగా నష్టం వస్తున్నది. విచారకరమైన విషయం ఏమిటంటే — చింతలపూడి తాలూకాలో ఇటీవల 21 వ తారీఖున సాయంత్రం 6 గంటలకు వడగళ్ళ వాన వచ్చింది. ఎందుకు వచ్చిందో, ఎట్లా కురిసినదో తెలియదు కాని ధర్మాజీగూడెం, కామవరపుకోట ఫిర్కాలలో దాదాపు 40 గ్రామాలలో వెయ్యి ఎకరాలలో పండిన మిర్చి, 50-60 లక్షల రూపాయిలు ఖరీదు చేసేది, మూడు వేల ఎకరాలలో పండిన పొగాకు పాడైపోయిన విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. రివెన్యూ మంత్రిగారికి ఒక మెమొరాండం ఇచ్చాం. సానుభూతితో చూస్తామని అన్నారు. రైతులు రెండు మూడు రోజులవరకు గగ్గోలుపడిన విషయాన్ని మరచిపోలేని సంఘటనగా భావిస్తున్నాము. ఆ 30-40 గ్రామాల రైతులకు రుణ సహాయం, తక్కావీ రుణాలు వాయిదా వేయడం వగైరా కార్యక్రమాలు చేస్తే తప్ప చాలా భీభత్సమైన పరిస్థితి అని మనవి చేస్తున్నాను. కోస్తా మెట్ట ప్రాంతాల వారు ఎప్పుడో నాగార్జునసాగరు నీరు వస్తుందని 1968 ఆగస్టు 4 న ఇందిరా గాంధీగారు ప్రారంభోత్సవం చేసినప్పుడు సంతోషించాము. గత 40 సంవత్సరాలుగా రాజకీయంగా ఆందోళన చేసిన తమ్మిలేరు, ఎర్రకాలువ బుడమేరు, బైలేరు ఇప్పుడు ప్రారంభమైనవి — శుభం. ఇది ఎడమ కాలువకు సంబంధించిన సమస్య. 1956 లో ఆంధ్రప్రదేశ్ అవతరణకుముందు ధర్మాజీగూడెంలో పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లా 8 తాలూకాల మెట్ట రైతాంగం ఒక మహాసభ జరుపుకుని ఆందోళన చేశారు. ఒరిజినల్‌గా ఉన్న స్కీములో నందిగామ, తిరువూరు, జగ్గయ్యపేట, చింతలపూడి, పోలవరం, ప్రాంతాలకు వెళ్ళే స్కీము ఉన్నది. ఒకప్పుడు ఇరిగేషను మంత్రిగా ఉన్న సిద్దారెడ్డిగారు తమ్మిలేరు ప్రాజెక్టు విషయంలో ప్రశ్న అడిగినప్పుడు నాగార్జునసాగరు ఎడమ కాలువను తమ్మిలేరు రిజర్వాయరులోనికి కలపడానికి ప్లానులో ఏర్పాటు చేశామని అన్నారు. ఇది అట్లా ఉంటేతప్ప పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లా మెట్ట తాలూకాలకు నాగార్జునసాగరు జలాలు వస్తాయనే ఆశ సన్నగిల్లుతుంది. ఆ ఒరిజినల్ ప్లానును ఉద్యోగులే మార్చారో, మంత్రిగారు మార్చారో కాని మార్చారనేమాట ప్రజలలో వస్తున్నది. అది యదార్థమైతే దానిని విచారించి నాగార్జునసాగరు జలాలు పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లా మెట్ట తాలూకాలకు వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. ఇటీవల ముఖ్యమంత్రిగారు మూడు లక్షలు ఖరీదుచేసే 30 పడకల హాస్పటలును చింతలపూడిలో మంజూరుచేసారు. ఏలూరులో 259 పడకలకు విజయవాడలో 250 పడకలకు ఏర్పాట్లు ఉన్నాయి. విజయవాడవంటి పట్టణాలలో మురుగు పెరిగి దోమలు, ఈగలు, పందులు, కుక్కలతో ఉంటూంటే

అక్కడ హాస్పటలులో పడకలు పెంచడంకంటె తగ్గించడం మంచిదని నా అభిప్రాయం 250 పడకలున్నాయంటే 250 మంది రోగులు పల్లెలనుంచి వచ్చినవారుంటారు, వారిని చూడడానికి వచ్చినవారు వెయ్యిమందివరకు ఉంటే వారందరికి వసతులు లేక బాధపడటం, రోగులు యింకా ఎక్కువ కావడం జరుగుతోంది. ఎక్కువ డబ్బు కేటాయించమంటే నిధులు లేవు అంటారు. విజయవాడలోని పడకలను తగ్గించి నందిగామలో 30, జగ్గయ్యపేటలో 30, తిరువూరులో 30 ఈ విధంగా పెడితే విజయవాడకు వత్తిడి తగ్గుతుంది, పల్లెనుంచి వచ్చే రోగులకు ఇక్కడ యిబ్బందులు పడవలసిన అవస్థ తప్పుతుంది. విజయవాడ వంటిచోట ఇ ఎస్. టి. నిపుణులవంటి నిపుణులుంటారు. పల్లె ప్రాంతాలనుంచి వచ్చే రోగులు ప్రమాదమైన జబ్బులు వస్తేతప్ప విజయవాడ, ఏలూరు వంటి చోట్లకు వెళ్ళకుండా స్థానికమైన హాస్పటల్సులోనే పెడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

డా టి. వి. యస్. చలపతిరావు :—మీ సూచన విజయవాడవరకేనా ఏలూరు హాస్పటలుకుకూడా వర్తిస్తుందా?

శ్రీ జి. విష్ణుమూర్తి :—చలపతిరావుగారు చెప్పినదానితో ఏకీభవిస్తున్నాను. విజయవాడకంటె కూడ ఏలూరు అధ్వాన్నంగా ఉంది. నేను 1934 లో ఏలూరు హైస్కూలులో చదువుకునేరోజులకు, ఇప్పటికి చూస్తే అప్పటికంటే యిప్పుడు అధ్వాన్నంగా ఉంది. అది చెప్పాలంటే రెండుగంటలు పడుతుంది. ఏలూరు హాస్పటలులోని పడకలుకూడా చింతలపూడిలోను, పోలవరంలోను, కోయలగూడెంలోను, గోపాలపురంలోను, నిడదవోలులోను, తాడేపల్లిగూడెంలోను అక్కడక్కడ ఒక్కొక్కచోట తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్‌లో 30 పడకలు పెట్టి నిపుణులనుమాత్రం ఏలూరు హాస్పిటలులో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ బడ్జెటు ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రిగారిని మరొకసారి అభినందిస్తూ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాములు (టెక్కలి):—అధ్యక్షా, ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటు చాలా నిరాశాజనకంగా ఉన్నందున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. అయితే ఈ బడ్జెటు వివరాలగురించి ప్రతిపక్షం సభ్యులు, ప్రభుత్వ పక్షం సభ్యులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వంకూడా తన ధోరణిని మార్చుకొనే సూచన ఎక్కడా కనుపించడం లేదు. అందుచేత వివరాలలోకి పోవడం కంఠశోష మిగులుతుంది. వివరాలలోకి పోకుండా దాని స్వరూప స్వభావాలు ఏ పద్ధతిలో కనిపిస్తున్నవో క్లుప్తంగా చెప్పదలుచుకున్నాను. ఈ బడ్జెటును తద్దినంతో పోల్చడం సబబుగా ఉంటుందనుకుంటున్నాను. హిందువులకు ప్రతి సంవత్సరం చేసుకునే పర్వదినాలూ, తద్దినాలూ ఉంటాయి. జనవరి 14 న సంక్రాంతి దినం. ఆనాడు ప్రజలంతా ఆనందపడతారు. రైతులకు యింటికి కళ్ళానికి ధాన్యరాసులు వస్తాయి. గింజలు నిలవచేసుకుని రాబోయేకాలం ఆనందంగా గడపవచ్చు అనే ఆలోచనలో ఉంటారు. అదే విధముగా ఉద్యోగులు క్రొత్త గింజలు వచ్చినందువల్ల బియ్యం ధరలు తగ్గి జీతంతో సరిపెట్టుకోవచ్చుకదా అనే పద్ధతిలో వారుకూడా ఆనందిస్తారు. ఆ విధముగా పర్వదినము మాదిరిగా బడెటు ఉండవలసినది. కాని

ఆ విధముగా లేదు. ఈ బడ్జెటు ప్రవేశపెట్టేటప్పుడు అన్ని వర్గాలకు సంతృప్తి కలిగించే బడ్జెటుగా ఉంటె అది నిజంగా పర్వదినంగా నిజమైన బడ్జెటుగాని ఈ బడ్జెటు మాత్రం ఆ విధముగా లేదు. దానికి వ్యతిరేకంగా ఉండికాబట్టి యిది తద్దినం అనే పద్ధతిలో చెబుతున్నాను. వివరాలు చెప్పాలంటే ఒక తండ్రి ఆస్థి సంపాదించి తన వయస్సు మళ్ళినతరువాత కొడుకుకి ఆస్థి అప్పచెబుతాడు. దుర్మార్గుడైన కొడుకు ఆస్థిని కాజేసి తండ్రికి గంజిపోసే పద్ధతిలో ఈ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలముందు వాగ్దానాలు చేసి వోట్లు సంపాదించి అధికారానికి వచ్చినతరువాత ప్రజలపై మోయలేని పన్నుల భారంతో కృంగదీస్తున్నది. అటువంటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటు తద్దినమని వేరే చెప్పవలసిన అవసరం లేదు. తద్దినంలో హిందూ సంప్రదాయం ప్రకారం ఇంటి యజమాని తన పితృదేవతలు సుఖంగా పరలోకంలో ఉంటారని వారికి చేరుతుందనే అభిప్రాయంతో పురోహితుని పిలుస్తారు. యిద్దరో ముగ్గురో బ్రాహ్మణులను పిలిచి భోజనం పెడతారు. వీరు తింటే వారికి చేరుతుందని ఉదేశ్యంతో ఆ విధముగా చేస్తారు. అదే విధముగా ప్రభుత్వమువారు బడ్జెటు తద్దినం పెట్టడం, తమరు ఏమీ అనుకోకపోతే అంటాను, తమరిని పురోహితునిగా పెట్టారు మేము ప్రతిపక్షం సభ్యులం విమర్శించినా ఏమి చేసినా లక్ష్యం లేదు, మేము బలవంత బ్రాహ్మణార్థంగా యిక్కడ ఉన్నాము. ఈవిధముగా బడ్జెటు తద్దినము సాగుతున్నది. ఈ కార్యక్రమంలో మెంబర్లకు టి. ఏ. భత్యాలు దొరుకుతున్నవి. అంతకుమించి ఏమీ జరగడంలేదు. అందుచేతనే దీనిని తద్దినంతో పోల్చాను. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రవేశపెట్టిన బడ్జెటు అని చెప్పడానికి ఏమాత్రం అవకాశం లేదు. అందుచేతనే దీనిని తద్దినమని చెప్పడానికి సాహసిస్తున్నాను. మరొక చిన్న విషయం. ఈనాడు సామ్యవాద సిద్ధాంతం అని చెబుతున్నారు. ఎంతవరకు వస్తుందంటే నాకు ఒక సామెత జ్ఞాపకానికి వస్తున్నది. ఎక్కడయినా బావగాని వంగతోటవద్ద మాత్రం కాదు. దీని అర్థం ఏమిటంటే తన అవసరం ఉన్నప్పుడు బావా అని పిలిచి అవసరం తీరిపోయిన తరువాత ఎదుటివాని అవసరం కలిగినప్పుడు తీర్చకపోవడం అన్నమాట. ప్రభుత్వ సామ్యవాద సిద్ధాంతంకూడా అదేవిధముగా ఉన్నది. ప్రజలలో హెచ్చుతగ్గులున్నాయి, వాటిని తగ్గించడానికి శాసనాలు చేసి సామ్యవాదాన్ని నెలకొల్పేవిధముగా ప్రవేశపెట్టిన బడ్జెటుమాత్రం కాదు. వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి పొందిన ప్రాంతాన్ని సమానస్థాయిలో తీసుకొని రావడానికి ఎక్కడా యిందులో సామ్యవాద సిద్ధాంతం కనుపించడం లేదు. వీరు తెచ్చిపెట్టగలరా అని ప్రశ్నిస్తున్నాను. ఒక విషయం చూడండి. తెలంగాణా వెనుకపడిన ప్రాంతం. తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకంగా రీజియనల్ కమిటీ ఉంది. రాయలసీమ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం. రాయలసీమకు డెవలప్మెంటు బోర్డు ఏర్పాటు చేశారు. అప్పుడు శ్రీకాకుళం, విశాఖపట్నం శాసనసభ్యులం ఎన్నోసార్లు శ్రీకాకుళం విశాఖ పట్నం జిల్లాలు వెనుకబడిన జిల్లాలని అసెంబ్లీలో మంత్రిగారికి చెబుతూనే ఉన్నారు. రాయలసీమకు ఏర్పరచిన విధముగానే మాకు కూడా ఒక బోర్డు ఏర్పాటు చేయాలని స్వపక్షం పరపక్షం అనే భేదంలేకుండా గౌరవనీయులైన మంత్రిగారికి మనవిచేసుకుంటే మంత్రిగారు ఏమి జవాబు చెప్పారంటే అక్కడ డెవలప్మెంటు బోర్డు ఏర్పాటు చేయవలసిన అవసరం అగత్యంలేదని చెప్పారు. ఎందుచేత ? రాయలసీమకు ఉన్నంతటి వెనుకబడినతనం శ్రీకాకుళ విశాఖ జిల్లాలకు లేదంటారా ? ఇప్పటికయినా మంత్రి

వర్గానికి మనవిచేస్తున్నాను. శ్రీకాకుళ విశాఖజిల్లాలు మాత్రమే కాకుండా సర్కారు జిల్లాలలో మెట్ట ప్రాంతాలకు ఒక అభివృద్ధి మండలి ఏర్పాటుచేయాలని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఇరిగేషను అనేది అత్యంత ప్రధానమైన వ్యవహారం. మేజరు ఇరిగేషను కంటె మైనరు యిరిగేషనుకి ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలి. మైనరు యిరిగేషను గురించి బడ్జెటులో లక్ష రూపాయల పైబడిన పనులకు 99 లక్షలు కేటాయించారు. అదేవిధముగా లక్షలోపు స్కీములకు 55 లక్షల రూపాయలు కేటాయించారు. అంటే 154 లక్షల రూపాయలు మొత్తం బడ్జెటులో మైనరు ఇరిగేషనుకు కేటాయించారు. జిల్లా పరిషత్తులకు గ్రాంటు యిన్ ఎయిడ్ క్రింద 40 లక్షలు నాన్ ప్లానులో, ప్లానులో 25 లక్షలు—64 లక్షల రూపాయలు. మొత్తం 2 కోట్ల రూపాయలతో యిరిగేషను కార్యక్రమాలు జరగాలంటే ఎంత జరుగుతుంది? వ్యవసాయ ఉత్పత్తిలో 55 శాతము ఏ విధముగా క్షీణించిపోయిందో అర్థం అవుతుంది. చిన్న ఒనరులు బాగుచేసినప్పుడే ఏ కార్యక్రమమైనా చేపట్టడానికి వీలౌంటుందని ఆశిస్తున్నాను. కాసిబుగ్గ సమితిలోని ఎలిమెంటరీ టీచర్సు గురించి చెప్పవలసి వుంది. వారు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు. చాల కాలమునుంచి పని చేస్తున్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్సు అయినా పేనల్ తీయబడలేదు కాబట్టి హైయర్ గ్రేడ్ పోస్టులో పని చేస్తున్నారు. 67లో యిచ్చిన జి. ఓ. ప్రకారము సెకండరీ గ్రేడ్సు హైయర్ గ్రేడ్ పోస్టులో పనిచేస్తున్నా సెకండరీ గ్రేడ్ జీతానికి అర్హులని 1967 నుంచి సెకండరీ గ్రేడ్ జీతాలు యివ్వడము మొదలుపెట్టారు. 1969లో పేనల్ లిస్టు అయినది. నాన్ పేనల్‌లో వున్నవారు పేనల్ టీచర్సుగా ఎన్నిక కాబడ్డారు. వీరు హైయర్ గ్రేడ్ పోస్టులో పనిచేస్తున్నారు కాబట్టి వారు హైయర్ గ్రేడ్ పోస్టు జీతాలకే అర్హులని రు. 80 ల నుంచి 73 కి తగ్గించి యిస్తున్నారు. ఎవరికి చెప్పుకొన్నా ఏమీ జరుగలేదు. కొఠారీ కమీషను రికమెండేషన్సు ప్రకారము ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువ చేస్తామని చెప్పే ప్రభుత్వము వారికి రావలసిన జీతాలను కూడ యివ్వడానికి ఎందుకు వెనుకాడుతున్నది? దాన్నిగురించి తగు చర్య తీసుకోవలసిన అవసరము వుందని మనవిచేస్తున్నాను. నక్సలైట్ ఉద్యమము అన్నప్పుడు గిరిజన ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, సముద్ర ప్రాంతాలలో నివసించే పల్లెజనము జ్ఞాపకము వస్తూ వుంటారు. ఈ రెండు ప్రాంతాలు తూర్పుకు ఒకటి, పడమరకు ఒకటి, ఈ రెండు ప్రాంతాలలోని ప్రజలు త్రాగడానికి మంచి నీరుకూడ నోచుకొనలేని పరిస్థితిలోఉన్నారు. అస్సామ్‌కో. అండమాన్ ప్రాంతాలకో కొందరు పోయి బ్రతుకుతున్నారు. ఇక్కడ ఆడవారు వుంటారు. వీరు చాల దుర్భర పరిస్థితులలో వున్నారు. కొండ ప్రాంతాల ప్రజలుకూడ పేదరికములోనే వున్నారు. నక్సలైట్సు సిద్ధాంతాల పట్ల మోజు వుండిగాని, వాటి సిద్ధాంతాలు తెలిసిగాని నక్సలైట్సు ఉద్యమము అక్కడ జరగలేదని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో ఏ ఒక్క కమ్యూనిస్టుపార్టీ వారికి కూడ సమితులలో గాని, శాసనసభలో గాని ప్రాతినిధ్యము వహించే అవకాశమును ఆ ప్రజలు యివ్వలేదు. అక్కడి ప్రజల పేదరికాన్ని ఆసరాగా తీసుకొని నక్సలైట్ ఉద్యమము వైపుకు త్రిప్పుకొనే ప్రయత్నము చేస్తున్నారు. అందువల్ల వారి పేదరికాన్ని పోగొట్టాలంటే కనీస సౌకర్యాలు కల్పించే మార్గము చూడాలి. మా జిల్లా కలెక్టరు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, 9 కోట్ల బృహత్ ప్రణాళిక ప్రభుత్వానికి అంధ

చేశారని తెలిసినది. నక్సలైట్స్ ఉద్యమము దృష్ట్యా, శాంతిభద్రతలు నెలకొల్ప వలసిన అవసరము దృష్ట్యా ప్రభుత్వము ఆలోచించి ఆ బృహత్ ప్రణాళికను అమలు చేస్తే శాంతిభద్రతలను ఆ ప్రజలే ఏర్పరచుకొంటారని చెబుతూ యీ అవకాశము ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :—అధ్యక్షా, ఆర్థికశాఖామంత్రి గారు ప్రవేశ పెట్టిన బడ్జెటును నేను బలపరుస్తున్నాను. రాజ్యాంగము నడవాలి. నడిచేదానిలో కొన్ని లోపాలు ఉండవచ్చును, వాటిని సరిదిద్దుకొనవలసిన బాధ్యత అధికారులపైన ఉంటుంది. అయితే మాకు సంతోషకరమైన వార్త ఒకటి వినవచ్చినది. రీజినల్ కమిటీకి ఎక్కువ అధికారాలు ఇచ్చినట్లు, మొత్తము తెలంగాణా బడ్జెటు రీజినల్ కమిటీ పాస్ చేసుకొనే పద్ధతిలో ఇచ్చినట్లు తెలిసినది. అవి నిజమని తెలుస్తున్నది. వివరాలు తెలుసుకొని డిమాండుపైన విమర్శ మనవిచేయదలచుకొన్నాను. కొద్దోగొప్పో చదువు కొన్నవారే ప్రజలచేత ఓటు వేయించుకొని శాసనసభ్యులుగా వస్తున్నాము. మంచిదే. ఏ పార్టీ అయినా సరే మానవతా సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నదా అంటే ఆ సూత్రాన్ని వదలిపెట్టడము జరుగుతున్నది. మనము మన భోగభాగ్యాలను అనుభవించడమే కాని మన శక్తిని, మన తెలివితేటలను ఉపయోగించి కడుబీదలైనవారికి, తెలివిలేనివారికి ఏమైనా కొంత ఉపకారము చేసే మాటలు చెప్పే కార్యకర్తలుగా వున్నామా లేదా అన్పిస్తున్నది. గాంధిజీ ఎంతో కష్టపడి సంపాదించిన స్వరాజ్యము ఇదేనా అన్పి స్తున్నది. వట్టినే ఎంత ఎక్కువ మాట్లాడితే అంత కార్యకర్తలు అనిపించుకొందా మనే భావాలు వస్తున్నవి. మానవ సిద్ధాంతాలు నశించినవా అన్పిస్తున్నది. 100, 200 పశువులు ఒక మార్గములో పోతూ వుంటాయి. మానవులలో ఎన్ని పార్టీలు, ఎన్ని విమర్శలు. కమ్యూనిస్టు పార్టీలోనే 3, 4 పార్టీలు వున్నవి. ఈ దేశములో ఉన్న పార్టీలన్నీ పేదలకు ఉపకారము చేద్దామని వచ్చినట్లా, అధికారాల కోసము ఆశపడి ఒక పార్టీలో అవకాశము దొరకకపోతే మరొకపార్టీలో చేరడమువల్ల ఏర్పడు తున్నవా అనే సమస్య వుంది. 5, 6 అంతస్థుల మేడలు కట్టుకొని భోగభాగ్యాలను అనుభవిస్తూ వుండటానికేనా ? చనిపోయిన తరువాత ఇవన్నీ ఎక్కడకు పోతాయనేది ఎవరూ గుర్తించడము లేదు. సగము చుట్ట త్రాగి, మొలలో పెట్టుకొని కోయల మధ్యలో తిరుగుతూ వున్నవాణ్ని నేను. మా దగ్గరనుంచి తీసుకొని పోయిన డబ్బు పట్టణాలలో ఖర్చు పెట్టడమేనా, మాకు ఏమి సహకారము ఈ ప్రభుత్వముచేస్తూ ఉంది అని అడుగుతున్నారు. పట్టణాలలో ఉండేవారని, బంగాళాలలో ఉండేవారని, ఈ గుడిసెలలో ఉండే విధంగా ప్రభుత్వము ఎందుకు శాసనాలు తీసుకుని రాకూడదు అని అంటున్నారు. బంగళాలలో ఉండేవారు, భోగభాగ్యాలు అనుభవించేవారు ఏ పారపట్టి సంపాదించిన డబ్బు అని అడుగుతున్నారు. ఇది బాగా ఆలోచించవలసిన విషయమే. మోసము దగాతో సంపాదించే డబ్బు పెరుగుతోంది కాని కష్టపడి కృషిచేసి, రెక్కలు అమ్ముకొని మానవులుగా జీవిస్తున్నారు. అటువంటి భోగాలపైన ఆశ ఎప్పటికీ ఉండ కూడదు. అన్ ఎంప్లాయిమెంటు అంటున్నారు. ఉద్యోగాలు లేవు అంటున్నారు. ఇంజనీరో, తహసీల్దారో అయి భార్య, పిల్లలు బాగా బ్రతకాలనే దానికా ఈ ఉద్యోగం. దేనికోసము ఉద్యోగము ? కష్టము చేసి, పనిచేసేవారికి పని ఎక్కడ వుంది ? నిరుద్యోగం అంటున్నారు. నిరుద్యోగం ఎక్కడ వుంది ? రెక్కలు వంచి

పనిచేసేవాడికి పని ఎక్కడ తక్కువగా ఉంది ? 47 లో గాంధిగారు పాట్నాలో ఒక విషయం చెప్పారు. ఇప్పుడు ఇక్కడ వారు అంటున్నారు. ప్రత్యేక తెలంగాణా తెస్తామని. బీదవారందరకూ బంగారు గోడలు కడతామనే ఆశ కల్పిస్తున్నారు. నేను కాదనను. నేనూ తెలంగాణాలో పుట్టినవాడిని. నాకుకూడా బంగారు గోడలుకట్టిస్తే మంచిదే. పాట్నాలో గాంధిగారు చెప్పిన విషయాలు ఎవరం మర్చిపోకూడదు. వారు మనిషి ఎప్పుడూ అధికారం కోరుకోకూడదు అని చెప్పారు నైజాం పరిపాలన ఉన్నప్పుడు అంతా నవాబులు అనుకొన్నారు. ఒక కోడిపిల్ల ఇస్తే బ్రహ్మాండంగా పనిచేసేవారు. నవాబులు పోయాక అంతా టాక్సీలు, రిక్షాలు నడుపుతున్నారు. తురకల గతి అలాగేవుంది కోయల గతి అలాగే ఉంది లేనిపోని మాటలు చెప్పి ఏవో ఆశలు కల్పించటం ధర్మం కాదు. న్యాయం కాదు అధ్యక్షా, మీరు సమయం అయిందని గంట మ్రోగించారు. నా నియోజకవర్గం గురించి ఒక మాట చెప్పి ముగిస్తాను.

విద్యకోసం 50 కోట్లు బడ్జెటులో పెట్టారు. కాని పిల్లలకు ఎలాంటి విద్య నేర్పుతున్నారు ? తల్లి, తండ్రి, గురువు, దైవం అనే భావం ఎవరిలోనైనా ఉన్నదా? కోపం వచ్చి స్పీకరుగారి సమీపానికి గౌరవసభ్యులొకరు వచ్చారు. చదువుకొన్న వ్యక్తులు ఇలా పొరబాటు పనులు చేయటం ధర్మంకాదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—స్పీకరుగారిని ఏమీచేయటానికి రాలేదు. వారు ఆ మాట ఉపసంహరించుకోవాలి.

శ్రీ పి. పిచ్చయ్య :—కోపంతో వచ్చినట్లుగా దగ్గరకు వచ్చారు. అది పద్ధతి కాదు. తల్లి, తండ్రి, గురువు–గురువుకు గొప్పస్థానం ఇచ్చారు. కాని గురువులు కూడా ఎట్లా వుండాలి ? మా ప్రాంతంలో పంతుళ్లు మంది భార్యలను ఎత్తుకుపోయారు. పంతుళ్లు అంటే వారి ప్రవర్తన ఉత్తమంగా వుండాలి.

శ్రీ ఆర్. మహానంద :—ఈ సంఘటన మీ కాన్‌స్టిట్యుయన్సిలో జరిగిందా ?

శ్రీ పి. పిచ్చయ్య :—అన్నిచోట్లా జరుగుతున్నాయి. ఈ మధ్య ఖమ్మం గవర్నరుగారు వచ్చినప్పుడు కోపరేటివ్ సొసైటి మీటింగు ప్రారంభోత్సవం చేశారు. అక్కడ జరిగిన సంఘటన నేను చూశాను. భోజనాలు అయిన తరువాత విస్తళ్లు బయట పారేశారు. వాటిని కుక్కలు తింటుంటే అయిదుగురు పిల్లలు ఆ కుక్కల్ని కొట్టి ఆ మెతుకులు తిన్నారు. నేనిది ప్రమాణంచేసి చెబుతున్నాను. వారికాగతి ఎందుకు రావాలి. అదీ రజబలిగారి కాన్‌స్టిట్యుయన్సి ఇటువంటి వారి పరిస్థితి బాగు చేయటానికి ప్రభుత్వం ఏమి చేస్తుంది ? వారికి ప్రత్యేకంగా కొంత డబ్బు కేటాయించాలి. చివరిమాట నేను సమితి ప్రెసిడెంటుగా వున్నప్పుడు 10, 15 ప్రాజక్టులు సర్వే అయి శాంక్షను అయినాయి. తెల్లవాగు, ఈదువాగు, రాళ్ళవాగు, రేగళ్ళ, గండిరోళ్ళ మొదలైన ప్రాజెక్టులు వున్నాయి. వాటిని పూర్తి చేయాలి.

(The House then adjourned till half-past eight of the Clock, on Friday the 27th February, 1970).